సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సోమవారం 1 - ఆదివారం 7 ఆగస్టు , 2016 సంపుటి : 1 సంచిక 45 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

## వీఆర్వో డైరీలో ఒక పేజీ



ఉదయం 5.30కి అలారం మోగింది. లేచాను అప్పటికే భార్యామణి వేడినీళ్లు సిద్ధం చేసింది. స్నానపానాదులు ముగించుకున్నాను. ఆరుగంటలకు అల్పాహారం తీసుకొని ప్రజాసాధికారక సర్వే (స్మార్ట్‌పల్స్ సర్వే)కోసం 20 కిలోమీటర్ల దూరంలోని ప్రాంతానికి వెళ్లాను. ఇంటి తలుపు తట్టాను ఇల్లాలు పనిలో ఉంది, ఉదయాన్నేరావడం వారికి ఇబ్బందే కాని ఏంచేయను...సర్వే కోసం వచ్చాను. రేషన్, ఆధార్ కార్డులు తెమ్మన్నా ఇంట్లో వాళ్లందరినీ పిలవమన్నా ...

ఎంత చేసినా పనులు పూర్తికావడంలేదు... బయలు దేరాడు ఎర్రటి ఎండ అప్పటికే కాలేజీల్లో చేరటానికి కావాల్సిన సర్టిఫికేట్ల కోసం జనం ఇంట్లో చూస్తున్నారు. వాళ్లలో కొంతమందికి సంతకాలు పెట్టి...మరికొందరికి కావాల్సినవి, పూర్తి చేయాల్సినవి బోధపరిచా....అందరూ వెళ్లే సరికి నాలుగు అయ్యింది... అప్పుడు భోజనానికి కూర్చుంటే భార్యరాధ చెప్పింది ఎప్పుడొచ్చినా వీఆర్‌ఓ ఉండటం లేదని ఎవరో ఆమె మీద అరిచి వెళ్లారని, తిన్నాననిపించి మళ్లీ పల్స్

వచ్చారు. పేరు చెప్పారు ట్యాబ్‌లో నమోదు చేసా ...ఎంతకీ సర్వర్ కలవలేదు. నాకు... వాళ్లకి పనులు కావడంలేదు...ఉదయాన్నే అసహనం ఎప్పటికో బెంగుళూరు ముఖ్య కార్యాలయానికి కలసి పేర్లు నమోదైంది. మొత్తం 9 అంశాలున్నాయి . పేరు, ఊరు, వయస్సు, కుటుంబసభ్యులు, కులం, మతం, ప్రాంతం, టీవీ, ఫ్రిడ్జ్, లారీ, కారు, ట్రాక్టరు లాంటివన్నీ ప్రశ్నించారు. ఆపై తొమ్మిదో అంశంలో తమ పేరుపై ఉన్న పొలాలు, ఇళ్లు పట్టాలు తీసుకురమ్మన్నాను. లేదు మాది తెల్లకార్డు అండీ అన్నారు. లేదమ్మా దీనిలో ఉన్నట్టు రికార్డయ్యింది అన్నా. వివరాలు తెలిపాను మాట్లాడకుండా దస్తావేదులు తెచ్చిచ్చారు. పంట చేతికి వచ్చినా రాకపోయినా ఏదో రేషన్‌బియ్యంతో సరిపెట్టుకునే వాళ్లం రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అన్న దిగులు వారిలో కన్పించింది. ఇలా ఇంట్లో ఏడుగురి వివరాలు తీసుకున్నా... ఎందుకో తిన్నదంతా అరిగిపోయిందనిపించింది. మరో ఇంటికి వెళ్లాను. ఇదే పరిస్థితి ...మూడు ఇళ్లు పూర్తయ్యాయి. ఇంతలో నాలుగు ఫోన్లు వీఆర్‌ఓగారు ఎక్కడ ఉన్నారు ? మా అమ్మాయికి కులధృవీకరణ పత్రం కావాలండీ.. ఇన్‌కం సర్టిఫికేట్ అర్జంట్ అండీ అంటూ....టైం చూసుకుంటే 10.30 అమ్మో ఆఫీసుకు టైమయ్యింది...అసలే కొత్తగా వచ్చిన ఎమ్మార్వోతో .... మీటింగ్, మధ్యలో పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ అనుమతులు ....రాయవలసిన ఫైళ్లూ ....మధ్యమధ్యలో టీలు తప్ప ఏవీ లేదు.... 3 గంటలకు ఇంటినుంచి ఫోన్ నాన్నా అమ్మ భోజనానికి రమ్మంటుందీ...అని నిజమే కడుపులో మంట వస్తోంది పంటిబిగువున అదుముకొని ట్యాబ్‌లో అన్నిరకాల ఫైళ్లను పూర్తి చేస్తున్నాడుతను...ఆరోగ్యం బాగా దెబ్బతింటుంది

సర్వేకోసం ఆఘమేఘాలపై వెళ్లా....దారిలో వర్షం.. తొందరలో ముందు జాగ్రత్త వహించలేదు కాబట్టి చాలా వరకు తడిచా... కాస్త సర్ధుకొని మళ్లీ సర్వే చేపట్టా.... ఒక్క ఇల్లు పూర్తయ్యేటప్పటికి తల ప్రాణం తోక్కొంచ్చింది....ట్యాబ్ మొరాయిస్తోంది... వాతావరణం బాగోలేక కాబోలు...మరో ఇల్లు పూర్తి చేశా.. అప్పటికి ఆరున్నర అయ్యింది...(రోజుకు 15 ఇళ్లు పూర్తిచేయాలని ఆదేశం) ఆఫీసుకు వెళ్లా.... పై నుంచి ఐదుగురు అధికారులు వస్తున్నారంట వారికి పదిరోజుల పాటు భోజనాలు పెట్టించమన్నారు ఎమ్మార్వోగారు అంటూ సూపరెన్టెంట్ చెప్పడంతో బీపీ హైస్పీడ్ అందుకుంది ( సిబ్బంది తక్కువ పని ఎక్కువ) పనినాకే.. డబ్బులునాకేనా ఎక్కడ నుంచి తీసుకు రావాలి నేనూ.. అంటూ అరిచా ...నామీద ఇంతవరకు అవినీతి ఆరోపణలు లేవు, జనాల్లో మంచి పేరు ఉందికాబట్టి ఆయన ఏం అనలేదు... రేపు ఒక్కరోజు చూసుకో ఎమ్మార్వోకు చెబుతానన్నారు. ...ఇంటిదారి పట్టా... 8.30 అయ్యింది... అబ్బ ఈరోజే త్వరగా వచ్చా... అనుకున్నా... అంతలో మళ్లీ ఫోను ....పంటపొలాలు ఫొటోలు వివరాలు రాసి పంపమని ..భోజనాలు చేసి అన్నీ సిద్ధం చేసుకునే సరికి 12.30 దాటింది.... ఎప్పటిలానే 5.30కు అలారం పెట్టుకున్నా కునుకు తీద్ధామని ....ఎన్నాళ్లూ... ఈ పని ఒత్తిడి...ఏదేమైనా నా సర్వీసులో మరో రోజు తగ్గింది అనుకున్నా.... రోజులు లెక్కపెట్టుకుంటూ....

## ఈనాం భూముల వ్యవహారం

# తేలేదెప్పటికో....?

**రాజధాని, ప్రతినిధి -తుళ్ళూరు :** దశాబ్దాల కాలం నుంచి భూ యాజమాన్య హక్కులతో సాగు చేసుకుంటున్న భూములను భూ సమీకరణ ద్వారా ప్రభుత్వానికి అప్పగించి, రాజధాని ప్రాంతంలో రైతులందరి మాదిరిగానే 9.3 ఫారం ద్వారా రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చినప్పటికీ , ప్రభుత్వం ఇప్పటి వరకు కౌలు చెక్కులు ఇవ్వలేదని రైతులు వాపోతున్నారు.

భూములు తీసుకోక ముందు నోరు మెదపని సీఆర్‌డీఏ అధికారులు సదరు భూములను ఈనాం భూములుగా పేర్కొంటూ దేవాదాయ శాఖ అభ్యంతరం వ్యక్తం చేయడంతో కౌలు చెక్కులు పంపిణీ చేయకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తుందన్నారు . .ఈనాం భూముల పంచాయితీ ముఖ్యమంత్రి వద్ద ఉందంటూ జరుగుతున్న ప్రచారంతో ఇప్పటికైనా తమకు న్యాయం జరగాలని రాజధాని ప్రాంతంలోని ఈనాం భూముల రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.



తమకు కౌలు చెక్కులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న నెక్కల్లు రైతులు (ఫైల్)

నిజానికి రాజధాని ప్రాంత ఈనాం భూముల వ్యవహారం ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. రాజధాని ప్రాంతంలోని దొండపాడు, నెక్కల్లు, రాయపూడి తదతర గ్రామాల్లో సుమారు 150 ఎకరాలు ఈనాం భూములున్నట్లు సమాచారం. ఈ భూములను రాజధాని నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్‌లో తీసుకున్న ప్రభుత్వం ఈనాటికీ కౌలు చెక్కులు పంపిణీ చేయలేదు. 9.3 ద్వారా భూములు ఇవ్వడంతో భూములులేని నిరుపేదల జాబితాలో పేర్లు నమోదు కాకపోవడం వల్ల నెలా నెలా ఇచ్చే రూ.2,500లు ఫించనకు సైతం అర్హత లేకుండా పోయింది. రాజధాని ప్రాంతంలోని నెక్కల్లులో 158 సర్వే నెంబరులో 14 ఎకరాల 7సెంట్లు, 59లో 11 ఎకరాల 40 సెంట్లు భూమికి సంబంధించి 20 మంది రైతులు ల్యాండ్ పూలింగ్‌లో 9.3 ద్వారా భూములు ఇచ్చారు. వారికి ఇప్పటికి కౌలు చెక్కులు అందలేదు. మరో గ్రామం దొండపాడులో సర్వే నెంబరు 36లో 24 మంది రైతులు 9 ఎకరాల 98 సెంట్లు వ్యవసాయ భూమిని రాజధాని నిర్మాణానికి అందజేశారు. వీరికి సైతం నేటి వరకు కౌలు చెక్కులు పంపిణీ కాలేదు.1925 సం॥ నుంచి తాము భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, భూ యాజమాన్య హక్కు పత్రాలు ఉన్నప్పటికీ, తమకు కౌలు చెక్కులు ఇవ్వకపోవడం దారుణమని రైతులు వాపోతున్నారు. రిజిష్టర్ డాక్యుమెంట్లు, పట్టాదారు పాస్‌పుస్తకాలు,రైత్వారి పట్టాగా మార్పు చేయబడిన ఫారం 8 నకళ్లును అధికారులకు అందచేశామని, అయినప్పటికి ప్రభుత్వం కౌలు చెక్కులు ఇవ్వకుండా తాత్సారం చేస్తోందని మండిపడుతున్నారు. దేవదాయశాఖ అధికారులు సదరు భూములు ఈనాం భూములంటూ, అవి తమకు చెందుతాయని అభ్యంతరం వ్యక్తం చేయడంతో గత ఏడాది జేసిగా బాధ్యతలు నిర్వహించిన చెరుకూరి శ్రీధర్ తుళ్ళూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో దేవాదాయ శాఖాధికారులు, రైతులతో సమావేశం జరిపి రైతులకు

➤ మిగతా 2లో..

## ఈవారం రాజధాని


- నా బాధ్యతలను సమర్థవంతంగా నెర వేరుస్తా..: సీఆర్‌డీఏ నూతన కమిషనర్ చెరుకూరి శ్రీధర్
- రైతులే విత్తనాలను తయారు చేసుకోవాలి : జాతీయ విత్తనాల ఉద్యమకారుడు కృష్ణ ప్రసాద్
- హజ్ యాత్రకు మరో 22 మందికి అవకాశం: హజ్ కమిటీ ఛైర్మన్
- సాగర్, దొనకొండలకు విమాన సర్వీసులు: అజయ్ జైన్
- ఆగస్టు 2న బంద్ ప్రకటించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

వయసు చిన్న... బాధ్యతల్లో మిన్న -2లో

మణిపూర్ ఉక్కు మహిళ -3లో

ఆగస్టు 7న సాహస యువత కోసం ట్రెక్కింగ్ - 4లో

ఇద్దరు భారతీయులకు మెగసెసే పురస్కారం - 6లో


# పుష్కరాలకు సర్వ సన్నద్ధం







కృష్ణా పుష్కరం 2016

## పుష్కరాల్లో అంబులెన్స్ కొరకు ప్రత్యేక రహదారులు

**రాజధాని వార్తలు డెస్క్ :** అంబులెన్స్ కొరకు స్నాన ఘాట్ నుంచి విజయవాడ వరకు ప్రత్యేక రహదారులను కేటాయించారని ఆరోగ్యశాఖ మంత్రి కే. శ్రీనివాస్ తెలిపారు. మీడియానుద్దేశించి ప్రసంగిస్తు ఈ దారులలో వీఐపీలకు కూడా వెళ్లడానికి అనుమతి లేదు. గోదావరి పుష్కరాల అపస్మృతులను గుర్తించుకోని చాలా జాగ్రత్తలను తీసుకుంటున్నామని తెలిపారు. 12 ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు ముఖ్యమైన ఘాట్లలో ఉంటారని వారికి లైఫ్ సపోర్ట్ స్కిల్స్‌పై శిక్షణ నిచ్చామని తెలిపారు. ఎ1, ఎ ప్లస్ ఘాట్‌లలో స్పెషలిస్ట్ వైద్యులు, అత్యాధునిక వైద్యపరికరములైన వెంటిలేటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంబులెన్స్‌లతో పాటు రెండు పడవ అంబులెన్స్‌లు అందుబాటులో ఉంటాయన్నారు. 1000 మంది అధికారులు 500 మంది వాలంటీర్లు నీలి రంగు వస్త్రాలను ధరించి భక్తులకు అందుబాటులో ఉంటారన్నారు. పుష్కరాల వైద్య సర్వీసులకు టి. వేణుగోపాలరావు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎద్యుకేషన్‌ను నోడల్ అధికారిగా నియమిస్తామని ఆయన తెలిపారు.

---

## ఘాట్లకు 3000 మంది పోలీసులతో రక్షణ

గుంటూరు జిల్లా పోలీసులు కృష్ణా పుష్కరాలకు సేవలందించేందు సన్నద్ధం అయ్యారని జిల్లా అర్బన్ ఎస్.పి. సర్వ శ్రేష్ఠత్రిపాఠి చెప్పారు. సీతానగరం ఘాట్‌ను సందర్శించి భక్తులు ఎక్కువ సంఖ్యలో ఈ ఘాట్‌కు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రకాశం బ్యారేజి దగ్గర ఉన్న 360 మీటర్ల పొడవున్న ఈ ఘాట్‌లో లక్షల మంది స్నానానికి వస్తారని అన్నారు. పింద ప్రదానానికి ప్రత్యేక ఘాట్, చిన్న చిన్న ఘాట్‌లు కూడా సిద్దమయ్యాయని ఆయన తెలిపారు. 'ఘాట్‌లలో కాంట్రాక్టు పనులు జులై31 కి పూర్తి అయిన తరువాత బారికేడ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. సీతానగరం ఘాట్‌కు ప్రవేశద్వారం ఉండవల్లి వద్ద ఉన్న స్క్రు బ్రిడ్జి ద్వారాను, స్నానం తరువాత రామకృష్ణ మిషన్ ద్వారా వెళ్లిపోవచ్చు. పోలీసులు అత్యంత జాగ్రత్తగా భక్తులకు సేవలందించాలని ఎస్.పి. తెలిపారు. దాదాపు 3000 మంది పోలీసులను ఘాట్‌ల వద్ద మోహరించనున్నట్లు త్రిపాఠి వివరించారు.





## పుష్కర యాత్రికుల కోసం ఏటియంలు సిద్ధం

**రాజధానిప్రతినిధి, విజయవాడ :** పుష్కరాల్లో నిమిషానికి సుమారు 40 మంది ఏటియంల నుంచి నగదు బదిలీ చేస్తారని బ్యాంకులు అంచనా వేస్తున్నాయి. ప్రభుత్వ అంచనాలు మేరకు రాష్ట్రం నుంచేకాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా 3 లక్షల మంది భక్తులు పుష్కర స్నానాలకు వస్తారని భావిస్తున్నారు. రోజుకు 60 వేల మంది నగరం, శివారు ప్రాంతాల నుంచి ఏటియంలు వినియోగిస్తారని సగటున రూ.ప10.వేలు డ్రా చేసిన రూ.1.080 కోట్లు పుష్కర 12 రోజుల్లో అవసరమవుతాయని బ్యాంకింగు రంగాల ప్రముఖులు అంచనా వేశారు. విజయవాడలో అన్ని బ్యాంకులకు కలసి 300 ఏటియంలు ఉన్నాయి. సగటున 30వేల మంది ఏటియంలను ఉపయోగిస్తున్నారు. కాగా పుష్కర సమయంలో వినియోగదారుల రద్దీ మూడు రెట్లు ఉంటుందని భావిస్తున్నారు. ఏటియంలో డబ్బులు రాక ఎవరూ బాధ పడకూడదనే ఉద్దేశంతో అధికమొత్తంలో నగదును ఏటియంలో ఉంచటానికి అధికారులు సంసిద్ధమవుతున్నారు.

ప్రతి ఏటియంలో రూ.15 నుంచి 40 లక్షలు వుంచుతారు. అయితే పుష్కరాల్లో యాత్రికులకు అనుగుణంగా ఆంధ్రాబ్యాంకు సంచార ఏటియంలు ఏర్పాటు చేస్తున్నాయి. దీనిలో నగదు డ్రా చేయడానికి డిపాజిట్ చేయటానికి అవసరమైన యంత్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని అధికారులు తెలిపారు. కాగా జనసంచారం అధికంగా ఉండి, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని, దీంతో సంచార ఏటియంలు నిర్వహణ కష్టం సాధ్యంగా ఉంటుందని భావిస్తున్న ఎస్‌బీఐ ఈ ఏర్పాటును విరమించుకుంది. ప్రయాణీకులు దృష్టిలో పెట్టుకొని ఏటియంలో ఎప్పుడూ నగదు ఉండేలా చర్యలు చేపట్టింది.

నగరంలో ఎస్‌బీఐకు 150 ఏటియంలు ఉన్నాయి. ఒక్క విజయవాడ బస్‌స్టాండ్‌లోనే రోజుకు 600 మంది నగదును డ్రా చేస్తారని ఎస్‌బిఐ అధికారులు తెలిపారు. రైల్వే స్టేషన్లు బస్టాండు, పుష్కర ఘాట్లకు సమీపంలోని ప్రదేశాలైన ఇబ్రహీపట్నం, వన్‌టౌన్, స్వాతిథియేటర్, వీఎంసి ఆఫీసు దగ్గరలో ప్రజలు సౌకర్యార్థం అధిక నగదును అందుబాటులో ఉంచుతారు.

# రాజధాని వార్తలు

కలం

## మరో దగా....

రాష్ట్రాలను ముక్కలు చేయడంలో ఉన్న తెంపరితనం వాటి అత్యవసరతలను గుర్తించి అధికార పార్టీలు సహాయం చేయకపోవడం బాధాకరం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం చేపట్టి రెండేళ్ళు గడిచినా గత ప్రభుత్వాలపై ఆరోపణలు కురిపిస్తూ ప్రత్యేకహోదాను నిరాకరించడం ప్రజలను క్షోభకు గురిచేస్తోంది. తల్లిని చంపి బిడ్డను బయటికి తీసారని, ఎన్‌డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో గెలిస్తే తప్పకుండా న్యాయం చేస్తామని నమ్మబలికిన మోడీ ప్రస్తుతం ఈ విషయంపై పెదవివిప్పకపోవడం, విభజనతో నష్టపోయిన ఏపీకి పదేళ్లపాటు ప్రత్యేకహోదా కావాలన్న ఈ నాటి కేంద్ర మంత్రులు వెంకయ్యనాయుడు, అరుణ్ జైట్లీల నాలికమడత మాటలు ఆంధ్రులను అవమానించే స్థాయిలో ఉంది. రాముడే దేవుడని భావించే బీజేపీ వాదులు రాముడిది ఒకే మాట...ఒకే బాణం అని మర్చిపోయారా...? మాటకోసమే 14 ఏళ్లు వనవాసం చేశాడని గుర్తులేదా ? అవకాశవాద రాజకీయాలకు బీజేపీ కూడా అతీతం కాదని ఇప్పుడే తెలుస్తోంది. మొత్తానికి కేంద్రం మొండిపట్టుదల, రాష్ట్రనాయకుల ఉదాసీనత కలసి రాష్ట్రవాసులను బలి తీసుకుంటోంది. ఎవ్వరూ పట్టించుకోని ప్రత్యేకహోదాను ఎండాకాల పార్లమెంటు సమావేశాల్లో ప్రయివేటు బిల్లుగా చర్చకు తీసుకు రావడానికి కేవీపీ రామచంద్రరావు ప్రయత్నించడంతో నిర్లిప్తంగా ఉన్న రాష్ట్ర ప్రజల్లో ఆశలు చెలరేగాయి. అయితే బిల్లును రాజ్య సభలో ప్రవేశపెట్టగానే ఎండాకాల సమావేశాలను వాయిదా వేసి బీజేపీ సమర్థవంతంగా బిల్లును తొక్కిపట్టింది. అయితే మళ్లీ ఇదే బిల్లును వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభలో ప్రవేశపెట్టడంతో గురువారం వెంకయ్యనాయుడు ఏ జాబితాను వినిపించారో అదే లిస్టును శుక్రవారం ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ వినిపించారు. ఆ క్రమంలోనే కేంద్ర ఆదాయంలో 42 శాతం రాష్ట్రాలకు ఇస్తున్నామని, 58 శాతం నిధులతో దేశభద్రత, ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని గత రెండేళు ్లగా అంతర్జాతీయంగా ధరలు పెరిగాయని, కరువుతో అల్లాడిపోతున్నామని ఏడవ వేతన సంఘం సిఫార్సులు, సైన్యంలో ఒన్‌ర్యాంక్, ఒన్ పెన్షన్‌తో కేంద్రంపై ఆర్థికభారం పెరిగాయని దీనగాథ వినిపించి ఆంధ్రులకు మొండిచెయ్యి చూపారు. కాంగ్రెస్ ఏకపక్షంగా ఆంధ్రప్రదేశ్ విభజనకు పాల్పడితే మేమే న్యాయం చేశామని ఎన్నికల ప్రసంగాల్లో ఊదరగొట్టిన జైట్లీ, నాయుడులు నమ్మించి మోసం చేసారనడాని ఇదే నిదర్శనం...తెలుగువాడైన ఏచూరి సీతారాం..పశ్చిమ బెంగాల్‌నుంచే ఎంపీగా ఎన్నికవుతూ వచ్చారు. ప్రత్యేక హోదావిషయంలో ఆయన కేంద్రాన్ని నిలదీశారు. ఈ రాష్ట్రానికి చెందిన వెంకయ్యనాయుడు వితండవాదం చేసి మొండిచెయ్యి చూపారు. దేశంలో ఎక్కడా విడిపోతామన్న ప్రాంతానికి రాజధానిని కేటాయించలేదు ఒక్క తెలుగు రాష్ట్రంలో తప్ప... ఈ పరిస్థితిని అర్థం చేసుకున్న బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, చివరికి తెలంగాణ కూడా ప్రత్యేక హక్కు ఇవ్వాలని కోరితే.. రాష్ట్రానికి చెందిన అధికార పార్టీలు మాత్రం ప్రత్యేక హోదాను హక్కుగా రాజ్యసభలో నివేదించకుండా సుజనా చౌదరి దయనీయంగా అడగడం, బీజేపీకి తొత్తుగా మాట్లాడటం టీవీలో వీక్షిస్తున్న ప్రజలకు ఆగ్రహం కలిగించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం సాయంత్రం హడావిడిగా విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి తెలుగుదేశం సభ్యులు సభలో మన వాణిని సరిగ్గా వినిపించలేకపోవడం దురదృష్టమని, కేంద్రం మనకు అన్యాయం చేసిందని చెప్పడం హాస్యాస్పదం... రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మెతక వైఖరి అవలంభిస్తున్నామని చెప్పడం ప్రజలను అయోమయానికి గురిచేసింది. ప్రయోజనాలు కల్పించని కేంద్రంతో మమేకమవుతూ, మెతక వైఖరిని కొనసాగించడం ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు. పరిశ్రమలు, అభివృద్ధిచేసిన ఐటీ సంస్థలు హైదరాబాద్‌లో ఉండిపోవడంతో నిరుద్యోగ యువత నిరాశానిస్పృలకు గురవటాన్ని గుర్తించి అన్నిరాజకీయ పార్టీలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలి. గౌరవ సభ్యులు వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత తగ్గించి రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడాలి. లేకుంటే ఇచ్చిన మాట తప్పిన బీజేపీ, దాని మిత్రం పార్టీలను ప్రజలు అగ్నిప్రవేశం చేయిస్తారని గుర్తుంచుకోవాలి.

## ఈనాం భూముల వ్యవహారం తేలేదెప్పటికో....?

➤ మొదటి పేజీ తరువాయి

న్యాయం చేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తుచేస్తున్నారు. ఈనాం భూముల వ్యవహారంలో న్యాయపరమైన అంశాలు ముడిపడిఉన్నాయని, సమస్య సీఎం వద్దకు వెళ్లిందని సీఆర్‌డీఏ అధికారులు చెబుతున్నారని రైతులు అంటున్నారు. ముఖ్యమంత్రి సాధ్యమైనంత తొందరలో ఈనాం భూముల సమస్యలను పరిష్కరించి, తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.




# వయసు చిన్న... బాధ్యతల్లో మిన్న



| శ్రీ కొల్లు రవీంద్ర | |
|---|---|
| మెజారిటీ | : 15,806 |
| సెల్ నెం | : 99851 22254 |
| పుట్టినతేది | : 1972 జూన్ 20 |
| జన్మస్థలం | : మచిలీపట్నం |
| విద్యార్హత | : బి.ఎ.,బి.యల్. |
| తల్లిదండ్రులు | : వెంకట సౌభాగ్యవతి, సుబ్బారావు |
| భార్య | : నీలిమ |
| సంతానం | : పునీతచంద్ర, జస్వంత్ |

మానవ జీవితంలో జయాపజయాలు సర్వసాధారణ. ఓటమికి వెరవకుండా, ఆశయసిద్ధి కోసం, లక్ష్య సాధనతో ముందుకు సాగిన వారిని విజయలక్ష్మీ వరిస్తుందనటానికి కొల్లు రవీంద్ర ప్రత్యక్ష నిదర్శనం. తొలి ఓటమిని విజయానికి తొలి మెట్టుగా భావించి, మలి ప్రయత్నంలో విజయం సాధించిన కొల్లు రవీంద్ర కృషి, పట్టుదల యువతకు మార్గదర్శకాలు. దీర్ఘకాలం కుంటి నడక నడుస్తూ, మచిలీపట్నం ఓటర్లను ఆశనిరాశల మధ్య ఊగిసలాడిస్తున్న అతి ప్రధాన సమస్య మచిలిపట్నం ఓడరేవు నిర్మాణం. ఆ ఓడరేవు నిర్మాణం కోసం కొనసాగిన ఉద్యమంలో రవీంద్రది ప్రశంశనీయమైనపాత్ర. 500 రోజులకు పైగా ఒకే విషయంపై ఉద్యమం సాగడం అరుదైన విషయం. అలాంటి అరుదైన ఉధ్యమానికి రవీంద్ర అండగా నిలిచారు. 2014 విజయానికి అదే కారణమంటారు. ఆయన అనుయాయులు.

ప్రజల సమస్యలు కళ్ళముందు కనిపిస్తూ, కలచివేస్తుంటే పండుగ రోజు కూడా మర్చిపోతారు రవీంద్ర. సాగు నీటికోసం రైతులు అల్లాడుతుంటే దసరా పండుగ రోజుల్లో కలక్టరేటు వద్ద ధర్నా నిర్వహించారు. ప్రజల పక్షాన నిలిచారు. చంద్రబాబు నాయుడు ప్రారంభించిన వస్తున్నా మీకోసం కార్యక్రమంలో కూడా పాల్గొని, వారితోపాటు పాదయాత్రలు కూడా చేశారు. నిర్విరామంగా పర్యటనలు జరిపి, నియోజక వర్గ ప్రజల బాగోగులు తెలుసుకొనే మనస్తత్వం వారిది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో కలిసి "వస్తున్నా మీ కోసం " పాదయాత్ర లో పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచి రవీంద్రకు రాజకీయాల పట్ల మక్కువే. నాయకత్వం లక్షణాలు అపారం. వివాహనంతరం ఆ మక్కువ మరింత పెరిగింది. వీరి మామగారు నడకుదిటి నరసింహారావు తెలుగుదేశం పార్టీలో కీలక వ్యక్తిగా కొనసాగుతున్నారు. ఒకానొకదశలో తెలుగు దేశం పార్టీ కృష్ణాజిల్లా శాఖ అధ్యక్షునిగా కూడా ఆయన బాధ్యతులు నిర్వర్తించారు. రవీంద్ర కూడా ఆ పార్టీ వైపు దృష్టి సారించారు. మామ నరసింహారావు ప్రోత్సాహం కూడా తోడైంది. 1999 లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఆ ఏడాది జరిగిన సారస్వత ఎన్నికల్లో నరసింహారావు మచిలీపట్నం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్ధిగా విజయం సాధించారు. చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో రెండుసార్లు స్థానం కూడా సంపాయించుకున్నారు. 1989 లో విజయం సాధించిన పేర్ని కృష్ణమూర్తి కూడా మంత్రి వర్గంలో పనిచేశారు.

రవీంద్ర మచిలీపట్నంలోని నిర్మలా కాన్వెంటులో చదువు ప్రారంభించి, బి.ఎ., బి.యల్. పట్టాలు అందుకున్నారు. రాజకీయ ప్రవేశంతో ప్రాక్టీసుపై దృష్టి సారించే అవకాశం, ఆస్కారం లేకుండా పోయాయి. పార్టీ పటిష్టతకే అహర్నిశలు శ్రమించారు. పార్టీ క్రియాశీలక కార్యకర్తగా గుర్తింపు పొందారు. 1992 నుంచి 94 వరకు మచిలీపట్నం తెలుగు యువత అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. 1994-95 పట్టణ ప్రచారకమిటీ ఇన్ చార్జిగా బాధ్యతలు నిర్విర్తించారు. 2004లో నరసింహారావు పోటీ చేసినపుడు నియోజకవర్గ ప్రచార బాధ్యతలను నిర్వహించారు. 2009లో జిల్లా తెలుగు యువత అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. మచిలీపట్నం నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జిగా కొనసాగారు.

మచిలీపట్నం ఓడరేవు సాధన ఉద్యమంతోపాటు, జాతీయ రహదారి విస్తరణ ఉద్యమంలో కూడా చురుకైనపాత్రను రవీంద్ర పోషించారు. రాష్ట్ర విభజనకు కాంగ్రెస్‌పార్టీ సిద్ధమైనపుడు, సీమాంధ్రకు నష్టం జరుగుతుందన్న విషయాన్ని ఎలుగెత్తి చాటారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో పాల్గొని, వివిధ పార్టీల నాయకులను ఉత్తేజపరచి, పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానికుడైన రవీంద్ర ప్రజలకు అందుబాటులో వుండే నాయకుడుగా గుర్తింపు తెచ్చుకొన్నారు. 54.2 శాతం ఓట్లు సంపాయించి, ఘనవిజయం సాధించారు.

" వయసు చిన్నది-బాధ్యతలు- బరువులు పెద్దవి " అన్ననానుడి మచిలీపట్నం శాసనసభ్యులు కొల్లు రవీంద్రకు సరిగ్గా సరిపోతుంది. తొలివిజయంతోనే రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కించుకొన్నారు. సన్నిహితులకు సైతం అసూయ కలిగించే విధంగా నాలుగు శాఖలకు ఆయన ఆధిపత్యం వహిస్తున్నారు.

మొదటిది వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ,సాధికారిత ఈ శాఖకు మంచి ప్రాధాన్యత ఉంటుంది. పాలన చాలా కష్టంగా ఉంటుంది. గతంలో ఈ శాఖను నిర్వహించిన చాలా మంది సమర్ధవంతంగా నిర్వహించలేదనే విమర్శలకు గురయ్యారు.

రాష్ట్రంలోని అత్యధిక కులాలు ఈ బి.సి. శాఖలోనే ఉన్నాయి. మరికొన్ని కులాలను ఈ శాఖలో చేర్చమని ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నారు. కొన్ని కులాలను బి.సిల్లో చేర్చటానికి ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు వార్తల వస్తున్నాయి. రాష్ట్రంలో సగం జనాభా బి.సి.లదే కావటం గమనార్హం. వారి సంక్షేమం పరిరక్షించాల్సిన బాధ్యత బి.సి. సంక్షేమశాఖదే. సంక్షేమంలో మాత్రమే కాదు. జనాభా ప్రాతిపదికన ఎన్నికల్లో సీట్లు కేటాయించాలనే పోరాటం కూడా జరుగుతుంది. అలాంటి ప్రత్యేకత, ప్రాధాన్యత గల శాఖను రవీంద్రకు కట్టబెట్టడం జరిగింది.

రెండవది చేనేత శాఖ. ఒకప్పుడు చేనేతకు మంచి ప్రాధాన్యత ఉండేది. కాలక్రమంలో క్షీణదశకు చేరుతోంది. చేనేతను ఆధారం చేసుకొని జీవించేవారు. అష్టకష్టాలు పడుతున్నారు. వారి జీవితాల్లో వెలుగులు నింపి, వారి జీవన గమనం సక్రమమార్గంలోకి నడిపించాల్సిన బాధ్యత కూడా చేనేత శాఖమంత్రిదే.

మూడవది ఎక్సైజ్‌శాఖ. రాష్ట్ర ఖజానాకు అతి ఎక్కువ ఆదాయాన్నిచ్చేది ఈ శాఖే. ఈ శాఖ పనితీరు సమర్ధవంతంగా లేకుంటే ప్రభుత్వం నిధుల కొరత నెదుర్కొనక తప్పదు. ఆదాయం ఎంత ఎక్కువ అందిస్తుందో, అంతే విధంగా అవహేళనలను కూడా మూటకట్టుకొనేది. అభిసేపాలయ్యేది ఈ శాఖే. దీన్ని క్రమబద్దీకరించే ప్రయత్నం చేయుటం అంత సులువైన విషయం కాదు. పుష్కలంగా నిధులు కావాలి వాటిని సజావుగా ఖర్చుచేసి,ఆ శాఖను తీర్చిదిద్దే అనుభవజ్ఞులు అవసరం. ఇలా విభిన్నకోణాల కలిగిన నాలుగు శాఖలు రవీంద్రకు దక్కటమంటే పార్టీ అధినేతకు రవీంద్రకు ఉన్న నమ్మకమే కారణం కావచ్చు.

తొలి ఓటమిని మర్చిపోయి విజయం కోసం అహర్నిశలు కృషి చేశారు. ఎన్నికలకు రెండేళ్లకు ముందు ఇంటింటికి తిరిగి ఓటర్లను ఆకట్టుకొనే ప్రయత్నం చేశారు. అసెంబ్లీ స్థానంలో విజయం సాధించటమే కాక మచిలీపట్నం పురపాలక సంఘం, మండల పరిషత్, జిల్లా పరిషత్ స్థానాల్లో కూడా తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడటానికి రవీంద్ర కారుకులయ్యారు.

**- దాసరి ఆళ్వారస్వామి**
**(నవ్యాంధ్ర మంత్రులు సభాపతులు)**

### 1952లో మొదలైన " మచిలీపట్నం " నియోజకవర్గం

కృష్ణాజిల్లా ముఖ్యపట్టణమైన ఇప్పటికి 16 సార్లు ఎన్నికలు జరిగాయి. వీటిలో రెండు ఉప ఎన్నికలు, ఇక్కడ నుంచి విజయం సాధించిన నలుగురు రాష్ట్రమంత్రివర్గంలో స్థానం సంపాయించుకొన్నారు. వీరిలో ముగ్గురు తెలుగుదేశం పార్టీవారే. 1989 లో కాంగ్రెస్ అభ్యర్ధిగా విజయం సాధించిన పేర్ని కృష్ణమూర్తి తొలి విజయంతోనే నేదురుమిల్లి జనార్ధనరెడ్డి మంత్రి వర్గంలో మంత్రిగా, 1999 టి.డి.పి. అభ్యర్ధిగా విజయం సాధించిన నడకుదురు నరసింహారావు కూడా తొలి విజయంతోనే చంద్రబాబునాయుడు మంత్రి వర్గంలో మంత్రులుగా కొనసాగారు. ఇపుడు ఈ నియోజకవర్గం నుంచి రవీంద్ర నాల్గొవ మంత్రి. 1985లో టి.డి.పి. అభ్యర్ధిగా విజయం సాధించిన తర్వాతనే వడ్డి రంగారావుకు యన్.టి.ఆర్. మంత్రివర్గంలో స్థానం దక్కింది. అంతకు ముందు ఒకసారి జనతాపార్టీ అభ్యర్ధిగా, ఒకసారి టి.డి.పి. అభ్యర్ధిగా రంగారావు ఎన్నికై మచిలీపట్నం నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించారు. రంగారావు మొత్తం 3 సార్లు ఈ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు.

ఒకసారి స్వతంత్ర అభ్యర్ధిగా, రెండుసార్లు కాంగ్రెస్ అభ్యర్ధిగా గెలిచి, పెదసింగు లక్షణరావు హ్యాట్రిక్ విజయాలు నమోదు చేశారు. కార్మిక నాయకుడిగా గుర్తింపు పొందిన పేర్ని కృష్ణమూర్తి అసెంబ్లీ ఆరంగేట్రం ఓటమితోనే మొదలైంది. 2003లో కాంగ్రెస్ అభ్యర్ధిగా పోటీచేసి, అప్పటి టి.డి.పి. అభ్యర్ధి బొర్రా వెంకట స్వామి చేతిలో ఓటమి చవి చూశారు. పేర్ని వెంకట్రామయ్య (నాని) అసెంబ్లీ ఆరంగేట్రం కూడా ఓటమితోనే ప్రారంభమైంది. 1999 లో కాంగ్రెస్ అభ్యర్ధిగా పోటీ చేసి ఓటమి చవిచూశారు. 2004,2009 టి.డి.పి. అభ్యర్ధులపై వరస విజయాలు సాధించారు. వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి వై.కా.పా. ప్రారంభించిన తర్వాత శాసనసభ్యత్వానికి, కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, వై.కా.పా.లో చేరారు. 1959 ఉపఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్ధిపై విజయం సాధించిన రాళ్ళపల్లి అచ్చుత రామయ్య అసెంబ్లీ ఆరంగేట్రం కూడా ఓటమితోనే మొదలైంది. 1952లో పి.పి.ఐజ అభ్యర్ధిగా పోటీచేసిన గుండాబత్తుల ఆంజనేయులు చేతిలో అచ్చుతరామయ్య ఓటమి చవిచూశారు. స్వతంత్ర్య అభ్యర్ధులకు ఈ నియోజక వర్గం అచ్చి రాలేదు. స్వతంత్రులుగా పోటీ చేసి పి.కె. మూర్తి , సన్నాల వేణుగోపాలరావు, పి. యల్. రావులు సైతం ఓటమి చవి చూశారు.

## 2017 నాటికి కనక దుర్గమ్మ వారిధి రెడీ

**రాజధాని వార్తలు - డెస్క్ :** భవానీ పురం నుంచి రాజీవ్ గాంధీ పార్కువరకు నిర్మాణమవుతున్న వంతెన నిర్మాణం నత్తనడకగా సాగుతోంది. అగ్రిమెంటు మేరకు వంతెన నిర్మాణాన్ని జనవరి 2017 కల్లా పూర్తి చెస్తామని సోమా కంపెని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. అయితే మంత్రులు, అధికారులు ఈ ప్రాజేక్టు రెండు నెలల క్రితమే పూర్తి చేసుంటే బావుండేదంటున్నారు. పుష్కరాలకు సంబంధించిన బ్రిడ్జి పనులను 80 శాతం, పౌండేషన్ పనులు 50 శాతం సూపర్ స్ట్రక్చర్ పనులు పూర్తి అయ్యాయన్నారు. పుష్కరఘాట్లకు వెళ్లే రోడ్లును పూర్తిచేసి మిగాత పనులను జనవరిలో 2017నకు పూర్తి చేస్తామని కంపెని అధికారులకు చెబుతున్నారు.

**ఆరులైన్లు ఫ్లై ఓవర్ :** రూ. 447 కోట్లతో కట్టే ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం కుమ్మరపాలెం నుంచి రాజీవ్‌గాంధి మున్సిపల్ పార్క్ వరకు ఉంటుంది. కృష్ణాపుష్కరాలు సందర్భంగా ఎక్కవ సంఖ్యలో భక్తులు పుష్కస్నానాలకు తరలి రానుండటంతో ఈ నిర్మాణం ప్రాముఖ్యత సంతరించుకుంది. మొదటి నుంచి ఈ నిర్మాణానికి అనేక అవాంతరాలు ఎదురయ్యాయి. దీంతో మూడు సార్లు డిజైన్ మార్చారు. ఎనిమిది మలుపులతో రూపుదిద్దుకున్న ఈ నిర్మాణాన్ని పూర్తిచేయడానికి వర్షం అడ్డంకిగా నిలిచింది. పుష్కరాల అనంతరం పనులను యుద్ధప్రాతిపధికన పూర్తి చేస్తామన్నారు. ఈ వంతెన డిజైన్‌ను అమెరికన్ సంస్థ (ఆజుఎశీఏ) రూపొందించింది. భూకంపాలను తట్టుకునే విధంగా నిర్మాణాన్ని చేపట్టారు. దీనిలో ఒక వైపు పాదాచారులకు, మరొకటి వాహనదారులకు మార్గం ఉంటుంది. పాదాచారులకు కనకదుర్గ కొండ కింది నుంచి సబ్‌వేను ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల కాలంలో కోల్‌కతా ఫ్లైఓవర్ కూలిన సందర్భంగా ప్రభుత్వం మరింత జాగ్రత్తలు తీసుకోవడంతో డిజైన్ రూపకల్పనకు అధిక సమయం తీసుకుంది. రోడ్లు, భవనాలు, విజయవాడ మున్సిపాలిటీ అధికారుల పర్యవేక్షణలో నిర్మాణం కొనసాగుతోంది.

## జరీబు భూములపై దరఖాస్తులు చేసుకోండి..

**రైతులకు హైకోర్టు స్పష్టీకరణ**

**రాజధాని ప్రతినిధి- విజయవాడ :** సీఆర్‌డీఏ పరిధిలోని, తమ భూములను జరీబు భూములుగా పరిగణించాలని కోరుతూ రాయపూడి ఎత్తిపోతల పథకం, కృష్ణాయపాలెం ఎత్తిపోతల పథకం క్రింద భూములున్న రైతులు పెట్టుకునే దరఖాస్తులపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు సీఆర్‌డీఏ అధికారులను ఆదేశించింది. అధికారులు తీసుకొనే నిర్ణయంపై అభ్యంతరాలుంటే పిటీషనర్లు తిరిగి హైకోర్టును ఆశ్రయించవచ్చునని తెలిపింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాని న్యాయమూర్తి జస్టిస్ దిలీప్ బి.బోసాలే, న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయిలతో కూడిన ధర్మాసనం గత మంగళవారం జారీచేసింది. సీఆర్‌డీఏ పరిధిలో నీటి లభ్యత ఉన్న జరీబు భూములను మెట్ట భూములుగా పేర్కొంటూ తాము జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకొని తాజాగా మరో జీవో జారీ చేశామని ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ నివేదించిన నేపథ్యంలో ఇంతకుమించి ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయడం సాధ్యం కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. తుళ్ళూరు మండలంలోని రాయపూడి ఎత్తిపోతల పథకం కింద నీటి లభ్యత ఉన్న తమ జరీబు భూములను మెట్ట భూములుగా పేర్కొంటూ సీఆర్‌డీఏ చట్టం కింద ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్ని సవాలు చేస్తూ 55 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. అలాగే కృష్ణాయపాలెం ఎత్తిపోతల పథకం కింద ఉన్న భూములను మెట్ట భూములుగా పేర్కొనడాన్ని సవాలు చేస్తూ కారుమంచి అనిల్ కుమార్ అనే రైతు మరో పిటిషన్ వేశారు. ఈ వ్యాజ్యాలను ధర్మాసనం గత మంగళవారం మరో సారి విచారించింది. ఈ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ ' మీ భూములను జరీబు భూములుగా పరిగణించే విషయమై ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోండి. వాటిని పరిశీలించి ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుంది'. అని స్పష్ట చేసింది.

## బ్యాంకుల బంద్‌పై స్పందించండి

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా రంగ బ్యాంకు సిబ్బంది బంద్ నిర్వహించడంతో దీనిపై కేంద్రం స్పందించాలని రాజ్యసభలో ప్రతిపక్షాలు డిమాండ్లను సీపీఐ సభ్యుడు డీ రాజా జీరో అవర్‌లో లేవనెత్తుతూ, బ్యాంకుల ప్రైవేటీకరనణు యూనియన్లు నిరసిస్తున్నాయన్నారు. ఉద్దేశ్యపూర్వకంగా రుణాల ఎగవేతకు పాల్పడినవారిపై ఇంత వరకు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. ఎస్‌బీఐలో దాని అనుబంధ బ్యాంకులను మిళితం చేయడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ దేశంలోని 80 వేల బ్యాంకు విభాగాల ఉద్యోగులు పాల్గొన్న ఈ బంద్‌పై వెంటనే స్పందించాలని సీపీఎం సభ్యుడు టీకే రంగరాజన్ పట్టుబట్టారు. బ్యాంకు యూనియన్లు లేవనెత్తిన అంశం చాలా సున్నితమైనదని, ప్రభుత్వం దీనిపై తక్షణమే స్పందించాలన్నారు. ఉన్నత విద్యకోసం విద్యార్థులు తీసుకున్న రుణాలతో అనేక కష్టనష్టాలకు ఎదుర్కొంటున్నారని సీపీఎంకు చెందిన కేకే రాగేష్ వివరిస్తూ, రూ. 847 కోట్ల విద్యార్థుల రుణాల ఎన్‌పీఏలను రిలయన్స్ పునర్నిర్మాణ సంస్థకు అమ్మటాన్ని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ (యూఎఫ్‌బీయూ) ఆధ్వర్యంలో ప్రభుత్వరంగ బ్యాంకులకు చెందిన 8 లక్షల మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. దీంతో చెక్ క్లియరెన్స్‌లు, నగదు లావాదేవీలు స్థంభించాయి. ప్రైవేటు బ్యాంకుల యధావిధిగా కార్యకలాపాలు కొనసాగించాయి.

## రోజూ 15 లక్షల మంది పుష్కర యాత్రికులకు అన్నదానం


దేవాదాయ మంత్రి మాణిక్యాలరావు

**ఏలూరు :** అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కృష్ణా పుష్కరాల నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ఆయన మీడియా మాట్లాడుతూ 170 స్నాన ఘట్టాలను ఏర్పాటు చేశామన్నారు. యాత్రికుల కోసం రైల్వే స్టేషన్ల నుంచి స్నాన ఘట్టాలకు ఉచిత బస్సులు ఏర్పాటు చేశామన్నారు. టీటీడీ, అక్షయ ఫౌండేషన్, దేవాదాయ శాఖ, కృష్ణా జిల్లా రైస్‌మిల్లర్స్, కృష్ణా జిల్లా ఆర్యవైశ్య, సంఘంతోపాటు పలు సంస్థల ఆధ్వర్యంలో ప్రతి రోజూ 15 లక్షల మందికి ఉచిత అన్నదానం సిద్ధం చేస్తున్నామన్నారు. విజయవాడ పీడబ్ల్యూడీ గ్రౌండ్స్‌లో రూ. 300 కోట్లతో వెంకటేశ్వరస్వామి పమూనా దేవాలయం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ కూడా ఉచిత ప్రసాదం పంపిణీ చేస్తామన్నారు. అమరావతి, శ్రీశైలం దేవాలయాల నమూనాలు ఉంటాయన్నారు. రోజుకు లక్ష నుంచి రెండు లక్షల లోపు భక్తులు విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 11 అంశాలపై నిపుణులతో చర్చా గోష్టి నిర్వహించి లైవ్ టెలికాస్ట్ చేస్తున్నామన్నారు. కృష్ణా పుష్కరాలకు 3 కోట్ల నుంచి నాలుగున్నర కోట్ల మధ్యలో యాత్రికులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. కృష్ణా, గుంటూరు, కర్నూలు జిల్లాల్లోని ప్రముఖ దేవాలయాలను ఆధునీకరిస్తున్నామన్నారు. సింహాచలం దేవస్థానంలో రెండు మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి మాణిక్యాలరావు తెలిపారు.

**పెద్దలకు, జంతువులకు, వృక్షాలకు పిండప్రదానం**

**రాజధానివార్తలు డెస్క్ :** కృష్ణానదికి 12 రోజుల పాటు జరిగే పుష్కరాల్లో మృతిచెందిన పెద్దలకు, ప్రియమైనవారికే పిండప్రదానం చేయడం మన ఆచారం. అయితే మనకు ఎన్నోవిధాలుగా సేవలందించిన జంతువులకు, వృక్షాలకు కూడా పిండ ప్రదానం చేయవచ్చని ఉత్తరభారత పీఠాధిపతి వాసుదేవాచారి తెలిపారు. మనకు జన్మనిచ్చిన, వారికి జన్మనిచ్చినవారికి, సహాయం చేసిన వారికి, జంతువులకు క్రిందిస్థాయి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కూడా పిండప్రదానం చేయవచ్చని ఆయన తెలిపారు.

**పిండప్రదాన సమయం**

పుష్కర సమయంలో పితృకర్మ చేయటం పరమ పవిత్ర కార్యం. నదీతీరంలో జరిగే ఈ కార్యక్రమాన్ని మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 వరకు మాత్రమే పిండప్రదానం చేయాలని వాసుదేవాచారి తెలిపారు.

**విధ్వంస నివారణకు బృందం సిద్ధం**

కృష్ణా పుష్కరాలకు బాంబులు, పేలుడు పదార్థాలను కనుగొనటం, వాటిని ధ్వంసం చేయటానికి పోలీసులకు శిక్షణనిస్తున్నారు. దీనికోసం 7 జిల్లాల నుండి 140 మంది పోలీసులకు ఐయస్‌డబ్ల్యు(ఇంటెల్‌జెన్స్ సెక్యూరిటీ వైర్స్) సీయస్ డబ్ల్యు చెందిన నిపుణుల బృందం విజయవాడలో శిక్షణ నిస్తున్నారు. బాంబులను గుర్తించడం, వాటిని నిర్వీర్యం చేయటంపై శిక్షణ ఉంటుందని పోలీసు వర్గాలు తెలిపాయి.




ఇరోమ్ షర్మిల

# మణిపూర్ ఉక్కు మహిళ

## ఇరోమ్ షర్మిల

ఒకటిన్నర దశాబ్దాలకుపైగా ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘకాలంగా పచ్చిమంచినీళ్లయినా ముట్టకుండా నిరాహార దీక్ష చేస్తున్న మణిపూర్ ఉక్కు మహిళ ఇరోమ్ చాను షర్మిల....తన నిరశనకు ఆగస్టు 9న ముగింపు పలకనున్నట్లు ప్రకటించారు. మణిపూర్‌లో సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్ట(ఏఎఫ్ఎస్‌పీఏ) ఎత్తివేయాలని షర్మిల 28ఏట ప్రారంభించిన ఈ దీక్ష 16ఏళ్లుగా కొనసాగుతోంది. ఈ నిరాహార దీక్ష వల్ల సాధించేదేమీ లేదని భావిస్తున్నందున మణిపూర్ శాసనసభ ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేస్తానని ప్రకటించారు. ఏఎఫ్ఎస్‌పీఏ చట్టాన్ని రద్దు చేయించేందుకు రాజకీయాల్లో చేరడమే పరిష్కారమని భావించారు. మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో మంగళవారం స్థానిక న్యాయస్థానంలో హాజరైన ఆమె చట్టాన్ని ఎత్తువేస్తారన్న ఆశ కోల్పోవడంతోపాటు, ప్రజల మద్దతుకరవవడం వల్లే ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. దీక్షవిరమించినా తన పోరాటం మాత్రం ఆగదని 44ఏళ్ల షర్మిల స్పష్టం చేసారు. మణిపూర్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తానని తెలిపారు. 2000లో దీక్ష ఆరంభించిన షర్మిల ఆహారం తీసుకునేందుకు నిరాకరించడంతో ముక్కునుంచి వేసిన ట్యూబు ద్వారా ద్రవాలనందిస్తున్నారు. ఇంఫాల్‌లోని జేఎన్ ఆసుపత్రిలో ఉంచి ఆసుపత్రినే జైలుగా మార్చి అందులోనే నిర్బంధించారు. నిరాహార దీక్ష విరమించాలని షర్మిల తీసుకున్న నిర్ణయానికి ఆమె కుటుంబసభ్యులు సన్నిహితులు ఆనందం వ్యక్తం చేసారు. ఆమెతోపాటు పోరాటంచేస్తున్న పలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు కూడా ఈ నిర్ణయంపై ఆనందం వ్యక్తం చేసారు.

**దీక్షకు కారణం**

2000 నవంబర్‌లో మణిపూర్ రాజధాని ఇంఫాల్‌కు సమీపంలోని మాలమ్ గ్రామంలో అస్సామ్ రైఫిల్స్ బెటాలియన్(సాయుధబలగాలు) 10మందిని హతమార్చటంతో సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం(అనుమానం వచ్చిన వ్యక్తులనుచంపినా....దీనిక కోర్టులో విచారణ ఉండదు) ఈ చట్టాన్ని రద్దు చేయాలని షర్మిల ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. సామాన్య కుటుంబంలో పుట్టిన షర్మిల మణిపురీ భాషలో మంచి కవయిత్రి కూడా. 'మాలమ్ హత్యాకాండ' తన జీవితాన్ని మలుపుతిప్పింది. మృతుల్లో 62ఏళ్ల మహిళతోపాటు జాతీయ మాహసబాలల అవార్డు అందుకున్న చంద్రమణి(18) యువతి కూడా ఉంది. దీనితో తీవ్రంగా చలించిన షర్మిల సాయుధ దళాల ప్రత్యేక హక్కుల చట్టాన్ని రద్దుచేయాలంటూ దీక్ష ప్రారంభించారు. ఇప్పటివరకు ఆమె జుట్టును కూడా ముడివేసుకోలేదు. ఈ చట్టాన్ని 1958లో పార్లమెంటు ఆమోదించింది. ఆ రాష్ట్రాలను కల్లోలిత ప్రాంతాలుగా గుర్తించి సాయుధ బలగాలకు అక్కడ ప్రత్యేక అధికారాలను కట్టబెట్టిన చట్టమిది. ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా ఎవరి ఇంటినైనా...ఆస్తులనైనా సోదాచేసే, ఎవరినైనా అరెస్టు చేసే అధికారం సాయుధ బలగాలకు ఉంటుంది. జమ్ముకాశ్మీర్‌లో 1990లో దీన్ని అమల్లోకి తెచ్చారు. ప్రస్తుతం అక్కడ కొనసాగుతోంది. దీనికి ఈశాన్య రాష్ట్రాల్లో సైతం పూర్తి మద్దతు లభించింది. 2006లో కూడా షర్మిల జంతర్‌మంతర్ వద్ద ధర్నాకు దిగడంతో ఆమెను అరెస్టుచేసి వదిలిపెట్టారు. తృణమూల్ కాంగ్రెస్, సీపీఎంలు ఆమెకుమద్దతుగా నిలుస్తూ 2014లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయమని కోరినా ఆమె తిరస్కరించారు.

**మొక్కవోని దీక్ష**

పదహారేళ్ల కాలంలో ఆమె తన ఇంటికి వెళ్లనప్పటికీ ఒక్కసారి మాత్రం యాదృచ్ఛికంగా తన తల్లిని కలిశారు. త్వరలోనే ఆమె భారత సంతతికి చెందిన బ్రిటిష్ పౌరుడు డెస్మండ్ కౌటిన్హో(53) వివాహం చేసుకుంటారని తెలుస్తోంది. ఆయన సామాజిక కర్యకర్త, రచయిత కూడా. 2004లో షర్మిల మద్దతు దారులు ఢిల్లీఓని అస్సాం రైఫిల్స్ ప్రధాన కార్యాలయం ముందు నగ్నంగా ప్రదర్శనకూడా చేసారు. పలువురునోబెల్ అవార్డు గ్రహీతలు, అన్నా హజారే వంటి సామాజిక కార్యకర్తలు ఆమె ఉద్యమానికి మద్దతు తెలిపారు. చివరకు తన డిమాండ్ నెరవేర్చుకునేందుకు రాజకీయ పోరాటాన్ని ఎంచుకోవాలని ఈ ఉక్కుమహిళ నిర్ణయించుకున్నారు.

### అంతర్జాతీయ గుర్తింపు

- 2005లో నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ అయ్యారు
- 2007లో దక్షిణ కొరియాలో ఆమెకు ప్రతిష్ఠాత్మక గ్వాంగ్‌జు పురస్కారం
- షర్మిలను రక్షించండి అని పౌర హక్కుల సంఘాలు చాలాకాలంగా ఉద్యమం సాగిస్తున్నారు.

### రాజకీయాల్లోకి ఐరన్ లేడీ

**9న దీక్ష విరమణ**

**ఇంఫాల్:** ప్రఖ్యాత హక్కుల ఉద్యమకారిణి ఇరోం షర్మిల తన 16 ఏళ్ల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 9న ఆమె దీక్షను విరమించనున్నారు. ఇంఫాల్‌లోని కోర్టు బయట ఆమె విలేకరులతో మాట్లాడారు. దీక్షకు స్వస్తి పలికి ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు షర్మిల చెప్పారు. ఆమె సొంతరాష్ట్రమైన మణిపూర్ సహా ఈశాన్య రాష్ట్రాల్లో ఆర్మీ దళాల ప్రత్యేక హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని 16ఏళ్లగా నిరాహార దీక్ష చేస్తున్న సంగతి తెలిసిందే. ఆమె ముక్కుకు అమర్చిన పైపు ద్వారా ఎక్కిస్తున్న ద్రావణాలతోనే జీవిస్తున్నారు. 'ఐరన్ లేడీ'గా పిలిచే షర్మిల 2000 నవంబరులో దీక్ష చేపట్టారు. ఇంఫాల్ విమానాశ్రయానికి సమీపంలో మాలోమ్ వద్ద బస్‌స్టాప్‌లో నిలబడి ఉన్న పది మందిని అసోం సైనికులు కాల్చి 16 ఏళ్ళపాటు దీక్షను కొనసాగించినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ఇటీవల సుప్రీంకోర్టు కూడా మణిపూర్ ఆర్మీకి ప్రత్యేక హక్కుల చట్టాన్ని వ్యతిరేకించింది. అక్కడి ఆర్మీకి ప్రత్యేక హక్కుల అవసరం లేదని పేర్కొంది. అక్కడ జరిగిన నకిలీ ఎన్‌కౌంటర్లపై విచారణ జరపాలని ఆదేశించింది.



## జంతువుల ప్రవర్తనతో ప్రమాదాల గుర్తింపు

**కోల్‌కతా :** జంతువల ప్రవర్తనే అసోంలోని కొన్ని గ్రామాల వారికి ప్రమాద ఘుంటికలు, ప్రమాద హెచ్చరికలు జారీకానప్పుడు జంతువుల ప్రవర్తన ఆధారంగా ముప్పును పసిగట్టి జాగ్రత్త పడతారని పరిశోధకులు చెబుతున్నారు. మిడతలు వంటి కీటకాలు వాటి గూళ్లను వదిలి, అటుఇటూ పిచ్చిగా ఎగురుతూ ఇళ్లలోకి ప్రవేశిస్తే వాతావరణంలో ఆకస్మిక మార్పు సంభవిస్తోందని అర్థం. భారీ వర్షాలు, వరదలకు సంకేతం అని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. అలాగే చీమలు తమ పుట్టలను ఎతైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకొని, వాటి గుడ్లు, ఆహారాన్ని తరలించటాన్ని బట్టి కచ్చితంగా వరద రాబోతోందని చెప్పవచ్చు. ఎతైన ప్రాంతాల్లో ఉన్న పావురాలు చికాకుగా అరవటాన్ని బట్టి ఎండా కాలం వస్తుందని, అదే పల్ల ప్రాంతాల్లో ఉండి అరిస్తే భారీ వరద రాబోతుందని అర్థం చేసుకోవచ్చు. ఈ వివరాలను లూధియానాకు చెందిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ హార్వెస్ట్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ శాస్త్రవేత్త అర్మాన్ యూ ముజద్దాది తెలిపారు. భారీ వర్షాలు, వరదకు కప్పల నిర్విరామ బెకబెకలే సంకేతాలు. స్వదేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో మత్స్యకారులు, అసోం ధేమాజీ జిల్లా ప్రజలు ప్రతిఏటా సంభవించే వరదల నుంచి రక్షణ పొందుతున్నట్టు శాస్త్రవేత్తల నివేదిక పేర్కొంది. శతాబ్దాలుగా ధేమాజీ ప్రజలు దేశీయ పరిజ్ఞానం, అనుభవాలు, పరిశీలనల ఆధారంగా ముప్పును పసిగట్టి తమను తాము కాపాడుకుంటున్నారని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. జిల్లాల్లో మూడు వరద ప్రభావిత ప్రాంతాల్లోని మత్స్యకారులను ఇంటర్వ్యూ చేసి ఆయా ప్రాంతాల్లో పరిశోధనలు నిర్వహించిన శాస్త్రవేత్తల బృందం ఈ విషయాలను పేర్కొంది.

## హోదా బిల్లుపై 5న చర్చ !

**రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ కురియన్ వెల్లడి**



**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుపై ఆగస్టు 5న చర్చ చేపట్టవచ్చని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ పీజే కురియన్ తెలిపారు. నిబంధనల ప్రకారం రెండు శుక్రవారాలకు ఒసారి ప్రైవేట్ మెంబర్ బిల్లును చర్చకు చేపట్టే అవకాశం ఉన్నందున ఆరోజు బిల్లుపై చర్చించవచ్చని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు తీసుకొచ్చిన ఆ బిల్లుపై రాజ్యసభలో గందరగోళం నెలకొంది. బిల్లుపై చర్చకు కాంగ్రెస్ సభ్యులు పట్టుబట్టడంతో రాజ్యసభలో కార్యక్రమాలు స్తంభించాయి. వరుస వాయిదాలు తర్వాత చివరగా డిప్యూటీ చైర్మన్ రాజ్యసభను సమావేశాలు ప్రారంభం కాగానే టీడీపీ ఎంపీ వైఎస్ చౌదరి ప్రమాణ స్వీకారం చేశారు. ఆ వెంటనే కేవీపీ ప్రైవేట్ మెంబర్ బిల్లుపై చర్చకు కాంగ్రెస్ సభ్యులు పట్టుబట్టారు. గడిచిన ఈ బిల్లుపై రాజ్యసభలో చర్చ చేపట్టాల్సి ఉన్నప్పటికీ ఆప్ ఎంపీ భగవంత్ మన్ వివాదాస్పదమైన వీడియోపై అధికార పక్షం రభసతో రాజ్యసభ వాయిదా పడిన విషయం తెలిసిందే. అయితే అధికార పక్షం పథకం ప్రకారం హోదాబిల్లును అడ్డుకుందని రాజ్యసభలో కాంగ్రెస్ ఉప నాయకుడు ఆనంద్ శర్మ ఆరోపించారు. బిల్లును వెంటనే చర్చకు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన విరామం తర్వాత కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోకి వెళ్లి నినాదాలు చేశారు. ఆ బిల్లును చేపట్టాలని సీతారాం ఏచూరి,నరేష్ అగర్వాల్ కూడా కోరారు. ఇతర కార్యక్రమాలు చేపట్టడానికి సభ్యులు వాయిదా వేశారు. బిల్లును చర్చను రేపట్టేవరకూ సభలో డిమాండ్ వినిపిస్తామని జైరాం రమేశ్ చెప్పారు.

## రూ.లక్ష అప్పనకు రూ.4 లక్షల వడ్డీ

**వడ్డీ వ్యాపారి ఇల్లు ఖాళీ చేయించడంతో బాధితుల ఆత్మహత్యాయత్నం**

**రాజధాని ప్రతినిధి ,(గుంటూరు) :** వడ్డీ వ్యాపారి వేధింపులు తాళలేక ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గుంటూరు నగరంలో చోటు చేసుకుంది. బంగరాలబీడు 2న లైనుకు చెందిన తెనాలి సంజీవరావుకు సొంత ఇల్లు ఉంది. కుటుంబ అవసరాల కోసం 2007లో అదే ప్రాంతానికి చెందిన అంబేద్కర్ వద్ద రూ.లక్ష అప్పుగా తీసుకున్నాడు. మధ్యలో వడ్డీ కింద రూ.50 వేల వరకు చెల్లించాడు. అర్థిక ఇబ్బందులతో కొంతకాలంగా వడ్డీ చెల్లించకపోవడంతో తాజా వడ్డీకి వడ్డీ లెక్కకట్టి రూ.5 లక్షలు చెల్లించకపోతే ఇల్లు అప్పగించాలని అంబేద్కర్ బాధితులపై వత్తిడి తీసుకొచ్చారు. జూలై 20వ తేదీన అంబేద్కర్, ప్రవీణ్‌కుమార్, రామయ్య, కవిత, శారద, సరోజినీలతో కలసి సంజీవరావు కుటుంబ సభ్యులను ఇంటిని ఖాళీ చేయించారు. ఈ విషయాన్ని అరండల్‌పేట పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. పోలీసు సరిగా సరిగా స్పందించలేదంటూ బాధితులు అర్బన్ ఎస్పీ కార్యాలయంలో గ్రీవెన్స్‌కు వచ్చిన తెనాలి సంజీవరావు, అతని భార్య కుమారి బంధువు భానుప్రసాద్ కలిసి వినలిపత్రాన్ని అందించారు. అనంతరం తెనాలి కుమారి, భానుప్రసాద్ ఇద్దరు అక్కడే ఎలుకల మందు తిని ఆత్మహత్యకు యత్నించడంతో గమనించిన పోలీసులు వారిని అడ్డుకుని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఆగస్టు 17న విశాఖ జిల్లాకు రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆగస్టు 17న విశాఖపట్నం జిల్లా చింతపల్లి రానున్నట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి. అక్కడ జరిగే జాతీయ స్థాయి ఆదివాసీ సభకు హాజరుకానున్నట్లు తెలిపారు.

# అణు విద్యుత్ కేంద్రం వద్దు... పోర్టే ముద్దు

### నెల్లూరు జిల్లా వాసుల ఆందోళన

**రాజధాని ,(నెల్లూరు) :** నెల్లూరు జిల్లా కావలి పరిసర ప్రాంతాల్లో అణు విద్యుత్ కేంద్రం నిర్మించబోతున్నారన్న వార్త వెలువడిన నాటి నుంచి జిల్లావాసుల్లో సర్వత్రా భయాందోళన వ్యక్తమవుతోంది. నెల్లూరు, ప్రకాశం జిల్లాల సరిహద్దులోని రామాయపట్నం వద్ద పోర్టు, షిప్‌యార్డు నిర్మిస్తే రెండు జిల్లాలతో పాటు తీరప్రాంతాలు అభివృద్ధి చెందుతాయంటూ జిల్లా నేతలు ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలకు మొరపెట్టుకుంటున్న తరుణంలో పోర్టును పక్కనపెట్టి అణు విద్యుత్ కేంద్రం నిర్మాణానికి పూనుకోవడం అలజడి రేపింది. రాష్ట్రంలో నిర్మించబోయే మూడు అణు విద్యుత్ కేంద్రాల్లో ఒకటి కావలి పరిసరాల్లో ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన పూర్తయినట్లు ప్రచారం సాగడంతో వినాశనాన్ని కొన్ని తెచ్చుకున్నట్టేనని జనం మండిపడుతున్నారు. కావలి పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మత్స్యకారులు జీవిస్తు న్నప్పటికీ కేరగాయలతోపాటు వివిధ రకాల పంటలు విస్తారంగా పండిస్తారు. అణు విద్యుత్ కేంద్రం ఏర్పాటైతే పచ్చని పొలాలు కనుమరుగవుతాయనే భయం వెంటాడుతోంది. అణు విద్యుత్ కేంద్రం ఏర్పాటును అడ్డుకోకపోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రజలు భావిస్తున్న తరుణంలో సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని ఇప్పటికే కమ్యూనిస్టు పార్టీలు పిలుపునిచ్చాయి.

అణు విద్యుత్ కేంద్రం అంటేనే వణుకు తప్పదు. చుట్టుపక్కల ప్రజలు కంటి మీద కునుకు కూడా లేకుండా గడుపుతారనేది గతంలో జపాన్‌లోని అణు విద్యుత్ కేంద్రంలోని రియాక్టర్లలో విస్ఫోటనాల తీవ్రత స్పష్టం చేస్తోంది. ఇప్పటికే జిల్లాలో ఫ్యాక్టరీలు అధికంగా ఉన్నాయి. నెల రోజుల వ్యవధిలో మూడు ఫ్యాక్టరీల్లో బాయిలర్లు పేలి పలువురు కార్మికలు తీవ్రంగా గాయపడ్డారు. గతేడాది కొందరు కార్మికులు మరణించారు ఏ కర్మాగారాల్లో అయినా అపుడపుడు ప్రమాదాలు జరుగుతుంటాయి. అయితే న్యూక్లియర్ రియాక్టర్ల అనే పదమే వివాదస్పదం. రాజకీయ, ఆర్థిక, సామాజిక, పర్యావరణవేత్తలు అందరూ వ్యతిరేకిస్తారు. జపాన్ ప్రమాదాల దృష్ట్యా ఆ ప్రతిపాదనలు విరమించాల్సిందిపోయి... జపాన్ అణు విస్ఫోటనాల నుంచి పాఠాలు నేర్చుకుని సురక్షిత చర్యలు తీసుకుంటామని, భారత్‌లో ప్రతిపాదించిన అణు విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం, విస్తరణ పనుల నుంచి వైదొలిగే ప్రసక్తిలేదని ఇప్పటికే న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ప్రకటించింది. దేశంలో ప్రస్తుతం 11 అణు విద్యుత్ ప్లాంట్ల ద్వారా 4,700 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. ప్రపంచ చరిత్రలో రష్యాలోని చెర్నోబిల్ అణు విద్యుత్ కేంద్రంలో 1986 ఏప్రిల్ 26న జరిగిన ప్రమాదంలో 50 మంది మరణించారు. క్యాన్సర్ వల్ల మరో నాలుగు వేల మంది మరణించినట్లు అంచనా చెర్నోబిల్ ప్లాంట్‌లోని రియాక్టర్‌లో సేఫ్టీ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో తలెత్తిన ప్రమాదం విషాదానికి దారితీసింది. అమెరికాలోని పెన్సిల్వేనియాలో త్రీమైల్ ఐలాండ్ అణు విద్యుత్ ప్లాంట్‌లో 1979లో జరిగిన ప్రమాదం ప్రపంచ వ్యాప్తంగా చర్చకు దారితీసింది. జపాన్‌లోని ఫుకుషిమా అణు విద్యుత్ కేంద్రంలో పెను భూకంపం, సునామీ వల్ల అత్యవసర, సాధారణ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రియాక్టర్‌ను శీతలీకరించేందుకు అవసరమైన నీటిని పంప్ చేసే వ్యవస్థ విఫలమైంది. సిబ్బంది యుద్ధప్రాతిపదికన రంగంలోకి దిగి ఉష్ణాన్ని నియంత్రించారు. లేకుంటే అణుధార్మికత వెలువడి భారీ ప్రమాదం సంభవించి ఉండేది. మన రాష్ట్రంలోని కొవ్వాడ వద్ద ప్రతిపాదించిన అణు విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయవద్దంటూ పర్యావరణవేత్తలు, సామాజికసంస్థల ప్రతినిధులు ఇప్పటికే వ్యతిరేకత వచ్చింది. గతంలో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అణు విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం ద్వారానే మిగులు విద్యుత్‌ను సాధించవచ్చని పార్లమెంటులో ప్రకటించిన సమయంలో.. అలాగని ఎక్కడపడితే అక్కడ ప్లాంట్లను ఏర్పాటుచేసి వినాశనం చేస్తామంటే ఊరుకునేది లేదని సామాజికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో వందలాది పరిశ్రమలున్నాయి. వాటిలో మైకా పరిశ్రమలు, పోర్టుతో వాతావరణం కలుషితమవుతుంది. చుట్టుపక్కల ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలుతున్నాయి. ఈ పరిశ్రమలన్నీ జిల్లాకేంద్రానికి తూర్పు, దక్షిణం వైపున ఉన్నాయి. కావలి ప్రాంతం ఒక్కటే కొంతమేర కాలుష్యం తక్కువగా ఉంది. అణువిద్యుత్ ప్లాంట్ ఏర్పాటైతే పచ్చటి పొలాలు, పశుసంపద,పొలాలు వన్యప్రాణులకు ముప్పు తప్పదనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## కష్టపడే తత్వం.. ప్రణాళిక.. ఓపికతో.. ఐఏఎస్

**ఐఏఎస్ టాపర్ టీనాదాబి**



టీనా దాబిని సన్మానిస్తున్న మంత్రులు దేవినేని ఉమ, రావెల తదితరులు

**రాజధాని ప్రతినిధి,( విజయవాడ) :** ..'ఐఏఎస్‌లో రాణించాలంటే ..ప్రతి ఒక్కరూ కష్టపడేతత్వం.. ప్రణాళిక...ఓపిక'తో ఉండాలని ఐఏఎస్ ఇండియా టాపర్ టీనాదాబీ సూచించారు. విజయవాడలోని ఏ-1 కన్వెన్షన్ సెంటరులో జాయింట్ యాక్షన్ ఫారయ్ ఆధ్వర్యంలో ఐఏఎస్ టాపర్లకు సన్మానం జరిగింది. తన జీవితంలో ఈ పౌరసన్మానాన్ని మరచిపోలేనని, విజయవాడ నగరాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటానన్నారు. తొలుత డాక్టర్ కావాలని సైన్సు గ్రూపులో చేరినా తాను మూడ్నెళ్లల అనంతరమే ఆర్ట్స్ గ్రూపునకు మారి సామాజిక స్పృహతో కూడిన అంశాల్ని చదవడం ద్వారా ఐఏఎస్ సాధించగలిగానని ఆమె తన విజయ రహస్యాన్ని వివరించారు. మెరుగైన అభివృద్ధి చెందే సమాజ స్థాపన కోసం స్పందించే గుణం, స్ఫూర్తి వంతమైన నాయ కత్వ లక్షణం, ధృడ సంకల్ప ఉండాలని పిలుపు నిచ్చారు. తొలుత ఏపీకి చెందిన 38 మంది సివిల్ ఎగ్జామ్ టాపర్లను మంత్రులు రావెల కిశోర్‌బాబు, దేవినేని ఉమామ హేశ్వరరావు సన్మానిం చారు. సమన్వయకర్తగా విజయవాడకు చెందిన ఐఏఎస్ ఐఏఎస్ కె.హెప్సీబా వ్యవహరి ంచారు. రాష్ట్ర హౌసింగ్‌బోర్డు చైర్మన్ వర్ల రామయ్య, కె.విజయ్‌కుమార్, పలువురు విద్యార్థులు, దళిత, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అసైన్డ్ సాగుదారులకు కౌలు చెల్లింపు

**రాజధాని ప్రతినిధి-తుళ్ళూరు:** రాజధాని ప్రాంతంలో అసైన్డ్ సాగుదారులకు కౌలుచెల్లింపు ప్రక్రియకు ప్రభుత్వం ఎట్టకేలకు శ్రీకారం చుట్టింది. వారసత్వంగా అసైన్డ్ భూములను సాగుచేసుకుంటున్న వారికి రెండో ఏడాది కౌలు పరిహారం చెల్లిస్తోంది. రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల్లో సుమారు రెండు వేల ఎకరాలు అసైన్డ్ భూములున్నట్లు సమాచారం. వీటిలో అత్యధికంగా క్రయవిక్రయాలు జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. అసైన్డ్ ల్యాండ్ యాక్ట్ ప్రకారం అసైన్డ్ భూముల క్రయవిక్రయాలు చెల్లవన్న కారణంతో ప్రభుత్వం అసైన్డ్ భూములకు ఇప్పటి వరకు కౌలు పరిహారం అందించలేదు. అసైన్డ్ కొనుగోలు దారులకు ప్యాకేజి మినహా కౌలు పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం నిరాకరించింది. కేవలం వారసత్వంగా సాగు చేసుకుంటున్న వారికి మాత్రమే కౌలు పరిహారం చెల్లింపుకు చర్యలు తీసుకుంది. ఇందుకు అనుగుణంగా గత వారం నుంచి అసైన్డ్ వారసులకు కౌలు చెల్లిస్తోంది. అసైన్డ్ వారసులకు కౌలు పరిహారం చెల్లింపుతో పాటు అసైన్డ్ భూముల కొనుగోలు దారుల నుంచి 9.18 ఫారం ద్వారా ప్లాట్ల కేటాయింపుకు ధరఖాస్తులను స్వీకరిస్తోంది. కొద్ది రోజుల్లో ప్లాట్లకేటాయింపుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఆర్‌డీఏ అధికారులు చెబుతున్నారు.

## సెప్టెంబర్ 14 నుండి 16 వరకూ బ్రిక్స్ దేశాల సదస్సు

**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** విశాఖ సాగరతీరంలో మరో అంతర్జాతీయ స్థాయి సదస్సుకు ఆతిధ్యమివ్వనుంది. భారత దేశం సహా బ్రెజిల్, రష్యా, చైనా, దక్షిణాఫ్రికా 5 దేశాలు గల బ్రిక్స్ సదస్సు సెప్టెంబర్ 14,16 తేదీల్లో పట్టణీకరణపై జరగనుందని రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎస్‌పీ టక్కర్ వెల్లడించారు. కలెక్టరేట్ కార్యాలయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శులు బి.ఆనంద్, అశోక్, ఎ. దిమ్రిలతో కలిసి స్టీరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటికే విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు, ఐఎఫ్ఆర్ వంటి వేడుకలకు కేంద్రమైన విశాఖలో బ్రిక్స్ జరగనుంది. పెట్టుబడుల, పట్టణీకరణపై ఇతర దేశాలు అనుసరిస్తున్న విధానాల గురించి తెలుసుకోవడంతోపాటు కొత్త పట్టణాలనిర్మాణంపై సదస్సులో చర్చ జరగనుందని సీఎస్ అన్నారు. పట్టణీకరణ కీలకాంశాలకు బాధ్యతాయుత సమిష్టతత్వంతో కూడిన పరిష్కారాలను కనుగొనే దాశగా ఈ సదస్సులో చర్చిస్తారని కేంద్ర, పట్టణాభివృద్ధిశాఖ సంయుక్తకార్యదర్శి బి.ఆనంద్ చెప్పారు. పట్టణాల్లో మౌలిక సదుపాయల కల్పన, గృహనిర్మాణం, జీవనోపాధులు వంటి అంశాలను చర్చిస్తామన్నారు. చివరి రోజున పట్టణీకరణపై విశాఖ డిక్లరేషన్ చేస్తుందన్నారు. అలాగే అక్టోబర్ 15,16 తేదీల్లో గోవాలో జరిగే బ్రిక్స్ దేశాల మంత్రుల స్థాయి సదస్సుకు ఇక్కడ డిక్లెరేషన్ కీలకమన్నారు. విశాఖతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పట్టణీకరణపై జరుగుతున్న అభివృద్ధిని చూపేందుకు ఇదో అవకాశం అన్నారు. ముఖ్యంగా సుస్థిరమైన, ఉత్పత్తిదాయక పట్టణ ఆర్థిక వ్యవస్థలను రూపొందించడంపై, పట్టణాల్లో నివసించేవారికి జీవనోపాధి మార్గాలు కల్పించడంపై ఈ సదస్సులో చర్చిస్తామన్నారు. మూడురోజుల్లో ఆరుస్టెషన్‌లు జరుగుతాయని, ప్రపంచస్థాయిలో ఆంధ్రప్రదేశ్‌ను చూపించేందుకు ఇది మంచి వేదిక అని తెలిపారు. 400 మంది ప్రతినిధులు పాల్గొనే ఈ సదస్సులో పట్టణాభివృద్ధిపై జైకా, ఏడీబీ, జర్మనీ బ్యాంక్, కె.ఎఫ్.డబ్ల్యు వంటి సంస్థలు ఇందులో పాల్గొంటాయన్నారు. మరో సంయుక్తకార్యదర్శి అశోక్ ఎదిమ్రిద్ మాట్లాడుతూ బ్రిక్‌లో సభ్యదేశాలన్నీ ప్రపంచంలో ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థలు కలిగినవే అని, ఈ దేశాలు ప్రపంచంలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. స్మార్ట్‌సిటీ నిర్మాణం, గృహవసతి కల్పించడం, అల్పాదాయ వర్గాలకు నైపుణ్యాలు పెంచడంతోపాటు ఇతర అంశాలపై చర్చిస్తామన్నారు.

## ఆగస్టులో ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లు

- పాత విధానంలోనే గ్రూప్స్ పోస్టుల భర్తీ
- ఏపీపీఎస్సీ చైర్మన్ ప్రొ. ఉదయభాస్కర్



**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఏపీపీఎస్సీ ద్వారా 4 వేల పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో ఆగస్టులో వరుసగా నోటిఫికేషన్లు జారీ చేయడానికి ఆసంస్థ ఏర్పాట్లు చేసింది. ఆగస్టు మొదటి వారంలో తొలి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఏపీపీఎస్సీ చైర్మన్ ప్రొఫెసర్ ఉదయభాస్కర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ అనేక అంశాలు వివరించారు. 'ఏపీపీఎస్సీలోని గ్రూప్ 1,2,3లోని పోస్టులను ఆయా కేటగిరీల్లోనే పాత విధానంలోనే భర్తీ చేస్తామని ఏపీపీఎస్సీ చైర్మన్ఉదయభాస్కర్ తెలిపారు. మేరకు ప్రభు త్వానికి లేఖ రాశామన్నారు. ఇప్పటికే శాఖ ల వారీ రోస్టర్, జోనల్ కేటగిరీల వారీ పోస్టుల వివ రాలు రప్పించామని పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీలోని రూల్ 6 ను ఇప్పటివరకు అనుసరించామన్నారు. ఈ రూల్ ప్రకారం కేరీ ఫార్వర్డ్ (మిగిలిపోయిన సీట్లు తదుపరి నోటిఫికేషన్లోకి మళ్లింపు) చేయాలని చెబుతోంది. ఇప్పటివరకు అదే విధంగా చేశారు. రూల్ 7 అందుకు భిన్నంగా లెఫ్ట్ ఓవర్ మెరిట్ విధానంలో భర్తీ చేయాలని చెబుతోంది. తదుపరి ఖాళీలను మెరిట్ జాబితాలోని తదుపరి స్థానాల్లో ఉన్న వారితో భర్తీచేయాలని సూచిస్తోంది. ఇవి రెండూ భిన్నంగా ఉన్నాయి. రూల్7ను రద్దుచేయాలని ప్రభుత్వానికి లేఖ రాశామని ఇక నుంచి రూల్6 ప్రకారమే పోస్టుల భర్తీ ఉంటుందని ఆయన తెలిపారు. 2003 గ్రూప్1 పోస్టులకు రూల్ 7ను పాటించాలని సుప్రీం కోర్టు ఇచ్చినందున ఆ ప్రకారం ఇటీవల 69 పోస్టులకు అభ్య ర్థుల జాబితా ప్రకటించా మన్నారు. గతంలో పోస్టులు పొందిన వారినే మళ్లీ ఎంపిక చేశారన్న విమర్శలపై ఆయన స్పందిస్తూ గతంలో రూల్ 6 ప్రకారం ఎంపికలు జరిగయని, ఇప్పుడు రూల్ 7 నిబంధనల ప్రకారం ఆయా పోస్టులకు మెరిట్‌లో ఉండి మున్సిపల్ కమిషనర్ పోస్టు లను కోరుకున్న వారికి ఆ పోస్టుల సంఖ్య తక్కువగా ఉన్నందున ఎంపీడీ ఓలుగా పోస్టింగ్‌లు ఇచ్చామన్నారు. ఆ తరువాత కొన్ని మున్సిపల్ కమిషనర్ పోస్టులు కొత్తగా నందున వాటికి మెరిట్‌లో ఉన్న వారినే ఎంపిక చేశామన్నారు

## క్లాసిఫైడ్స్

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.
దాదా : 9441754056, రాయపూడి
వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.
ఎస్‌కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు
ఎన్. రామోహనరావు : 8801933160, మందడం.

దాదా మెడికల్ ఫాన్సీ స్టోర్స్
& జిరాక్స్ తీయబడును
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
కౌసర్ : 9989035143, రాయపూడి.

ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్
సరసమైన ధరలకు అన్ని కంపెనీల బియ్యం
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా .
షేక్ జానీ, సెల్ : 9948450791

వివాహ బంధం
అన్ని కులముల, మతముల వారికి పెళ్ళి సంభంధములు చూడబడును.
షేఖ్ జానీ : 9985394613
అయ్యప్పనగర్, విజయవాడ.

REALESTATE
అనంతవరం గ్రామంలో పూలింగ్‌లో లేనిది, దారి, నీటివసతికల 5 నుంచి 10 ఎకరముల పొలము కావలెను. సంప్రదించండి 9440662699

కంచికచర్ల,దొనబండ ఏరియాలలో 25 ఎకరముల పొలం కావలెను. ఫోన్ : 9676844442

రేమండ్ టైలర్స్
మెయిన్ బజారు, తుళ్ళూరు

చంద్రిక ట్రేడర్స్
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, సానిటరి వేర్ హోల్‌సేల్ అండ్ రిటేల్
రాయపూడి, తుళ్ళూరు మం. గుంటూరు జిల్లా.
ఫోన్ : 9908073516

కె.జి.ఎన్ కార్ ట్రావెల్స్
24 గంటలు కార్లు సప్లయ్ చేయబడును
ఫోన్ : 97040748420

సన్నిధి వెంకట పున్నారావు ,ఎల్ఐసి ఏజెంట్
కేరాఫ్ వైభవ్ డ్రస్సెస్
బ్యాంక్ రోడ్డు, తుళ్ళూరు
సెల్ నెం. 9848407935

## స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం

# నాడీ జ్యోతిష్యం

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell : 90324 50197

### 12 రాశుల ఫలితాలు జూలై 31- ఆగస్టు 6

**మేషరాశి :** 07 నుండి 13 సం॥రాల వయస్సు వారికి ఆర్థిక పరిస్థితులు విద్యా, వివేకం, దైవభక్తి వృత్తి, ఉద్యోగాలు యందు ప్రతి విషయంలో ఆటంకాలు కలుగుతాయి. కేవలం అదృష్టం యోగంతో ఆధారపడి ఉంటుంది. కుటుంబ సమస్యలపై ఆధారపడి జీవితం ముందుకు వెళ్ళితుంది. బాధ్యతలు బరువులు ఎక్కువ అనేక అనుభవాలు సంతానం విషయంలో చికాకులు ఉంటాయి.

**వృషభరాశి :** 14 నుండి20 సం॥ల వయస్సు వారికి కుటుంబం కోసం జీవనపోరాటం భార్య, భర్త, స్త్రీ, పురుషులు గొడ్డువెల కష్టపడుదురు. స్త్రీలపై అధిక భారం ఉంటుంది. ఆర్థిక సమస్యలు తల్లి,తండ్రి సర్వ సుఖములులకు పొందుటకు ఆటంకాలతో కష్టపడవలసి ఉంటుంది. విద్యా జ్ఞానం అభివృద్ధికి కూడా చాలా కష్టపడవలసి ఉంటుంది. దైవభక్తి క్రియల వల్ల అన్ని సమకూరుతాయి.

**మిధునరాశి :** 21 నుంచి 26సం॥ల వయస్సు వారికి మాట ముందు ధైర్యసాహసాలు కనిపిస్తాయి. తల్లి, తండ్రి, వృత్తి ఉద్యోగం, వ్యాపారాలు యందు ఆటంకాలు ఎక్కువ కనిపించుట ఇవ్వవలసినవి. రావలసినవి జీవితం అందరి చేతిలో ఇరుకున్నట్లు కనిపించుట ప్రతి విషయం సర్వసుఖములందు భయాందోళనలు వ్యక్తం అవుతుంది. కావలసింత ధనం లభించును.

**కర్కాటక రాశి:** 27 నుండి 32 సం॥ల వయస్సు వారికి పబ్లిక్ రిలేషన్ ఎక్కువ ఒత్తిడి ఉంటుంది. ఆర్థిక పరిస్థితులు ప్రతి విషయంలో జీవితంలో ఎటువెళ్ళితున్నమో తెలియని ఆగమ్యగోచర్యం వ్యక్తం అవుతుంది. అన్నీ ఉన్నవి ఏమిలేవు ఏ విషయం అర్థం చేసుకోవటానికిఅనేక టెంక్షన్స్ కన్పించుట భార్య ,సంతానం అదృష్టం అనుకొనుట. కావలసినంత వరకు ధనం లభించును.

**సింహరాశి:** 33 నుండి 39 సం॥లవయస్సు వారికి శారీరక మానసిక బలహీనం బందుమిత్ర సోదర,సోదరీమణలు, పబ్లిక్ రిలేషన్ అందరికి(ని) ధనం అవసరం తీర్చుట అన్న ఉన్న అనుభవించలేని పరిస్థితి సంతానం విషయంలో చికాకులు ప్రేమ, వివాహ శుభకార్యాలకు అవకాశం అంతర్గత: అనారోగ్యం ఉండవచ్చు. తగు జాగ్రత్తలు తీసుకోవటందు, మిత్రుల సోదరుల అన్ని వ్యతిరేకతలు ఉంటాయి.

**కన్యరాశి:** 40 నుండి 45సం॥ల వయస్సు వారికి అనేక అనుభవాలతో జీవన పోరాటం చేయుట ప్రతివిషయంలో పోయింది. దక్కించుకోవుటకు ప్రయత్నంలో పబ్లిక్ రిలేషన్ పొందుతారు. భార్య సంతానం యోగం అదృష్టవంతులుగా జీవించును. సంతానం విషయంలో ఆందోళన వ్యక్తం అవుతుంది. ప్రేమ, వివాహాది శుభాకార్యములు జరుగవచ్చు ధనం బలహీనం.

**తులారాశి :** 46 నుండి 52 సం॥ల వయస్సు వారికి వివాహాది శుభకార్యములు అనుకోకుండాగా జరుగుట. కుదురుట స్త్రీ వల్ల లాభం సదా ఎల్లవేళల లాభములు పొందుతారు. పబ్లిక్ రిలేషన్ ఎక్కువ వృత్తి ఉద్యోగములందు అభివృద్ధి అన్ని బాగున్నాయి. కాని ఆర్థిక, సంతానం, ఆస్తిలు విషయంలో అన్నదమ్ములు బందుమిత్రులు విషయంలో ఆలోచనలు చేస్తారు.

**వృశ్చికరాశి :** 53 నుండి 59 సం॥ల వయస్సు వారికి చేయు ప్రతి విషయంలో జీవనగమనంలో అనేక మానసిక టెంక్షన్స్ వెంటాడుట వృత్తి ఉద్యోగములందు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. కొన్ని సందర్భంలో స్త్రీల ప్రయోయంతో సర్దుబాటు అవుతుంది. వారి అండదండవల్ల అంతర్గత:లో వ్యక్త పరుస్తు అభివృద్ధి ఉంటుంది. సంతాన విషయం చికాకులు ప్రేమ, వివాహాది శుభాలు.

**ధనస్సురాశి :** 60 నుండి 65 సం॥ ల వయస్సు వారికి వివాహాది కార్యాలు పబ్లిక్ రిలేషన్ వృత్తి, ఉద్యోగలందు అభివృద్ధి స్త్రీల వల్ల లాభాలు ప్రతి విషయం అడిగి మంచిది. అన్నపుడే ధనం ఖర్చు చేసి ఉచ్ఛస్థితిని ప్రకటించు కొంటారు. తాత, తండ్రి, వంశపారపర్యలక్షణాలు అండదండలు వ్యక్తం అవుతాయి.

**మకరరాశి :** 60 నుండి 72 సం॥ ల వయస్సు వారికి నోటి మాటతో ప్రతి విషయంలో డైరెక్టరుగా ప్రవర్తించి ప్రతికార్యము సాధించుట దినదినాభివృద్ధి పొందుతారు. సంతానం విషయం, వివాహాది శుభకార్యములు నెరవేరుట భార్య, భర్త యోగా అదృష్టం వల్ల సర్వ సుఖాలు అనుభవించుట ఎంత చూసిన చేసిన చివరకు సన్యాసంలో రాజు/రాణి యోగం కన్పించును.

**కుంభరాశి:** 73 నుండి 78 సం॥ ల వయస్సువారికి తల్లి, తండ్రి, పెద్దల ఆశీర్వాదవచనంలతో సర్వసుఖ ప్రాప్తి లభించును. వారి అండదండలు భార్య,భర్త, స్త్రీ, పురుషులకు శ్రమకు దగ్గ ఫలితం కన్పించును. సన్యాస యోగంతో రాజయోగం అనుభవించుట. అంతర్గత: నోటి మాటతో చలామణి చేస్తారు. మిశ్రమం యోగంతో సంతృప్తి చెందుతారు. దినదినాభివృద్ధి ఉండును.

**మీనరాశి :** 0 నుండి 6 సం॥ ల వయస్సు వారికి అవమాన భంగములు సంతాన విషయంలో సంతృప్తి పొందుతారు. వివాహాది శుభకార్యములు నెరవేరును. తద్వారా సర్వ సుఖ సంతాన ప్రాప్తి ఆనందం జీవితం పొందుతారు. స్త్రీల వల్ల లాభాలు యోగం అదృష్టం వృత్తి ఉద్యోగాలు ప్రతి విషయంలో అభివృద్ధి కనిపించును. ఆనంద జీవితం కలుగును.

## ఎ.పి.ఎన్.జి.ఓ అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్**

**రాజధాని ప్రతినిధి, (విజయవాడ) :** ఎపిఎన్‌జిఓ అసోసియేషన్ నగరశాఖ కార్యవర్గ సభ్యులు ఎన్నికకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎ.పి.ఎన్.జి.ఓ అసోసియేషన్ శాఖలలో అత్యంత కీలకమైన విజయవాడ నగర శాఖకు చెందిన గత కార్యావర్గ కాలపరిమితి పూర్తయిన దృష్ట్యా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవలసిన అవసరం ఉందన్నారు. నూతన కార్యవర్గ ఎన్నికకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ ను విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల అధికారిగా వెస్ట్ కృష్ణా కార్యదర్శి ఎం.డి ఇక్బాల్ , సహాయ ఎన్నికల అధికారిగా ఆర్.హెచ్ ప్రకాష్ , ఎన్నికల పరిశీలకులుగా జి.రత్నంబాబు వ్యవహరిస్తారని విద్యాసాగర్ తెలిపారు.

## రెండేళ్లలో ఏపీలో 879 పాఠశాలలు మూత

**మేకపాటి ప్రశ్నకు కేంద్రం సమాధానం**

**న్యూఢిల్లీ :** ఏపీలో గడిచిన రెండేళ్లలో 879 పాఠశాలలు మూత పడ్డాయని తెలిపింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత మేకపాటి రాజమోహన్‌రెడ్డి లోక్‌సభలో అడిగిన రాతపూర్వక ప్రశ్నకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి ఉపేంద్ర కుశవాహ సమాధాన మిచ్చారు. ఈ గణాంకాలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అందించాయని, ప్రవేశాల నమోదు ఆధారంగా పాఠశాలల హేతుబద్ధీకరణ వల్ల ఇవి మూతపడ్డాయని వివరించారు. అయితే ఈ పరిణామం వల్ల విద్యార్థులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా రాష్ట్రాలు చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు.

## 'అందరికీ విద్యుత్' కు ప్రపంచ బ్యాంకు రుణం

**రూ.3,500 కోట్లు అందించేందుకు సుముఖత**

**రాజధాని ప్రతినిధి, (అమరావతి) :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'అందరికీ విద్యుత్' పథకం కింద ఎంపికైన ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ బ్యాంకు రూ.3,500 కోట్లు రుణ సహాయంగా అందించేందుకు సుముఖత వ్యక్తం చేసింది. దీంతో విద్యుత్తు మౌలిక వసతుల కల్పనకు ప్రాజెక్టు సమగ్ర నివేదిక (డీపీఆర్) రూపకల్పనతో పాటు టెండర్ల ప్రక్రియ చేపట్టేందుకు ఏపీ ట్రాన్స్‌కో, డిస్కంలు సన్నద్ధమవుతున్నాయి. అందరికీ విద్యుత్ పథకం కోసం ఏపీతో పాటు ఢిల్లీ, రాజస్థాన్‌లను కేంద్రం ఎంపిక చేసింది. అన్ని గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించడంతో పాటు అన్ని కేటగిరీల కనెక్షన్లకు నిరంతర విద్యుత్తు సరఫరా చేయాలన్నది ఈ పథకం లక్ష్యం. ఇందుకు కేంద్రం సహకారం అందించేందుకు సమ్మతించింది. సదరన్ డిస్కంకు రూ.2 వేల కోట్లు, ఈస్టర్న్ డిస్కంకు రూ.వెయ్యి కోట్లు, ఏపీ ట్రాన్స్‌కోకు రూ.500 కోట్ల రుణాన్ని అందించాలని నిర్ణయించింది. కాగా, ఈ నిధులతో రాష్ట్రంలో కొత్తగా పదిహేను 132/33 సబ్‌స్టేషన్లు నిర్మించాలని ట్రాన్స్‌కో నిర్ణయించింది. వచ్చే వారం టెండర్ల ప్రక్రియ చేపట్టనుంది.

# ఆరోగ్యం

# ఏది తినడానికి శరీరం పుట్టింది?



డాక్టర్. మంతెన సత్యన్నారాయణ

పాలు ముందు పుట్టాయా? పాలు తాగే పిల్లవాడు ముందు పుట్టాడా? అని ఎవరైనా అడిగితే అందరూ చెప్పే సమాధానం ఒక్కటే.అదే, ముందు తల్లిస్తనాల్లో పాలు తయారైనా తరువాతే, వాటిని తాగే పిల్లవాడు పుడతాడని. అలాగే, ప్రకృతి మాత తను ముందు ఆహారాన్ని తయారు చేసి తరువాత ఆ ఆహారాన్ని తినే జీవులను పుట్టించింది. అంటే మనం పుట్టక ముందే మనం తినబోయే ఆహారం ముందు పుట్టి, మన కొరకు ఎదురు చూస్తూ ఉన్నదన్నమాట. మనం పుట్టిన తరువాత ఆ హారమేదో తెల్సుకుని దాన్ని తినాలి. దాన్ని తెల్సుకోవడానికి తెలివితేటలు, "అన్నట్లుగా ఆ జీవులు శరీర ధర్మాన్నికి అను కూలంగా, శరీరం కోరిన విధంగా వాటికి నియమింపబడిన ఆహారాన్నే తినడం చేత, ఆ జీవుల శరీరం ఆ ఆహారం ద్వారా రక్షించబడి, ఆరోగ్యమనే ఫలాన్ని ఆయుష్షున్నంత వరకు అందుకుంటున్నాయి. ఒక జీవి ఆహారం తినడం ప్రారంభించిన దగ్గర్నుండీ తుది శ్వాస విడిచేంత వరకు ఆ ఆహారాన్ని తింటూ ఉంటుంది. అందుచేతనే వాటికి ఆరోగ్య వంతమైన శరీరం, సుఖమయమైన జీవితం, సులువైన చావు ఈ మూడు లభిస్తున్నాయి. మానవులు విషయంలో ఒక్క రుషులకే ఇదిసాధ్యపడుతుంది. మనం కూడా ఆ జీవుల సూర్యకిరణాల సమక్షంలో ప్రతిరోజూ వండబతుదన్నది. (సూర్య కిరణాల సమక్షంలో ఆహారం పక్వదశకు చేర్చబడుతున్నది). ఏ స్థిదిలో ఉంటే శరీరం జీర్ణం చేయగలదో ఆ స్థితికి ఆహారం రూపాంతరం చెంది అప్పుడు మనకు అందుబాటులోకి వస్తున్నది. నారు పోసిన వాడు నీరు పొయ్యడా అన్నట్లుగా మనకు కావలసినదంతా ఆ ఆహారములో రెడీగా ఉంది. ఆ రెడీమేడ్ ఫుడ్‌ని, ఈ అమృత హస్తాలతో తినడానికి మనం పుడితే, ఈ చేతులు ఆ అదృష్టానికి నోచుకోవడం లేదు. మనిషి ఎప్పుడు నిప్పు కనుక్కొన్నాడు, వంట కనుక్కొన్నాడో అప్పటి నుండే ముప్పు

చదువు సంధ్యలు అవసరం లేదు. మానవుడు తప్ప మిగతా జీవులన్నీ అజ్ఞానజీవులు అవన్నీ వాటి ఆహారంఏదో అది ఎక్కడ దొరు కుంతుందో తెల్సుకుని, వెతుక్కుని మరీ దాన్నే తింటూ ఉంటాయి. ఉదా॥ పులి, మాంసాన్ని తినేటట్లు పుట్టడం జరిగింది. ఏ దేశంలోనున్నా పులి మాంసం తప్ప మరోపదార్థం ముట్టదు. ఆవు గడ్డి తినాలి. ఒకవేళ ఆ గడ్డి దొరక్కపోతే చావనైనచస్తుంది. గానీ నాకు మాంసం కావాలి అనదు. పెట్టినా తినదు. ఒక జాతి జంతువులు ఏ ఖండంలో ఉన్నా ఒకే రకమైన ఆహారాన్ని నియమబద్ధముగాతింటాయి ."ధర్మాన్ని రక్షిం చండి, ఆ ధర్మమే మిమ్మల్ని రక్షిస్తుంది వలె, మన కొరకు నియమింపబడిన ప్రకృతిసిద్ధమైన ఆహారాన్ని తినడం ప్రారంభిస్తే , ఈ ప్రకృతిలో ఈ రోజుల్లో ఈ కలియుగంలో కూడా పరిపూర్ణారోగ్యాన్ని, పూర్తి ఆయుష్షును పొందవచ్చు. మిగతా జీవులవలె మనిషికూడా ఒకానొకప్పుడు ఈప్రకృతి సిద్ధమైన ఆహారాన్ని తిని తన శరీర అవసరాలను పూర్తిగా తీర్చుకోగలిగాడు. ఈ ప్రకృతికి,, ఈ ప్రకృతి సిద్ధమైన ఆహారానికి మధ్య ఉన్న సంబంధానికి ఆహారం వంతెన లాంటిది. ప్రకృతిలో లభించినదాన్ని లభించినట్లుగా తింటే శరీరానికి, ప్రకృతికి మంచి బంధం ఏర్పడుతుంది. ఈ ప్రకృతి ఆహారం మొదలైంది. ఆ రోజు నుండీ ఈ శరీరం కోరుకునే ఆహారం దానికి అందవలసినది పోయి, నాలుక కోరినది శరీరానికి అందుచున్నది. ఈ ప్రకృతిలో అన్నం, కూరలు, పలావులు, పచ్చళ్ళు మొ॥నవి చెట్ల నుండి గనుక కాస్తే ఈ శరీరానికి అవి బాగా సరిపడి చక్కని ఆరోగ్యం లభించి ఉండేది. ఈ ప్రకృతి సిద్ధమైన శరీరానికి మనిషి తెలివితేటలలోతో తయారైన ఆ వికృతి ఆహారం గిట్టక సమస్యలు ప్రారంభం అవుతున్నాయి. మనిషి తయారు చేసిన వంటలను, మనిషి తయారు చేసిన మరమనుషులకు (రోబోట్) పెడితే సరిపడవచ్చేమో గానీ, పంచభుతాలతో తయారయిన ఈ శరీరానికి మాత్రం పంచభుతాలతో తయారైన ప్రకృతి సిద్ధమైన ఆహారము మాత్రమే సరైన ఇంధనము.

## ఆగస్టు 7న సాహస యువత కోసం ట్రెక్కింగ్

**రాజధానిప్రతినిధి, విజయవాడ :** సాహస యువతకోసం అఖిలభారత యువజన హాస్టళ్ల ఆధ్వర్యంలో (వైహెచ్ఏఐ) ఆగస్టు 7న ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. కొండపల్లి అడవుల్లోని కొండపై దీనికి ఏర్పాట్లు చేస్తున్నామని వైహెచ్ఏఐ కార్యదర్శి విష్ణువర్ధన్ తెలిపారు. దీంతో అందమైన అటవీ పరిసరాలను అత్యంత ఎత్తునుంచి పరిశీలించే అవకాశం కలుగుతుందని, యువత దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఔత్సాహిక యువతరం దీనిలో పాల్గోవచ్చున్నారు. ఆదివారం ఉదయం 5 గంటలకు పోలీస్ కంట్రోల్ రూం నుంచి దీన్ని ప్రారంభిస్తామన్నారు. టీ షర్టులు, జీనుఫాంట్లు సౌకర్యంగా ఉంటాయని, రైన్‌కోట్‌లు తప్పనిసరని పాల్గొనే వారికి తెలిపారు. స్పోర్ట్ షూలు, లేదా ట్రెక్కింగ్ షూలు ఎవరికి వారే తెచ్చుకోవాలన్నారు. రవాణా ఖర్చులను పాల్గొనేవారే భరించాలనీ, ఆహారం, స్నాక్స్ 3 లీటర్ల నీళ్లు తెచ్చుకోవాలని విష్ణువర్ధన్ తెలిపారు. మాదకద్రవ్యాలు, మద్యం, సిగరెట్లు నిషేధించామన్నారు. దీనిలో పాల్గొనేవారు వ్యక్తిగత జీవితభీమా కలిగి ఉంటే మంచిదని, తిరిగి ఇవ్వబడని రూ.250 లను రిజిస్ట్రేషన్ ఫీజుగా చెల్లించడానికి ఆగస్టు 5 ఆఖరు తేదీగా ప్రకటించారు. ఒకేమాదిరి జీవన విధానంతో విసుగెత్తిన నగరవాసులు విభిన్న శైలిలో సాహసాలు నిర్వహిం చేందుకు ఈ కార్యక్రమాలను రూపొం దించామని విష్ణువర్ధన్ వెల్లడించారు.



## రేషన్ డీలర్ల కమీషన్ రూ.20 నుంచి రూ.70కి పెంపు

**రాజధాని ప్రతినిధి విజయవాడ :** రేషన్ డీలర్ల కమీషన్‌ను రూ.20 నుంచి రూ.70కి పెంచామని ముఖ్యమంత్రి తెలిపారు. దీనివల్ల ప్రభుత్వంపై రూ.77 కోట్ల అదనపు భారం పడుతుందన్నారు. ఇంతే మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం ఈక్విటీగా ఇస్తుందని, వినియోగ దారులు ఆధార్ కార్డ్ ఆధారంగా రాష్ట్రంలోని ఏ రేషన్ షాపునుంచైనా సరుకులు తీసుకునే విధానాన్ని అమలుచేస్తామని, రేషన్ షాపుల వద్ద జనం క్యూలైన్లో నిలబడకుండా వారికి విడతలవారీగా సరుకులు ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నామని, ఎవరైనా ఒక నెల రేషన్ తీసుకోకపోతే తర్వాత నెలలో దాన్ని తీసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. మూడు నెలల రేషన్‌ను ఒకేసారి తీసుకునే ఏర్పాటుచేస్తాం.

## లారీల జోరు - జనం భేజారు

**రాజధాని ప్రతినిధి - తుళ్ళూరు :** రాజధాని ప్రాంతంలో లారీల జోరుతో జనం భేజారెత్తుతున్నారు. మితిమీరిన వేగంతో రాకపోకలు సాగిస్తున్న ఇసుక లారీలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. తుళ్ళూరు మండలంలో అబ్బరాజుపాలెం, లింగాయపాలెం, వెంకటపాలెం ఇసుక రేవులనుంచి పెద్ద ఎత్తున ఇసుకను లారీలలో జిల్లాలోని పలు ప్రాంతాలకు తరలిస్తున్నారు. రాజధాని నిర్మాణ నేపథ్యంలో గుంటూరు నగరంతోపాటు పలు ప్రాంతాలలో భవన నిర్మాణాలు నానాటికి పెరుగుతుండడంతో ఇసుక తరలింపు ప్రక్రియ వేగం పుంజుకుంది. మరో వైపు పుష్కరాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణం చేపట్టడం, తాత్కాలిక సచివాలయ నిర్మాణంలో ఇసుక వినియోగం పెరిగిన దృష్ట్యాపెద్ద పెద్ద ఎత్తున లారీలలో ఇసుకను తరలిస్తున్నారు. రాజధాని కార్యకలాపాలు రోజురోజుకి పెరుగుతున్న నేపథ్యంలో వాహనాల రాకపోకలతో రోడ్లపై రద్దీ ఎక్కువైంది. ఈ నేపథ్యంలో ఇసుక లారీలు మితిమీరిన వేగంతో రోడ్లపై రాకపోకలు సాగిస్తుండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గురువారం తుళ్ళూరు జడ్‌పి హైస్కూల్ సమీపంలో ఆర్అండ్‌బి రోడ్డుపై వేగంగా వస్తూ ఇసుక లారీ పక్కనే ఉన్న గోతిలో దిగబడిపోయింది. ఇలాంటి ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయని ప్రజలు వాపోతున్నారు. లారీల వేగంతో రోడ్డుపైన నడవాలంటేనే భయమేస్తోందని, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి లారీల మితిమీరిన వేగాన్ని నియంత్రించాలని కోరుతున్నారు.



తుళ్ళూరులో రోడ్డుపక్క గోతిలో దిగబడిన లారీ

## ప్లాట్ల కేటాయింపుకు కసరత్తు

**రాజధాని ప్రతినిధి,తుళ్ళూరు :** రాజధాని ప్రాంతంలో భూములిచ్చిన రైతులకు ప్లాట్ల కేటాయింపు ప్రక్రియ కొనసాగుతోంది.ఇటీవల తుళ్లూరు మండలం నేలపాడులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లాటరీ విధానంలో రైతులకు రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించారు.మరో 6 గ్రామాల రైతులకు ప్లాట్ల కేటాయింపుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. బోరుపాలెం,అనంతవరం,పిచ్చికలపాలెం,నెక్కల్లు,శాఖ మూరు,అబ్బరాజుపాలెం గ్రామాల రైతులకు ప్లాట్ల పంపిణీకి అవసరమైన నోటిఫికేషక్ జారీచేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈగ్రామాల్లో ప్రభుత్వం ఇప్పటికే భూములిచ్చిన రైతుల నుంచి నివాస,వాణిజ్య ప్లాట్ల కేటాయింపుకు సంబందించి 9,18 ఫారం ద్వారా అంగీకారపత్రాలను తీసుకుంది.రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరించేందుకు నెలరోజుల గడువు అనంతరం వారికి లాటరీ పద్ధతిలో ప్లాట్ల కేటాయింపుకు చర్యలు తీసుకోనున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. కాగా వివాదాలు లేని పట్టాభూములకు చెందిన రైతులతో పాటు అసైన్డ్‌భూముల సాగుదారులకు కూడ ప్లాట్ల కేటాయింపుకు అధికారులు చర్యలు చేపట్టారు వారినుంచి కూడ అధికారులు 9.18 ఫారాలను స్వీకరిస్తున్నారు.

## నారాయణ హాస్టల్‌లో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**కాకినాడ :** కాకినాడ శశికాంత్‌నగర్‌లోని నారాయణ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని గెడ్డం భారతి (17) తెల్లవారుజామున హాస్టల్ రీడింగ్ రూమ్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. రాజోలు మండలం చింతపల్లి గ్రామానికి చెందిన భారతి తల్లి గడ్డం రత్నకుమారి దుబాయ్‌లో ఉండటంతో పెదనాన్న గడ్డం చంద్రశేఖర్ ఇంట్లో ఉంటూ చదువుకునేది. కాగా ఇటీవలే నారాయణ హాస్టల్‌లో చేరిందని, ఒంటరి తనం భరించలేక మృతి చెందేంత పిరికిది కాదని ఆయన స్పష్టం చేశారు. రెండు రోజుల క్రితమే ఇంటికి వచ్చి వెళ్లిందని ఈ ఘటనలో యాజమాన్యంపై అను మానాలు ఉన్నాయని మృతురాలి బంధువులు విమర్శిస్తున్నారు. మృతురాలి అత్త విజయ మాట్లాడుతూ తెల్లవారుజామున ఉరి వేసుకుంటే ఉదయం 10 గంటలకు కూడా సరైన వివరాలు తెలపకుండా ఆసుపత్రికి తరలించడంపై అనుమానాలు ఉన్నాయన్నారు. సీపీఐ నాయకుడు తోకల ప్రసాద్, ఎస్ఎఫ్ఐ నాయకుడు రాజు మాట్లాడుతూ ఈ ఘటనపై విచారణ చేపట్టి నారాయణ కాలేజీ ఇన్‌చార్జిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి హోంశాఖ నోటిఫికేషన్

సివిల్, సాయిధ రిజర్వు విభాగాల్లో జారీ చేసింది. సివిల్, సాయుధ విభాగాలు, జైళ్లశాఖలో ఈ పోస్టులను హోంశాఖ భర్తీ చేయనుంది. ఈ పోస్టులకు దరఖాస్తుచేసుకునే అభ్యర్థుల సౌలభ్యం కోసం recruitmant appolice.gov.in ను రాష్ట్రస్థాయి పోలీసు నియామక మండలి (ఎస్ఎల్‌పీఆర్‌బీ) ప్రారంభించింది. దరఖాస్తుల స్వీకరణ, హాల్‌టికెట్ల జారీ, సందేహాల నివృత్తి వంటి వన్నీ ఈ వెబ్‌సైట్ ద్వారానే జరుగుతాయి. అభ్యర్థుల ఎంపికకు సంబంధించి ఈ పర్యాయం తొలిసారిగా ప్రాథమిక (ప్రిలిమిరీ) పరీక్షలు నిర్వహిస్తారు. అనంతరం మెయిన్ పరీక్ష నిర్వహించి, అందులో ఉత్తీర్ణులైనవారిని ఎంపిక చేస్తారు. రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాలకు ఎంపికైనవారికి శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన వసతుల పూర్తిస్థాయిలో లేవు. అందువల్ల ఈ పోస్టులను భర్తీకి విడుదలైన ప్రకటన వివరాలు ఇలా ఉన్నాయి.

#### పోస్టుల వివరాలు

- **మొత్తం పోస్టులు :** 4,548
- **సివిల్ పోలీసు కానిస్టేబుల్ (పురుషులు, మహిళలు) :** 3.216
- **జైలు వార్డర్ (పురుషులు) :** 240
- **జైలు వార్డర్ (మహిళలు) :** 25

**ముఖ్య సమాచారం**

- **దరఖాస్తుల స్వీకరణ :** 03-08-2016 ఉదయం 0 గంటల నుంచి 14-09-2016 సాయంత్రం 5 గంటల వరకు.
- **ప్రాథమిక పరీక్షల నిర్వహణ తేదీ :** 16-10-2016 (ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు
- పరీక్ష తేదీకి సరిగ్గా 10 రోజుల ముందు నుంచే వెబ్‌సైట్ ద్వారా ప్రాథమిక పరీక్ష హాల్‌టికెట్లు పొందవచ్చు. అర్హతలు
- సివిల్, సాయుధ రిజర్వు కానిస్టేబుల్ ఉద్యోగాలకు 01-07-2016 నాటికి వయసు 18-22 సంవత్సరాల మధ్య ఉండాలి.

### ఉద్యోగావకాశాలు

(02-07-1994-01-07-1998 మధ్య పుట్టినవారై ఉండాలి)

- జైలు వార్డర్లు (పురుషులు,మహిళలు) ఉద్యోగాలకు 01-07-2016 నాటికి 18-30 సంవత్సరాల మధ్య వయసు ఉండాలి. (02-07-1986-01-07-1998 మధ్య పుట్టినవారై ఉండాలి)
- ఎస్సీ,ఎస్టీ, బీసీ అభ్యర్థులకు పైన పేర్కొన్న ఉద్యోగాలకు నిర్దేశించిన వయసు కంటే ఐదు సంవత్సరాల వయసు సడలింపు ఉంటుంది.

**విద్యార్హతలు**

- ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత (01-07-2016 నాటికి పూర్తిచేసి ఉండాలి)
- ఎస్సీ, ఎస్టీ, అభ్యర్థులైతే పదో తరగతి ఉత్తీర్ణులై, ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాససి ఉండాలి.
- రిజిస్ట్రేషన్ ఫీజు (ఓసీ,బీసీ అభ్యర్థులకు)
- ఎస్సీ, ఎస్టీ, అభ్యర్థులకు రూ.150.
- ఏపీ ఆన్‌లైన్/టీఎస్ ఆన్‌లైన్/ మీ సేవా కేంద్రాల్లో రుసుము చెల్లించవచ్చు.

**శారీరక దారుఢ్యం**

- సివిల్, ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేవారికి పురుషులైతే 167.6 సెంటీమీటర్లు ఎత్తు 86.3 సెంటీమీటర్లు ఛాతీ ఉండాలి. ఊపిరి పీల్చితే ఛాతీ ఐదు సెంటీమీటర్లు పెరగాలి.
- మహిళలు 152.5 సెంటీమీటర్లు ఎత్తు, 40 కిలోల కంటే తక్కువ కాకుండా బరువు ఉండాలి.
- జైలు వార్డరు పురుష అభ్యర్థులకైతే 164 సెంటీమీటర్ల కంటే తక్కువ కాకుండా ఎత్తు, 83 సెంటీమీటర్ల కంటే తక్కువ కాకుండా ఛాతీ ఉండాలి.
- మహిళా అభ్యర్థులకు 153 సెంటీమీటర్లకు తక్కువ కాకుండా ఎత్తు, 45.5 కిలోల కంటే తక్కువ కాకుండా బరువు ఉండాలి.
- అభ్యర్థులందరికీ ప్రాథమిక పరీక్ష 200 మార్కులకు ఉంటుంది. మూడు గంటలలోపు పరీక్ష రాయాలి.
- ఓసీ అభ్యర్థులైతే 40 శాతం, బీసీలు 30 శాతం, ఎస్సీ/ఎస్టీ, మాజీ సైనికులు అయితే 30శాతం మేర అర్హత మార్కులు సాధించాలి.
- ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఉంటాయి.
- ఈ మార్కులు వేటినీ తుది జాబితాలో కలపరు ఇతర అంశాలు
- ప్రాథమిక పరీక్ష, శారీరక దారుఢ్య పరీక్షల్లో అర్హత సాధించిన వారికి 200 మార్కులకు మెయిన్స్ (ప్రధాన పరీక్ష) ఉంటుంది. (సివిల్ కానిస్టేటుల్, మహిళా, పురుష జైలు వార్డర్ అభ్యర్థులు)
- ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు పోటీనడేవారికి 100 మార్కులకు పరీక్ష ఉంటుంది.

ఇంగ్లీష్, అర్థమెటిక్, జనరల్ సైన్స్, భారత, చరిత్ర, భారత సంస్కృతి, భారత జాతీయోద్యమం, భారత భౌగోళిక ప్రాధాన్యం కలిగిన వర్తమాన అంశాలు, రీజనింగ్ /మెంటల్ ఎబిలిటీ పరీక్ష - సివిల్ పోలీస్ విభాగంలో మహిళ అభ్యర్థులకు 33 1/3 శాతం, ఏఆర్ విభాగంలో 20 శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఆయా పోస్టులకు సరిపడా మహిళలు రాకపోతే పురుష అభ్యర్థులతో వాటిని భర్తీ చేస్తారు. - ఐదు కిలోమీటర్ల పరుగు పందెం పూర్తిగా రద్దు చేశారు. గతంలో ఐదు విభాగాల్లో శారీరక దారుఢ్య పరీక్షలు నిర్వహించేవారు. వాటిని మూడింటికి తగ్గించారు. హైజంప్, షాట్‌పుట్‌లను తొలగించేవారు.

- సాంకేతిక విభాగాలకు సంబంధించిన పోస్టులకు ఎలాంటి ప్రాథమిక పరీక్ష (ప్రిలిమిరీ) ఉండదు.
- అభ్యర్థులు ఏవైనా అంశాలపై ఫిర్యాదులు చేయాలంటే 9441450639 నంబరుకు ఎస్ఎంఎస్ ద్వారా లేదా కాల్ చేసి చెప్పవచ్చు.
- recruitmentappolice 2016 @ gmail.comకు ఈమెయిల్ చేయవచ్చు.

# డామిట్...కథ అడ్డం తిరుగుతోందా?

ప్రపంచంలో విశిష్ట ప్రాధాన్యత కలిగిన చారిత్రాత్మిక సాంస్కృతిక పల్మీరా నగరాన్ని ఐఎస్ఐఎస్ ఉగ్రవాద సంస్థ స్వాధీనపరచుకోవటం ద్వారా ప్రపంచ మానవ చారిత్రాత్మక నాగరికత అవశేషాలకు ముప్పు వాటిల్లబోతోందని" యునెస్కో హెచ్చరించింది. క్రీ.పూ 1,2 శతాబ్దాలలో రోమన్ కాలంనాటి ప్రాధాన్యత కలిగిన ఈ పట్టణం ప్రస్తుతం సిరియాలో ఉంది. ఐఎస్ఐఎస్ తీవ్రవాదులు ఇప్పటికే చారిత్రాత్మక కట్టడాలను, మ్యూజియంలను కూల్చివేస్తున్నారు. గడచినవారంలో ఇరాక్‌లోని రమాదీ నగరాన్ని కూడా ఐఎస్ఐఎస్ మిలిటెంట్లు ఆక్రమించటంతో ప్రపంచ దృష్టిని తమవైపుకు మరల్చుకున్నారు. ఇస్లమిక్ స్టేట్ ఆఫ్ సిరియా, ఇరాక్‌గా పిలవబడే ఐఎస్ఐఎస్ సంస్థ గురించి అధ్యయనం చేస్తే ఇది అమెరికా 2003లో ఇరాక్‌పై ప్రారంభించిన యుద్ధ వ్యతిరేక అరాచకవాద సంస్థగా పరిగణించవచ్చు.




సరిహద్దులులేని సిరియా, ఇరాక్ ఇస్లామిక్ రాజ్యం: ఇరాక్‌పై అమెరికా దాడి మొదలైన అనంతరం జోర్డాన్ దేశస్థుడైన జర్కావి స్థాపించిన జిహాద్‌ను ఒసామా బిన్ లాడెన్‌తో కలిసి ఆల్‌ఖైదా-ఇన్-ఇరాక్ స్థాపించాడు. తద్వారా ఐఎస్ఐకి పునాదులు ఏర్పడ్డాయి. 2006లో జర్కావి మరణంతర్వాత ఐఎస్ఐ (ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్)గా మార్పుచెంది అమెరికన్ హింసత్వాన్ని ఎదుర్కొనటానికి సన్నీ అరబ్బులను ఐక్యపరచటానికి కృషిచేసింది.

2010నాటికి పటిష్టపడి ఐఎస్ఐ కార్యకలాపాలను ఇరాక్‌లో ముమ్మరంచేసి ప్రభుత్వ, అమెరికా వ్యతిరేక దాడులకు పాల్పడుతూ, సిరియాలో అధ్యక్షుడు బసారసాద్‌కు వ్యతిరేకంగా అల్‌నుస్రా ఫ్రంట్‌ను ఏర్పాటు చేసుకోగలిగింది. 2013 డిసెంబర్‌లో ఇరాక్‌లో షియా ప్రభుత్వానికి మైనారిటీ సన్నీలకు జరుగుతున్న అంతర్యుద్ధాలను లబ్దిగా చేసుకుని ఫలూజా నగరాన్ని స్వాధీనపరచుకోవటం ద్వారా తన ప్రాచుర్యాన్ని పటిష్ట పరచుకొని తన ప్రాబల్యాన్ని సిరియాకు కూడా విస్తరించుకుంది.

ఇస్లామిక్ స్టేట్‌లో 31,000 తర్ఫీదు పొందిన సైనికులు ఇరాక్, సిరియా దేశాల్లో ఉన్నారు. వీరివద్ద విస్తృత పరిధిలో చిన్నతరహా నుంచి పెద్దతరహా ఆయుధాలు వాటిల్లో ట్రక్కులపై అమర్చిన మెషిన్‌గన్‌లతో సహా రాకెట్ లాంచర్లు, యుద్ధ ట్యాంకర్ల ఉన్నాయి. ఐఎస్ఐఎస్ జిహాద్‌లు ఖలిఫాత్‌ను ఏర్పరచుకుని ఉత్తర సిరియా, ఉత్తర పశ్చిమ ఇరాక్‌లలో ఆధిపత్యం సంపాదించుకుని టర్కీ, సిరియా, ఇరాక్, ఇరాన్, జోర్డాన్ మొదలగు దేశాలలో సరిహద్దులులేని ముస్లిం రాజ్యస్థాపనకు కృషి చేస్తున్నారు. దీనికి అబూబరీ అల్ బగాతీ ఖలీఫ్‌గా వ్యవహరిస్తున్నాడు. ఖలీఫ్‌లు సాంప్రదాయ ముస్లింలుగా ఉంటూ ప్రొఫెట్ మహమ్మద్‌కు రాజకీయ వారసులుగా తమకుతాము ఆవిష్కరించుకుంటారు. ఐఎస్ఐఎస్ లూటీలు చేస్తూ, పన్నులు వసూలుచేస్తూ, చమురు శుద్ధికర్మాగారాలను స్వాధీనపరచుకుని అతిచౌకగా చమురును టర్కీకి అమ్ముతూ రోజుకు 2మిలియన్ డాలర్లుకుపైగా సంపాదిస్తున్నారు. ఖలీఫ్‌కు సిరియాలో 12మంది గవర్నర్లు, ఇరాక్‌లో 12మంది గవర్నర్లు ఉండి, ఐఎస్ఐఎస్ రాజ్యాన్ని ఏర్పాటుచేసుకుని ఆర్థిక, నాయకత్వ,మిలిటరీ, జ్యుడీషియరీ, పోరాట సహాయం, గూఢచారిత్వం వంటి కౌన్సిళ్లను ఏర్పాటుచేసుకుని ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. దీనికితోడు సనాతన ముస్లిం విద్యావిధానంతో స్కూల్సును కూడా నడుపుతున్నారు. వీరికి ఆరోగ్యానికి ప్రత్యేకంగా ఒక మంత్రిత్వాన్ని కూడా నియమించుకున్నారు. అయితే ఈ ముస్లిం ప్రభుత్వానికి ఏ దేశంనుంచి గుర్తింపులేకపోవడం గమనార్హం.ఐఎస్ఐఎస్ సంస్థ తనకు ఎదురొచ్చిన వారిని క్రూరంగా చంపిన వీడియోలు మీడియాకు చూపిస్తూ ప్రజలను భయభ్రాంతుల్ని చేయటానికి ప్రయత్నిస్తున్నారు.

చమురుపై ఆధిపత్యంకోసం మధ్య ప్రాచ్యంలో అమెరికా జరిపిన ఘోర యుద్ధం : ఇరాక్‌లో మతాలకు అతీతంగా అమెరికన్ ఆధిపత్యాన్ని ప్రశ్నించిన సద్దాం హుస్సేన్‌పై "ఇరాక్ రసాయనిక ఆయుధాలు కలిగిఉన్నదనే నెపంతో" 2003 మార్చి 19న అమెరికా యుద్ధం తలపెట్టింది. యుద్ధ ఫలితం: 1,90,000మంది దుర్మరణం (వీరిలో 4వేల అమెరికన్ సైనికులు, 4వేల అమెరికన్ కాంట్రాక్టర్లు ఉన్నారు.) 2 లక్షల ఇరవై వేలకోట్ల డాలర్ల యుద్ధ ఖర్చు, లక్షలాది క్షతగాత్రులు, కోట్లాది శరణార్థుల వలసలు, సద్దాం హుస్సేన్ ఉరితీత కాగా ఇరాక్‌లో అణువంత రసాయనిక బాంబును కూడా కనుగోకపోవడం విశేషం. 2003 ఏప్రిల్‌లో యుద్ధం అంతమైన తరువాత అప్పటి అమెరికన్ అధ్యక్షుడు జార్జి బుష్ ఇరాక్‌పై విజయంగా ప్రకటించుకుని 1,40,000 అమెరికన్ ట్రూప్‌లను వెనక్కి రప్పిస్తున్నట్లు ప్రపంచాన్ని నమ్మించాడు. తదనంతరం ఇరాక్‌లో లూటీలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను సృష్టించి, ఇరాక్‌ను కాపాడతామంటూ బుష్ అధికార ప్రతినిధిగా రోనీ బ్రైమర్‌ను



పంపించి ఇరాక్‌లో అమెరికా శాశ్వత తిష్టకు పన్నాగం పన్నాడు. బ్రేమర్ తాత్కాలిక సంకీర్ణ అధారిటీ (సీపీఏ) అధికారిగా అనేక ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుని ఇరాక్‌లో అరాచకత్వానికి దేశ ఆర్థిక, సాంస్కృతిక తిరోగమనానికి కారకుడయ్యాడు. తను వచ్చిన మొదటివారంలోనే ఇరాక్ పరిపాలనా యంత్రాంగంనుండి 40,000మందిని తప్పించి తన అనుయాయులకు, అమెరికన్లకు సారథ్యంకల్పించటం ఒక ప్రధానలోపంకాగా, దేశ రక్షణ ఆర్మీని రద్దు చేయటం అమెరికా విదేశాంగ విధానంలో ఘోరతప్పిదంగా నేషనల్ సెక్యూరిటీ కన్సల్టెంట్ రిచార్ట్‌క్లార్క్ పేర్కొన్నాడు. ఆర్మీని రద్దుచేయటం ద్వారా 3లక్షలమంది ఉపాధిని కోల్పోటమేకాకుండా వారిలో లక్ష వరకు తిరుగుబాటు బావుటాలు ఎగురవేసి అంతర్యుద్ధంలో పాల్గొని పరోక్షంగా ఐఎస్ఐఎస్ పెరుగుదలకు దోహదపడ్డారు. వారు తీసుకుపోయిన ఆయుధాలుకూడా ఐఎస్ఐఎస్‌కు ఉపయోగపడ్డాయి. బ్రెమర్ తీసుకున్న మరొక కీలక నిర్ణయం సద్దాం హుస్సేన్ బాత్‌పార్టీని నిషేధించటం. ఇరాక్‌లో ఎప్పుడూలేని విధంగా విభజించు-పాలించు అను సామ్రాజ్యవాద సూత్రం ఆధారంగా దేశంలోని షియా ముస్లింలను ఏకపరచి సున్నీలతో అంతర్యుద్ధానికి ఉసికొల్పి ఇరాక్ కొత్తనాయకుడుగా ఎక్కడోఉన్నఎవరికీ తెలియని షియా మలాకీని ప్రధానమంత్రిని చేసి అమెరికా తనకీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పరచుకుంది. ఈ క్రమంలో వేలాదిమంది బాత్‌పార్టీ కార్యకర్తలను, సన్నీలను ఏరివేసే ప్రక్రియను మలాకీ ప్రారంభించి దేశంలో అంతర్యుద్ధ వాతావరణానికి ఆద్యంపోయటం జరిగింది. సామ్రాజ్యవాద అంబులపొదినుంచి ఉద్భవించినదే టెర్రరిజం: 1970లో ఈజిప్టులో మార్క్సిస్టు భావజాలానికి వ్యతిరేకంగా ముస్లిం సోదరత్వం పేరుతో టెర్రరిజాన్ని ప్రోత్సహించింది అమెరికన్ సామ్రాజ్యవాదమే. ఇండోనేషియాలో ప్రత్యక్షంగా సరికాట్ ఇస్లామ్‌ను సుఖనో ముస్లిమ్‌లకు వ్యతిరేకంగా ప్రోత్సహించింది. పాకిస్తాన్‌లో అలిభుట్టోకు వ్యతిరేకంగా జమాతే ఇస్మామ్ టెర్రరిస్టు గ్రూపుకు ఫండింగ్‌చేసి ప్రోత్సహించింది. రష్యాక వ్యతిరేకంగా ఆల్‌ఖైదాను ప్రోత్సహించింది. ప్రస్తుతం ఐఎస్ఐఎస్ విషయంలో సిరియా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐఎస్ఐఎస్‌ను ప్రోత్సహిస్తూనే ఇరాక్‌లో తనకీలుబొమ్మ ప్రభుత్వాన్ని రక్షించుకోడానికి ఐఎస్ఐఎస్‌తో తలబడుతూ ద్వంద్వ వైఖరిని తనకు అనుకూలంగా ప్రదర్శిస్తోంది. అమెరికా తీవ్రవాద సంస్థ ఐఎస్ఐఎస్‌ను తన అవసరాలకోసం మూడు రకాలుగా వాడుకుంటోంది. 1). మధ్య ప్రాచ్యంలో తన శత్రువులను పారద్రోలటానికి, 2) మధ్య ప్రాచ్యదేశాల్లో రానున్న కాలంలో అమెరికా చొరబాటుకు ముందు ప్రణాళికలను రచించు టకుగాను 3) స్వదేశంలో ఐఎస్ఐఎస్ భూతాన్ని చూపి తమ పౌరులజేబులు కత్తిరించుటకు, మధ్యప్రాచ్య దేశాల్లో అదే భూతాన్ని చూపించి ఆయుధాలను సరఫరాచేయుట ద్వారా స్వదేశీ ఆయుధ కంపెనీల లాభార్జనలకు వాడు కుంటుంది. 1997లో యుఎస్ డిఫెన్స్ రిపోర్టులో "విదేశాల్లో అమెరికా జోక్యంతో టెర్రరిజం పెరగటానికి, అమెరికాపై టెర్రరిస్టు దాడులకు ప్రత్యక సంబంధం ఉందని" పేర్కొంది. కాగా టెర్రరిజంపై అధ్యయనంచేస్తున్న విశ్లేషకులు టెర్రరిజాన్ని అంటువ్యాధిగానూ, సామ్రాజ్యవాదాన్ని క్యాన్సర్‌గానూ అభివర్ణించటం విశేషం.

తాజాగా టెర్రరిజాన్ని ఎదుర్కోవటానికని అమెరికా శాశ్వతంగా ఇరాక్, సిరియాలకు ట్రూప్‌లను పంపించటానకి ప్రణాళికను రచిస్తూ మొత్తం మధ్య ప్రాచ్య దేశాలను తమ చెప్పుచేతల్లో పెట్టుకోవటం ద్వారా చమురు మార్కెట్టుపై అజమాయిషీని ముందుకు తీసుకుపోవడానకి ప్రయత్నిస్తున్నది. ఈ పరిణామాల్లో ఇటీవల రష్యాచైనాల సంయుక్త నావికా విన్యాసాలు మధ్యధరా సముద్రంలో చేయటం ప్రాధాన్యతను సంతరించుకున్నవి. ఈ శతాబ్దం చివరి నాటికి గల్ఫ్ దేశాల్లో చమురునిల్వలు క్షీణించ నున్నాయని శాస్త్రజ్ఞులు తెలుపుతున్నారు. అంటే అప్పటివరకు అమెరికా యుద్ధాలను ప్రోత్సహిస్తూ మధ్య ప్రాచ్యదేశాల మానవనాగరికతను సమాధిచేయటమే లక్ష్యంగా భావిస్తుందా? లేక యుద్ధ సంస్కృతులు ఉగ్రవాద ప్రోత్సాహకాలు అమెరికాకు బుమెరాంగ్‌ల వుతాయా? డామిట్...కథ అడ్డం తిరుగుతోందా?

## అందరిదీ..'వనం - మనం'

### - ముఖ్యమంత్రి చంద్రబాబు



**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** ఈనెల 29న చేపట్టే 'వనం - మనం' కార్యక్రమంలో భాగంగా కోటి మొక్కలు నాటడంలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఆయన తన నివాసం నుంచి అధికారులు, ప్రజా ప్రతినిధులతో టెలిక్నాన్ఫరెన్స్ నిర్వహించారు. నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలన్నారు. పారిశ్రా మికవేత్తలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మొక్కల సంరక్షణకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. నీరు-చెట్టు పనులు వేగవంతం చేయాలని, సిమెంటు రోడ్ల నిర్మాణం, పంటసంజీవని కార్యక్రమాలకు ఉపాధి హామీ పథకంలోని రూ.635 కోట్ల మెటీరియల్ కాంపొనెంట్ నిధులను వినియోగించుకోవాలని చెప్పారు. సీఎం కోర్ డ్యాష్‌బోర్డు తరహాలో జిల్లా, శాఖల డ్యాష్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ భవనాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులు, వర్మీకంపోస్టు ప్లాంట్ల ఏర్పాటు మందకొడిగా జరగడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, వనం-మనం కృష్ణా పుష్కరాలపై అన్నిశాఖల ఉన్నతాధికారులతో సీఎం సమీక్షిస్తారని సమాచార సలహాదారు సపకాల ప్రభారక్ చెప్పారు. సోలార్ ఆర్వోప్లాంట్ల ఏర్పాటుకు జినర్జీ సంస్థ ఒకేసౌర విద్యుత్ వినియోగంతో తక్కువ ఖర్చులో మంచినీటి శుద్ధి (ఆర్వో) ప్లాంట్లకు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తామంటూ జినర్జీ సంస్థ ప్రతినిధులు విజయవాడలో సీఎంను కలసి ప్రతిపాదించారు. రూ.7లక్షల ఖర్చయ్యే ఆర్వో ప్లాంట్లను తమ సంస్థ కేవలం రూ.3.7లక్షల ఖర్చుతోనే ఏర్పాటు చేస్తోందని.. పశ్చిమగోదావరిలో ఒక ప్లాంట్లను సంస్థ ఏర్పాటు చేయదలిచినట్లు వారు సీఎంకు వివరించారు.

## రాజధాని ఎసైన్డ్ భూముల సమీకరణకు ఏర్పాట్లు

**రాజధాని,-గుంటూరు :** రాజధాని ప్రాంతంలోని ఎసైన్డ్ భూముల సమీకరణ పూర్తి చేసేందుకు సీఆర్‌డీఏ చర్యలు ప్రారంభించింది.కొద్ది నెలల క్రితం ఎసైన్డ్ భూములకు ఇచ్చే పరిహారం వివారాలను మూడు విభాగాలుగా ప్రకటించిన సీఆర్‌డీఏ తాజాగా అసైన్డ్ భూముల అన్యాక్రాంతంలో ఉన్న చిక్కులను పరిష్కరించేందుకు సమాయత్తమైంది. ఈ క్రార్యక్రమంలో భాగంగా 1954 నాటికి ముందు రాజధానిలో పలు గ్రామల్లో లబ్ధిదారులకు ఇచ్చిన భూముల వివరాలపై సమాచారం ఉంటే వారం రోజుల్లో లిఖిత పూర్వకంగా,సాక్ష్యాధారాలతో అందజేయాలని కోరింది. నిడమర్రు, కృష్ణాయపాలెం, నవులూరు, కురగల్లు, వెంకటపాలెం గ్రామాలకు చెందిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు ప్రకటన విడుదల చేశారు. 1954కు పూర్వం లబ్దిదారులకు కేటాయించిన భూముల వివరాలు ఆయా తహశీల్దారు, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కార్యలయాల్లో అభించకపోవడం వల్ల పట్టాలో పేర్కొన్న నిబంధనల్లో భూమిని ఇతరులకు విక్రయించరాదనే నిబంధన ఉందో లేదో తెలుసుకునేందుకు సీఆర్‌డీఏ అధికారులు బహిరంగ ప్రకటన జారీ చేశారు. ఈ భూములకు 9/77 నిబంధనలు (విక్రయించడానికి వీలులేదనే) వర్తించవని భావించవలసిందిగా సమీకరణలో భూములకు అంగీకార పత్రాలు ఇచ్చిన రైతులు తెలియజేసినందున ప్రజలు ఎవరి వద్ద అయినా ఇందుకు సంబంధించిన సమాచారం ఉంటే తెలియజేయాలని అధికారులు కోరారు. లేని పక్షంలో విక్రయించరాదనే నిబంధన వర్తించదని భావించి ఎసైన్డ్ భూములు కొనుగోలు చేసినవారికి ప్యాకేజీ ప్రకారం రావాల్సిన భూమిని కేటాయించడంతోపాటు కౌలు పరిహారం ఇతర లబ్ధి చేకూరేందుకు చర్యలు తీసుకుంటారు. 5 గ్రామాలకు సంబంధించి బహిరంగ ప్రకటన విడుదల చేశారు. త్వరలో మిగిలిన గ్రామాల్లోని భూములకు ఆయా యూనిట్‌ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు ప్రకటన విడుదల చేయనున్నారు.

**ఎసైన్డ్ భూములు 2,048.19 ఎకరాలు**

రాజధాని ప్రాంతంలోని 18 యూనిట్ల పరిధిలో 2,048.19 ఎకరాల ఎసైన్డ్ భూములు ఉన్నాయి. మరో 8 యూనిట్‌లలో ఎసైన్డ్ భూములు లేవు.ఎసైన్డ్ భూములు లేని యూనిట్‌లలో మందడం(1), మల్కాపురం, ఉద్దండరాయునిపాలెం, లింగాయపాలెం, రాయపూడ (2), దొండపాడు, అబ్బురాజుపాలెం, తాడేపల్లి ఉన్నాయి. మందడం(2)లో అత్యధికంగా514.56 ఎకరాల భూములు ఉండగా, 500 ఎకరాల వరకు రైతులు సమీకరణకు అంగీకార పత్రాలు ఇచ్చారు.కురగల్లు(1)లో 497.65 ఎకరాలు భూములు ఉన్నాయి. నిడమర్రులో 180 ఎకరాలకు ఉండగా అందరూ అంగీకార పత్రాలు



ఇచ్చారు. నవులూరు(2)లో 151.95 ఎకరాలు, నిడమర్రు(2)లో 92.69 ఎకరాలు, తుళ్ళూరు(1)లో 147.23 ఎకరాలు, మరికొన్ని గ్రామాల్లో 50 ఎకరాల కంటే తక్కువగా ఎసైన్డ్ భూములు ఉన్నాయి. వీటిని మూడు రకాలుగా విభజించారు. 1954కు పూర్వం ఇచ్చిన భూములు,1954 నుంచి 1977 మధ్య ఇచ్చిన భూములు,1977 అనంతరం పంపిణీ చేసిన భూములుగా విభజించి ప్యాకేజీలను ఖరారు చేశారు.1954కు పూర్వం ఇచ్చిన భూముల పట్టాలపై విక్రయించరాదనే నిబంధనలు లేకపోవడంతో భూముల విక్రయాలు యథేచ్ఛగా కొనసాగాయని రెవిన్యూ శాఖ అధికారులు చెబుతున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులకు కొత్తరూపు

**రాజధాని,ప్రతినిధి - విజయవాడ :** ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య సేవలందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో దేశంలోనే తొలిసారిగా వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. మంగళవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయాలను సీఎం మీడియా సమావేశంలో వెల్లడించారు. మానవ సేవే మాధవ సేవ అన్న తలంపుతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కొత్త సంస్కరణలు తీసుకురావాలి నిర్ణయించినట్లు చెప్పారు. దీనిలో భాగంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్లినికల్ స్పెషలిస్టులను నియ మించునున్నట్లు తెలిపారు.మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబం ధనలకు అనుగుణంగా వీరిని నియమించడం జరుగుతుందని, ఇందుకు వైద్య, విద్యా సంచాలకుని నోడల్ అధికారిగా పెట్టి ఒక ప్రత్యేక స్పెషలిస్టు సర్వీస్ సెల్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. పార్ట్ టైమ్ లేదా ఫుల్ టైమ్‌గా వచ్చి స్పెషలిస్టు సేవలందించే వారిని దీనిలో నియమించి వారికి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా జీతభత్యాలు చెల్లిస్తా మన్నారు. ప్రవాస భారతీయులు, ఐక్యరాజ్యసమితి కోసం పనిచేసే వైద్య నిపుణులు ఎవరైనా దీనిలో పనిచేసే అవకాశం కల్పిస్తామన్నారు. స్పెషలిస్టులకు ఇదో మంచి అవకాశమని, సేవా భావంతో వైద్యులు ముందుకు రావాలని సీఎం కోరారు. అలాగే రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలన్నీ అనుసంధానం చేసి అక్కడ ఉన్న ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేలా చర్యలు తీసు కుంటుమన్నారు.

**కృష్ణాలో రూ.23 కోట్లతో ఐఐపీఎం ఏర్పాటు**

కృష్ణాజిల్లాలో రూ.23 కోట్ల వ్యయంతో ఇంఇయన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ (ఐఐపీఎం)ను ఏర్పాటు చేయాలని మంత్రి వర్గం నిర్ణయించినట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇందు కయ్యే వ్యయంలో 13 కోట్లు కేంద్ర ప్రభుత్వం అందించనుండగా 10 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. దేశంలో ప్రస్తుతం బెంగళూరు, మరో ప్రాంతంలో మాత్రమే ఇలాంటి ఇన్‌స్టిట్యూట్‌లు వున్నాయని, మూడవది ఏపీలో ఏర్పాటు కాబోతుందన్నారు. ఈ సంస్థ




ఏర్పాటు వల్ల కొబ్బరి, ఆయిల్‌ఫాం, కాఫీ తదితర ఉద్యానవన పంటల అభివృద్ధికి మరింత దోహదపడడమేగాక ఈ రంగానికి సంబంధించినదొక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పనిచేస్తుందన్నారు.

**ప్రతి ఒక్కరూ ఒక మొక్క పెంచాలి :**

వనం-మనం కార్యక్రమాన్ని ఈ నెల 29 నుంచి ప్రారం భిస్తున్నామని, రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యం కోసం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, అది పౌరులందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు .రాష్ట్రంలో ఫారెస్ట్ ఏరియా 23 శాతంగా ఉందని,ప్లేన్ ఏరియాలో ఐదు శాతంగా అడవులు ఉన్నాయని వివరించారు.ఇలా అడవులను 2025 వ సంవత్సరానికి 50 శాతానికి పెంచనున్నట్లు చెప్పారు.నాటిన ప్రతి మొక్కను నాటిన వారే కాపాడాలని అలా నాలుగు సంవత్సరాల వరకు సంరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా చెట్లను ట్రీగార్డ్ సరఫరా చేసినా వారు వారి పేర్లు కూడా పెట్టుకోవచ్చన్నారు. అలా మొక్కలు పెంపకంలో పాల్గొనే వారికి బహుమతులు కూడా అందజేయనున్నట్లు చెప్పారు.

**రేషన్లు డీలర్ల కమీషన్ పెంపు :**

ప్రభుత్వం రేషన్ డీలర్ల కోరిక తీర్చింది. ఎప్పటి నుంచో కమీషన్ పెంచాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పుష్కరాల కానుకగా వారికి కమీషన్ పెంచుతూ మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై రూ. 77.44 కోట్లు అదనపు భారం పడుతుందని సీఎం తెలిపారు.అయితే దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా 50 శాతం వరకు నిధులు సమ కూరుస్తుందని, మిగతా నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. రేషన్ డీలర్స్ బాధ్యతగా సరుకులు పంపిణీ చేయాలని, ఏ విధమైన అక్రమాలను పాల్పడకుండా నిజాయితీగా లబ్ధిదారులకు సరుకులు అందించాలని ముఖ్యమంత్రి కోరారు.ఏ విధమైన అక్రమాలకు పాల్పడినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**పలు సంస్థలకు భూములు కేటాయింపు:**

పలు సంస్థలకు భూములు కేటాయిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు సీఎం వివరాలు వెల్లడించారు.విశాఖ జిల్లా పెదగంట్యాడ మండలంనడుకూరు గ్రామంలో 204.46 ఎకరాల భూమిని మెడికల్ టెక్నాలజీ మ్యానిఫ్యాక్చరింగ్ పార్కు ఏర్పాటుకు మెడికల్ టెక్నాలజీ మ్యానిఫాక్చరింగ్ పార్కు ఏర్పాటుకు మెడికల్ అండ్ హెల్త్ విభాగానికి కేటాయించారు. అనంతపురం జిల్లా కదిరిలో 421.37 ఎకరాల భూమిని ఎకరా లక్షన్నర చొప్పున ఇండస్ట్రియల్ పార్కు, ఏర్పాటుకు, చిత్తూరు జిల్లా తొట్టెంబేడు మండలం తాటిపర్తి గ్రామంలో 315.79 ఎకరాలు ఎకరా రెండున్నర లక్షల చొప్పున, అనంతరం జిల్లా హిందుపురం మండలం కోటీపీ గ్రామంలో 77 ఎకరాల భూమిని ఎకరాల రెండున్నర లక్షల విలువతో, మరికొన్ని జిల్లాల్లో ఏపీఐఐసీకి భూములు కేటాయిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పుష్కరాల 12 రోజులు రోజుకొక అంశం చొప్పున 12 అంశాలపై సెమినార్‌లు, చర్చా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి పల్లె రఘనాథరెడ్డి, ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన 100 మంది చిన్నయ్యపాలెం గ్రామస్తులు



**రాజధాని ప్రతినిధి - తొండంగి :** పి.ఈ. చిన్నయ్యపాలెం గ్రామానికి చెందిన 100 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి మండల అధ్యక్షుడు యనమల రామకృష్ణుడు, తోట సత్య నారాయణ సంయుక్త ఆధ్వర్యంలో, 100 మంది తెలుగుదేశం పార్టీలోకి చేరారు.ఈ కార్యక్రమంలో యనమల కృష్ణుడు, పోలా నాటి శేషాగిరిరావు ,కాకినాడ రూరల్ యమ్‌పిపి కుల్ల సుధనం, యమ్‌టి.సి. తంగెళ్ళ చిన్నవెంకన్న, టిడిపి కార్యకర్త తంగెళ్ళ శ్రీను,సర్పంచ్ ములికి రాంబాబు పార్టీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పది రోజుల్లో అర్జీదారుకు వివరాలివ్వాలి

- అసెంబ్లీ అధికారుల విద్యార్వ్యతపై అసెంబ్లీ సెక్రటరీకి సమాచార కమిషనర్ నోటీసులు
- మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే వెల్లడి



**రాజధాని ప్రతినిధి - గుంటూరు :** అసెంబ్లీ అధికారులు పదిరోజుల్లో అర్జీదారుకు వివరాలు ఇవ్వడంతోపాటు, రికార్డులతో సహా 30 రోజుల్లోగా తన ఎదుట హాజరు కావాలంటూ అసెంబీ పీఐఓ, సెక్రటరీలకి రాష్ట్ర సమాచార కమిషనర్ రతన్ ఆదేశారు జారీ చేశారని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే) తెలిపారు. ఆయన మాట్లాడుతూ దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. అసెంబ్లీలో అధికారుల విద్యార్వత వివ రాలు ఇవ్వాలంటూ 2015 అక్టోబర్‌లో సమాచార హక్కు చట్టం ద్వారా అసెంబ్లీ పీఐఓకు దరఖాస్తు చేసినట్లు ఆర్కే చెప్పారు. రెన్నెల్లు దాటినా వివరాలు ఇవ్వకపోవడంతో అసెంబ్లీ సెక్రటరీకి విన్న వించానన్నారు. అయినా ప్రయోజం లేక పోవడంతో 2016 ఫిబ్రవరిలో ఒకసారి, ఏప్రిల్‌లో మరోసారి రాష్ట్ర సమాచార కమిషనర్ రతన్‌కు అప్పీలు చేసినట్లు తెలిపారు. స్పందించిన సమాచార కమిషనర్ జూలై 13న తన ఎదుట హాజరు కావా లంటూ తనతోపాటు అసెంబ్లీ పీఐఓ, సెక్రటరీలకు నోటీసులు ఇవ్వడంతో హాజరయ్యా మన్నారు. 15 రోజుల్లో అధికారులను ఆదేశించారని ఆర్కే తెలిపారు. అయితే, ఇప్పటికీ తనకు సమాచారం చేరకపోవడంతో మరోసారి కమిషనర్‌కు అప్పీలు చేశానన్నారు. తీవ్ర స్థాయిలో స్పందించిన సమాచార కమిషనర్ 10 రోజుల్లో సమాచారం ఇవ్వాలని, రికార్డులతో సహా 30 రోజుల్లో తన వద్ద హాజరు కావాలంటూ అసెంబ్లీ పీఐఓ, అసెంబ్లీ సెక్రటరీలను ఆదేశించారని ఆర్కే వివరించారు.

## రెండేళ్లలో రెవెన్యూ శాఖలో మార్పులు

### - మంత్రి కేఈ కృష్ణ మూర్తి

**రాజధానిప్రతినిధి- విజయవాడ :రెండేళ్లలో రెవెన్యూ శాఖలో పెనుమార్పులు** రెండేళ్లుగా రాష్ట్రం పట్టాదారు వివరాలు ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ కేఈ కృష్ణ మూర్తి తెలిపారు. అంతేకాకుండా పంటల వివరాలను టాబ్‌ల ద్వారా నమోదు చేసిన మొదటి రాష్ట్రంగా,ప్రతి భూమిని జియో టాగింగ్ చేసిన రాష్ట్రంగా పేరు పొందినట్టు చెప్పారు. రాష్ట్రంలో భూ-రికార్డుల వివరాలను, బ్యాంకులతో అనుసంధానించిన మొదటి రాష్ట్రంగా ఏపీ అని, అదేవిధంగా ఎలక్ట్రానిక్ 1బీతో రుణాలు మంజూరు, రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించిన రాష్ట్రంగా దేశంలోనే మొదటి స్థానంలో ఏపీ ఉన్నట్లు ఆయన చెప్పారు. ఇంకా రైతులు,ప్రజలు ఆన్ లైన్ ద్వారా భూముల వివరాలను చూసుకొనే వీలు, ప్రింటు తీసుకునే వెసులు బాటు కల్పించిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఉన్నట్లు మంత్రి చెప్పారు. రెవెన్యూ శాఖను అభివృద్ధి పథంలో తీసుకురావటానికి అనేక సంస్కరణలు తీసుకువచ్చామని, ఇంకా ఆశాఖ లో అనేక మార్పులు తీసుకురానున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఉప-ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ కేఈ కృష్ణ మూర్తి తెలిపారు. ఆయన ఈ రోజు ఫార్చ్యూన్ మురళీ కృష్ణ హొటల్ ల్లో జరిగిన రాష్ట్ర స్థాయి అధికారుల సర్వే సెటిల్ మెంట్ శాఖ కాన్ఫరెన్స్ సమావేశంలో మీడియాతో చెప్పారు. రెవెన్యూ శాఖ పటిష్టంగా ఉండాలంటే, సర్వే శాఖ ప్రధాన భూమిక




పోషించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు, రైతులు భూములను ఖచ్చితంగా సర్వే చేసి, భూమి విస్తీర్ణాలను వారికి సరిగా చూపించినప్పుడే వారికి మన శాఖ మీద నమ్మకం ఏర్పడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజింపబడిన రాష్ట్రం. రాష్ట్ర ప్రగతి పథంలో నడిపించటానికి కావలసిన రాజధాని నిర్మాణం, అంతర్జాతీయ విమానాశ్రాయాలు ఏర్పాటు, పారిశ్రామిక వాడలు నిర్మాణం, జాతీయ స్థాయి సంస్థల ఏర్పాటు కోసం కావలసిన భూమిని సకాలంలో సర్వే చేసి, ఆయా నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయటంలో సర్వే సెటిల్ మెంట్ వారు ప్రధాన పాత్ర వహిస్తుందని ఆయన అన్నారు. సర్వే శాఖను ఆధునీకరించే అంశంలో భాగంగా ఇప్పటికీ 623 ఈటీఎస్ మిషన్లు ఇచ్చామని, వీటి ద్వారా 6 లక్షల 40 వేల ఎకరాలు సర్వేచేయటం జరిగిందని చెప్పారు.

ప్రతి జిల్లాకు ఒక డీజీపీఎస్ మిషన్(డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్) 15 రోజుల్లోపు సరఫరా చేస్తున్నామన్నారు. అలాగే డ్రోన్ టెక్నాలజీని కూడా సర్వే చేయటానికి కూడా ఉపయోగించటం జరుతుందని అన్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, దానిని ఎలా ఉపయోగించాలో 2000 మంది సర్వేయర్లకు శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు.

వరకు 1106 మంది రెవెన్యూ (వీఆర్వో) సిబ్బంది కి సర్వే లో శిక్షణ ఇవ్వటం జరిగిందని చెప్పారు. ఇంకా 123 మండల డేటా సెంటర్లు ఏర్పాటు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, మండల, ఆర్డీవో ఆఫీసు, కలెక్టర్ కార్యాలయాలు, సీసీఎల్ఏ ఆఫీస్,ఎస్ఆర్వో లలో అధునాతన రికార్డు రూములు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలతో సర్వే శాఖ మమేకం కావాలని మంత్రి అన్నారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప-ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ కేఈ కృష్ణ మూర్తి, సర్వే సెటిల్ మెంట్ మరియు ల్యాండ్ రికార్డ్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ జేసీ శర్మ, కమిషనర్ వాణీ మోహన్ పాల్గొన్నారు.

# ఇద్దరు భారతీయులకు మెగసెసే పురస్కారం

## – టీఎం కృష్ణ, బెజ్‌వాడ విల్సన్‌లు ఎంపిక

**మనీలా :** తమిళనాడుకు చెందిన కర్నాటిక్ గాయకుడు టీఎం కృష్ణ, కర్నాటకకు చెందిన మానవ హక్కుల కార్యకర్త బెజవాడ విల్సన్‌ను ప్రతిష్ఠాత్మక రామన్ మెగసెసే అవార్డు- 2016 వరించింది. 'హుందాగా జీవించడమన్నది. ప్రతి ఒక్కరికి పుట్టుకతో వచ్చేహక్కు' అన్న సిద్ధాంతాని కిగాను సఫాయి కర్మచారి ఆందోళన (ఎస్‌కేఏ) జాతీయ కన్వీనర్ విల్సన్ ఈ అవార్డుకు ఎంపికయ్యారు. సంస్కృతిలో సామాజిక అంశాలను సమ్మిళితం చేసినందుకుగాను కృష్ణ ఎంపికయ్యారు. వీరితో పాటు ఫిలిప్పీన్స్‌కి చెందిన కొంచిత కార్పియో మోరల్స్, ఇండోనేషియాకు చెందిన డంపెట్ ధౌఫా సహా జపాన్ ఓవర్‌సీస్ కో-ఆపరేషన్ వలెంటీర్స్, లావోస్‌కు చెందిన వియన్‌టైనే రెన్యూ సంస్థను ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు వరించింది. వ్యక్తిగత జీవితంతో పాటు సమా జాన్ని మార్చే శక్తి సంగీతానికి ఉంటుందంటూ ప్రశాంసా పత్రంలో 40 ఏళ్ల కృష్ణను కొని యాడారు. చెన్నైలోని గొప్ప



బ్రాహ్మణుల కుటుంబంలో జన్మించిన కృష్ణ ఆరేళ్ల ప్రాయం నుంచే కర్మాటక సంగీతంలో శిక్షణ పొందారు. కులాలు, వర్గాల మధ్య అడ్డుగోడను కూల్చి, సమాజంలో కూరుపోయిన విభజన మనస్థత్వాన్ని తుడిచిపెట్టేందుకు తోడూర్ ఫీల్డ్స్ టౌన్‌షిప్స్‌లో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేసే సాధన కోసం ఆయన అమితంగా కృషిచేశారు. తన కుటుంబంలోనే ఉన్నత విద్యను అభ్యసించిన వ్యక్తి కూడా ఆయనే విద్యార్థి దశలో తాను అనుభవించిన అవమానాలు, అంటరానితనంపై తనకున్న కోపాన్ని మానవ వ్యర్థాలను చేతులతో శుభ్రం చేసే విధానం నిర్మూలన ఉద్యమానికి స్ఫూర్తిగా, చోదకశక్తిగా అంకితం చేశారు. ఆయన నిస్వార్థ సేవలకుగాను విల్సన్ ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఆసియాలోనే అత్యంత గౌరవప్రదమైన రామన్ మెగసెసే అవార్డు 1957 లో ఆవిర్భవించింది.

ఆసియా కోసం నిస్వార్థ సేవలను అందించిన ఫిలిప్పీన్స్ మూడో అధ్యక్షులు రామన్ మెగసెసే పేరిట ఈ అవార్డులను ప్రతిఏటా ప్రదానం చేస్తారు. అవార్డుల ప్రదానోత్సవం ఆగస్టు 31న మనీలాలో జరుగుతుంది. గతంలో ఈ అవార్డులను దక్కించుకున్న భారతీయుల్లో సంజీవ్ చతుర్వేది (2015), అన్షు గుప్తా (2015), హరీష్ హండే (2012), దీప జోషి (2009), పి.సాయినాథ్ (2007), వి.శాంత (2005) అరుణ రాయ్ (2000), కిరణ్ బేడీ (1994), ఎలా భట్ (1977), బాబా ఆమ్టే (1985), వినోబా భావే (1958) ఉన్నారు.

# మీ ఇంటికి మీ భూమి

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** రాష్ట్రంలోని భూముల వివరాలను తెలుసుకునేందుకు ప్రభుత్వం ఓ వినూత్న పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2015 ఆగస్టు 10న 'మీ ఇంటికి మీ భూమి' పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా భూమి ఎవరి పేరుపై ఉందో తెలుసుకోవచ్చు. పట్టాదారుని పేరు సరైనదేనా? లేదా?, అది ఎలాంటి భూమి, ఏ రకం పంటలకు అనువైనది అనే విషయాన్ని ఇంటి నుంచే రైతులు తెలుసు కోవచ్చు. భవిష్యత్తులో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు 2015 ఆగస్టు 31 లోపు ప్రభుత్వ అధికారులు భూమి హక్కుదారుల దగ్గరకు వచ్చి వివరాలు సరిచూసుకుంటారు. సర్వే నెంబర్లతో రైతుల మధ్య వచ్చే సమస్యలకు ఈ పథకం పరిష్కారం చూపుతుంది. ఇప్పటి వరకూ ఈ పథకం కోసం 18,80,364 పట్టాదారు పాసు పుస్తకాలను అధికారులు పరిశీలించారు. తహ సీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సర్వేయర్, వీఆర్వోలు ఆయా గ్రామాల రైతుల వద్దకు వచ్చి సమాచారాన్ని సరిచూస్తారు. అధికారుల వద్ద ఉన్న వివరాల్లో ఏవైనా తప్పుగా నమోదు అయి ఉంటే అప్పటికప్పుడే రైతులు సరిచేయించుకోవచ్చు.

# అమరావతికి భూదానం

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ రాజధని అమరావతి కోసం ఇబ్రహీంపట్నం మాజీ సర్పంచ్ మల్లెల అనంత పద్మనాభరావు కుటుంబ సభ్యులు తమకు వారసత్వంగా వచ్చింన భూములో 50 ఎకరాల సాగుభూమిని ప్రభుత్వానికి అప్పగించారు. మాజీ సర్పంచ్ అనంత పద్మనాభ రావు కుమారుడు మల్లెల శ్రీనివాస్ చౌదరి చర్చలు జరిపిన అనంతరం నవ్యాంధ్ర రాజధానికి భూమి ఇవ్వాలని నిర్ణయించారు. వీరు 2013 లోనూ ఇబ్రహీంపట్న ప్రాంత ప్రజల కోసం 35 ఎకరాలను ప్రభుత్వానికి ఇచ్చారు. ఆభూమిని ఆనుకొని ఉన్న 40 ఎకరాలు, పశ్చిమ గోదావరి జిల్లాలోని మరో పది ఎకరాలను ప్రభుత్వానికి అప్పగించారు. సబ్ కలెక్టర్‌కు ఇందుకు సంబంధించిన పత్రాలను అంద చేశారు. వీటి మార్కెట్ విలువ రూ.250 కోట్ల వరకు ఉంటుందని అంచనా.

## రూ. 600 కోట్లు భవన కార్మికులకే ఖర్చు చేయాలి

**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుంచి చంద్రబాబు ప్రభుత్వం వాడుకున్న రూ. 600 కోట్లను వెంటనే చెల్లించి, ఆ నిదులను నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. విజయవాడలోని దాసరి సమితి నాగభూషన్‌ణరావు భవన్‌లో సీపీఐ రాష్ట్ర సమితి కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేవంలో సీపీఐ నేతలు నారాయణ, రామకృష్ణ, కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు. తీర్మానాలను రామకృష్ణ మీడియాకు వెల్లడించారు. ఆగస్టు 9న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ల ముట్టడిని, సెప్టెంబర్ 2న సార్వత్రిక సమ్మెను సీపీఐ బలపరుస్తున్నట్టు ప్రకటించింది. ప్రత్యేక హోదా కోసం ప్రవేశపూర్వకంగానే అడ్డుకుంటున్నారని, టీడీపీ మద్దతు నిలవడం సిగ్గుచేటని సీపీఐ నేతలు నారాయణ, విమర్శించారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్‌లో రౌండ్ టేబుల్‌సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

# హిందూమతం ముసుగులో బీజేపీ, ఆరెస్సెస్ అరాచకాలు

## – ప్రొఫెసర్ కంచె ఐలయ్య

**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** బీజేపీ, ఆర్ఎస్ఎస్ హిందూ మతం ముసుగులో దేశంలో ఆవు రాజకీయం చేస్తున్నాయని, దానికి ధీటుగా మార్క్స్, అంబేద్కర్ వాదులంతా ప్రత్యామ్నాయ బర్రె సింబల్ రాజకీయాన్ని తెరపైకి తేవాలని ప్రముఖ సామాజిక తత్వవేత్త, ప్రొఫెసర్ కంచె ఐలయ్య పిలుపునిచ్చారు. కారల్‌మార్క్స్, లెనిన్ బొమ్మలతోపాటు గౌతమబుద్ధ, అంబేద్కర్ బొమ్మల్ని జెండాలపైకి తెచ్చి ముందుకు సాగితే సామాజిక న్యాయం చేసేందుకు కమ్యూనిస్టులకు మరింత అవకాశం కలుగుతుందని సూచించారు. 'సామాజిక న్యాయం-సామ్యవాదం' అంశంపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అధ్యక్షతన ఇక్కడ సదస్సు జరిగింది. దీనికి ప్రధాన వ్యక్తిగా విచ్చేసిన ఐలయ్య మాట్లాడుతూ, సర్వమానవ సమాజం నిర్మాణమే పునాదిగా బీజేపీ-ఆరెస్సెస్ 1925లో ఏర్పడ్డాయని వివరించారు. రెండింటికి మధ్యస్థంగా వచ్చిన కాంగ్రెస్.. చాలా కాలం కేంద్రంలో పాలన సాగిస్తే.. హిందుత్వమే పునాదిగా వచ్చిన బీజేపీ ఇప్పుడు అధికారం చేపట్టి... ఆవు రాజకీయం చేస్తోందని విమర్శించారు. సామాజిక న్యాయమంటే కులనిర్మూలనే కాదనీ, స్త్రీ, పురుషుల సమానత్వమూ తప్పనిసరిగా ఉండాలని నొక్కిచెప్పారు. అంబేద్కర్ వాదుల్ని కలుపుకుని కమ్యూనిస్టులు కొత్త చారిత్రక నినాదాన్ని తీసుకురావడానికి నడుం బిగించాలని సూచించారు. బీజేపీ, ఆరెస్సెస్ కుల వ్యవస్థను కాపాడుకునేందుకు ప్రయత్ని స్తున్నాయని, కులం పునాదుల మీదే అవి నిర్మితమయ్యాయని విమర్శించారు. సోషలిజం ద్వారా కుల వ్యవస్థను నిర్మూలించడం, స్త్రీకి సమానత్వం జరిగేలా చూడటం అనే అంశాలపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలని కోరారు. సోషలిస్టు దేశాల్లోనూ స్త్రీ అధికారంపై వివక్ష కొనసాగు తోందని, దానిపైనా కమ్యూనిస్టులు దృష్టి పెట్టాలని సూచించారు. ఒక వైపుకులవ్యవస్థను రద్దు చేయడానికి అంగీకరించని బీజేపీ పాలనలోకి వస్తే.. సామ్యావాదం-సామాజిక న్యాయం సాధన దిశగా ప్రయత్నిస్తున్న శక్తులపై ఉక్కుపాదం మోపేందుకు కుట్ర పన్నుతుందని హెచ్చరించారు. బీఎస్పీ అంబేద్కరిజంతో ముందుకు వచ్చినా.. కనీసం కులవ్యవస్థ నిర్మూలనకు ప్రయత్నిస్తుందని అందరూ భావించినా.. ఆ దిశగా ఆ పార్టీ ముందుకు సాగలేదన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. కొత్త సిద్ధాంతంతో ముందుకు పోవాలా..? పాత సిద్ధాంతాలనే ముందుకు తేవాలా అన్న సంశయం కమ్యూనిస్టు మేధావుల్లో ఉందని అన్నారు. టెర్రరిజం పునాదులు గ్లోబలైజేషన్‌లో ఉన్నాయని అన్నారు. బీజేపీ ఆర్ఎస్ఎస్ ఆవు రాజకీయం చేస్తూదేశాన్ని సర్వనాశనం చేస్తున్నందున.. మార్క్స్, అంబేద్కర్ వాదులంతా తప్పనిసరిగా బర్రెరాకజీయం చేయాలని, శత్రువుకు ప్రత్యామ్నాయ సింబల్ చూపించాల్సిన అవసరం ఉందని అన్నారు. గౌతమ బుద్ధుడు, జ్యోతిరావు పూలే, అంబేద్కర్ వాదాల్ని మరింతగా కమ్యూ నిస్టులు కలుపుకు పోవాల్సిన ఆవశ్యకత ఉందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారానే ఢిల్లీ పీఠాన్ని అందుకోవాలని, అందుకు కమ్యూ నిస్టులు ముందుగా ఐక్యం కావాలని, నక్సలైట్లు కూడా తమ దుకాణాలు మూసివేసి, కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు అధ్యతన వహించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాలు సామ్యవాదం, అంబేద్కర్ సామాజిక సిద్ధాంతాలతోనే న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆరెస్సెస్ హిందూ రాజకీయ ఆగడాల్ని ఎదు ర్కొనేందుకు.. దేశంలో ఇంకా అటంరానితనాన్ని కొనసాగిస్తున్న మతం.. ఒక హిందూమతమేనని ఆయన విమర్శించారు. అణగారిన వర్గాలు ఐక్యంగా లేకుండా చేసేందుకు బీజేపీ, ఆరెస్సెస్ కుట్రకు దిగుతున్నాయని దుయ్యబట్టారు.

# ఛాందసవాదుల అరాచకం

## – ఆవు మాంసం విక్రయం పేరుతో ఇద్దరు ముస్లిం మహిళలపై దాడి

**మంద్‌సార్:** గోమాంసం వ్యవహారంపై మరోసారి వివాదం చెలరేగింది. ఈ తాజా వివాదానికి బీజేపీ పాలిత మధ్యప్రదేశ్ కేంద్రమైంది. ఆవు మాంసం తరలిస్తున్నారన్న అనుమానంతో ఇద్దరు ముస్లిం మహిళలను గోసంరక్షణ సమితి కార్యకర్తలు చితకబాదురు. కిందపడేసి కాళ్లతో తన్నారు. రోడ్డుపై ఈడ్చేశారు. మహిళల పట్ల విచక్షణారహితంగా దారుణంగా ప్రవర్తించారు. ఇదంతా పోలీసుల సమక్షంలోనే జరగడం దారుణం. మంద్‌సార్ రైల్వేస్టేషన్ వద్ద ఈ ఘటన చోటుచేసుకున్నది. ఆ ఇద్దరు ముస్లిం మహిళలను పోలీసులు అరెస్టు చేశారు. చనిపోయిన ఆవు చర్మం వలిచినందుకుగాను గుజరాత్‌లో దళిత యువకులను చావబాదిన ఘటన మరువకముందే మధ్యప్రదేశ్‌లో ఈ దారుణం సంభవించింది. గుజరాత్‌లో దళితుల ఇంకా కొనసాగుతూనే ఉంది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బీఫ్ వివాదాన్ని అడుపెట్టుకొని హిందూ మతవాదులు రెచ్చిపోతున్నారు. విచరక్షణాహితంగా దాడులకు తెగబడుతున్నారు.

ఈ వివాదానికి సంబంధించి బీజేపీపై దాని ప్రత్యర్థులు కత్తులు నూరుతున్నారు. ఆవు మాంసం తీసుకెళుతున్నారన్న అనుమానంతో రైల్వేస్టేషన్ వద్ద ఇద్దరు మహిళలను కొంతమంది కొడుతున్నారని నిన్న తనకు ఫోన్ వచ్చిందని మంద్‌సార్ ఎస్పీ మనోజ్ శర్మ చెప్పారు. మహిళ సహా ఇద్దరు పోలీసులను పంపానని, ఆ మహిళలను పోలీసులు తీసుకొచ్చారని ఎస్పీ వివరించారు. తర్వాత ఆ మాంసాన్ని పరీక్షల కోసం పంపారని, అది గొడ్డు మాంసమని తేలిందని చెప్పారు. అక్రమంగా మాంసం తరలిస్తున్నదన్న ఆరోపణపై ఆ ఇద్దరిలో ఒక మహిళను ఇంతకు ముందు అరెస్టు చేసినట్టు గుర్తు చేశారు. జంతు సంరక్షణ చట్టంలోనే అనేక సెక్షన్‌ల కింద అరుస్టు చేసిన ఆ ఇద్దరు మహిళలను స్థానికకోర్టులో హాజరుపరిచారు. వారిని జ్యుడిషియల్ రిమాండుకు పంపారు. ఇది శాతిభద్రతల సమస్య ప్రజల సంయుమనం పాటించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకురాదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రయత్నిస్తామని ఎస్పీ చెప్పారు. పోలీసు కస్టడీలో ఉన్న ఇద్దరు ముస్లిం మహిళలపై తోటి మహిళా ప్రయాణికులు హోంశాఖమంత్రి భూపేంద్రసింగ్ కొట్టిపారేశారు. ఆ మహిళలకు పోలీసులు రక్షణ కల్పించారన్నారు. తమపై దాడి జరిగినట్టు మహిళలు ఫిర్యాదు చేయలేదన్నారు.

# దటీజ్ .. శ్రీకాంత్ సర్...

**రాజధాని ప్రతినిధి-విశాఖపట్నం :** విశాఖలో ఓ బిల్డర్ అపార్ట్‌మెంట్ కట్టాలనుకున్నాడు. పెద్ద సైట్ సమస్య ఏమీ లేదు. కానీ దానికి వెళ్లే అప్రోచ్ రోడ్డు నిబంధనల మేరకు లేదు. సాధారణంగా అయితే డబ్బులో, పలుకుబడో వుంటే అనుమతి వచ్చేస్తుంది. కానీ అప్పుడు అక్కడ మున్సిపల్ కమిషనర్‌గా వున్నది నాగులాపల్లి శ్రీకాంత్ డబ్బులకు లొంగడు. ఇక పై నుంచి వత్తిడిలు మొదలయ్యాయి. సెక్రటేరియట్‌లోని సీనియర్ ఐఎఎస్ అధికారులు కూడా చెప్పడం ప్రారంభించారు. అన్నింటికీ నాగులపల్లి శ్రీకాంత్ సమాధానం ఒక్కటే. "నేను ఇన్ స్పెక్షన్‌కు వచ్చేటప్పటికి అక్కడ సరిపడా అప్రోచ్‌రోడ్ వుండేలా చూసుకోండి. కావాలంటే పక్క వాళ్లని అడిగి తాత్కాలికంగానైనా తీసుకోండి. నేను బదిలీ అయిపోయాక మీ ఇష్టం. నేను ఉన్నంతకాలం మాత్రం అలా వుండాలి. లేకుంటే అనుమతికి సారీ" ఆఖరికి శ్రీకాంత్ బదిలీ అయ్యాకే అనుమతి వచ్చింది. దటీజ్ నాగులాపల్లి శ్రీకాంత్. వైఎస్ సిఎంగా వున్నారు. నాగులాపల్లి శ్రీకాంత్ రోడ్ల విస్తరణ ప్రారంభించారు. విశాఖలో ఈ సమయంలో కొన్ని ప్రార్థనా స్థలాల జాగా కాస్త పోతోంది. దీంతో వారు వైఎస్ దగ్గరకు వెళ్లారు. వైఎస్‌కు ఆసక్తి వున్న వర్గాలు అవి. అదే చెప్పి, ఆపమని కోరారు. వారు దానికి వైఎస్ సమాధానం.." మనం ఇబ్బంది పడినా పరవాలేదు. కుర్రాడు మంచి పనులు చేస్తున్నాడు.. చేయ నివ్వండి" దటీజ్ నాగులాపల్లి శ్రీకాంత్ అంత సమర్థుడు కనుకే చంద్రబాబు కీలకమైన సిఆర్డీఏ కమిషనర్‌గా ఆయనను నియమించారు. కానీ శ్రీకాంత్ అంటే సీతయ్య.. ఎవరి మాటా వినడు. అది చంద్రబబైనా.. అయితే ఇప్పుడు బదిలీయే బహుమానం. అన్నట్లు పదమూడేళ్ల క్రితం రాజమండ్రి గోదావరి పుష్కరాలలో ఒక్క తొక్కిసలాట కూడా లేకుండా జరిపినపుడు కూడా అక్కడున్నది ఇదే నాగులాపల్లి శ్రీకాంత్ నే.

# ముస్లింల అభ్యున్నతికి పాటుపడతాం : చంద్రబాబు

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** ముస్లింలు అన్ని రంగాలుగా అభివృద్ధి చెందే విధంగా పైకి తెస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలోని రైల్వే పశ్చిమ బుకింగ్ వద్ద ఉన్న షాజహూర్ ముషాఫిర్‌ఖానా నూతన నిర్మాణానికి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ రైల్వే స్టేషన్ పక్కనే ముషాఫిర్‌ఖానా అంద విహీనంగా కనిపిస్తోందని, దానికి నూతన శోభ తేవాలని కొత్త భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. 12 నెలలో ఐదు అంతస్తుల భవనం నిర్మించి మళ్లీ తానే ప్రారంభించడానికి వస్తానని చెప్పారు. రాష్ట్రంలో ఉర్దూను రెండో భాషగా ప్రకటించిన ఘనత తెదేపాకే దక్కుతుందన్నారు. సచార్ కమిటీ నివేదిక ఆధారంగా ముస్లింలు పేద కులమని, వారి సంక్షేమానికి పాటుపడాలని సూచించిందని, దాని ప్రకారం ముస్లింలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నామని, ఐఐటీ, ఐఏఎస్ వంటి కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మసీదుల్లో ఇమామ్‌లకు రూ.5 వేలు, మౌజన్లకు రూ.1.30 కోట్లు కేటాయించామన్నారు. పార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని మాట్లాడుతూ పాతబస్తీలో పుష్కరాల నిధులు రూ.200 కోట్లు వెచ్చింది. అభివృద్ధి చేస్తున్నామని, డ్రెయిన్లు, మెట్లు మరమ్మతులకు 180 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. పాతబస్తీ కొత్త నగరంగా రూపుదిద్దుకుంటుందన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ మాట్లాడుతూ ముస్లింల అభ్యున్నతికి చంద్రబాబు పూర్తి స్థాయిలో పని చేస్తున్న సీఎంగా అభివరిచారు. ముస్లింలకు రాష్ట్ర కేబినేట్, నామినేటెడ్, ఇతర రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రత్తిపాటి పుల్లారావు, నారాయణ, కొల్లు రవీంద్ర ఎమ్మెల్యేలు బోండా ఉమా మహేశ్వరరావు, చాంద్‌బాషా, శాసనమండలి సభ్యుడు బుద్దా వెంకన్న, నాయుకులు నాగుల్‌మీరా, మహ్మద్ పతావుల్లా, కలెక్టర్ బాబు, నగరపాలక సంస్థ కమిషనర్ వీరపాండ్యన్, మైనార్టీ శాఖ కమిషనర్ ఇక్బాల్, బచ్చుల అర్జునుడు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

**జలీల్‌ఖాన్ తెగువని మెచ్చుకోవాల్సిందే...**

విజయవాడలో జరిగిన ఓ అధికారిక కార్యక్రమంలో, మైనార్టీలందరి సమక్షంలో జలీల్‌ఖాన్ మంత్రి పదవి అంశాన్ని లేవనెత్తడంతో చంద్రబాబు షాక్‌కి గురయ్యారు. 'మైనార్టీ శాఖల్లాంటివి ఇచ్చి చేతులు దులుపుకుంటారేమో, ప్రాధాన్యత గల శాఖ మైనార్టీలకు కేటాయించాలి..' అని డిమాండ్ చేయడం చంద్రబాబుకి ఇంకా పెద్ద షాక్. 'నాకే ఆ మంత్రి పదవి కావాలి..' అని చెప్పకుండా, లాజికల్‌గా చంద్రబాబుకి జలీల్‌ఖాన్ షాకిచ్చేసరికి, టీడీపీ శ్రేణులూ అవాక్క య్యాయి. ఈ విషయంలో జలీల్‌ఖాన్ తెగువని మెచ్చుకోవాల్సిందే.

# హజ్ యాత్రికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**హైదరాబాద్ :** హజ్ యాత్రికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. మక్కాలో యాత్రి కులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఏపికి, చెందిన 2050 మంది హజ్ యాత్రికులకు అందుబాటులో వుండడానికి ఎనిమిది మంది ప్రభుత్వ ఉద్యోగులను వాలెంటీర్లను మక్కా పంపుతున్నారు. ఖాదిముల్ హుజ్జాజ్‌గా పేర్కొనే ఈ చైర్మన్ జనాబ్ అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జిల్లా హజ్ కమిటీలు, ఖాదిముల్ హుజ్జాజ్ సభ్యులతో హైదరాబాద్‌లోని హజ్‌హౌస్‌లో బుధవారంనాడు సమావేశం జరిగింది. హజ్ యాత్రికుల సౌకర్యం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. హజ్ యాత్రికులకు మక్కా, మదీనాలో సేవ చేయడానికి హజ్ కమిటీ తరపున వెళ్ళే ఎనిమిది మందికి ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చారు. యాత్రికులకు సేవ చేయకుండా స్వంత పనుల్లో ఖాదిముల్ హుజ్జాజ్ బిజీ అయితే వారిపై కఠిన చర్య తీసుకోవడంతో పాటు వారిపై ఖర్చు పెట్టనున్న 2లక్షల 28 వేల 710 రూపాయలు రికవరీ చేస్తామని హజ్ కమిటీ చైర్మన్ మోమిన్ అహ్మద్ హుస్సేన్ హెచ్చరించారు. హజ్ యాత్రికుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది మంది వాలెంటర్లను పంపిస్తోంది. వారిని ఖాదిముల్ హుజ్జాజ్ ప్రతి రోజు ఏపి హజ్ కమిటీకి నివేదిక ఇవ్వాలని హజ్ కమిటీ చైర్మన్ మోమిన్ అహ్మద్ హుస్సేన్ ఈ సమావేశంలో ఆదేశించారు. హజ్ యాత్ర చేయడానికి ఆంధ్రప్రదేశ్ నుంచి 3 వేల 260 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఏపికి కోటా వచ్చింది.2049, కొంత మంది ప్రయాణం రద్దు చేసుకోవడం వల్ల 199 మంది వెయిటింగ్ లిస్ట్‌లో వున్న వారికి హజ్‌యాత్ర చేయడానికి అవకాశం లభించింది. 75 ఏళ్ళ పైబడిన హజ్ యాత్రికులు వీరిని ఎ క్యాటగిరి అంటారు. వీరు 145 మంది ఉన్నారు. వీరితో పాటు వరుసగా మూడు సార్లు హజ్ యాత్ర కోసం దరఖాస్తు చేసుకొని డ్రాలో రాని వారు నాలగవ సారి దరఖాస్తు చేసుకున్న వారు 48 మంది మొత్తం 193 మంది డ్రాతో సంబంధం లేకుండాహజ్ యాత్ర చేయడానికి అవకాశం లభించింది. ఈ ఏడాది ఏపి నుంచి 1704 పురుషులు,1,556 మంది మహిళలు రెండేళ్ళలోపు ఒక చిన్నారి హజ్ యాత్రకు వెళ్తున్నారు. క్యాటగిరికి సంబంధించి 2లక్షల 28 వేల 710 రూపాయలు, అజీజియా క్యాటగిరికి లక్షా 94 వేల 810 రూపాయలు హజ్ యాత్రికులు చెల్లించారు. ఆగస్టు 21 నుంచి 28 వ తేది వరకు హజ్ విమానాలు హైదరాబాద్ నుంచి వెళ్తాయి. హైదరాబాద్ హజ్‌హౌస్‌లో విమాన ప్రయాణానికి బయలుదేరేటప్పుడు ప్రతి యాత్రికుడికి 2 వేల 100 సౌద్ రియాల్ ఇస్తారు. మక్కా వెళ్ళిన తరువాత సిమ్ కార్డు ఇస్తారు. ఇండియా నుంచి 35 వేల మందికి హజ్ యాత్రలో రైలులో ప్రయాణం చేసే సదుపాయం సౌదీ ప్రభుత్వం కల్పించింది. అయితే బస్ టోకెన్ పొందిన వారు బస్‌లో, ట్రైన్‌లో హజ్ ఐదురోజుల్లో ప్రయాణం చేయాల్సి ఉంటోంది. 30లక్షలకు పైగా హజ్ యాత్రికులు. రద్దీ ఎక్కువగా ఉంటోంది. కాబట్టి మక్కాలో హజ్ యాత్రికులు తప్పనిసరిగా గుర్తుంచుకోవాల్సిందేమిటంటే శుక్రవారం నమాజ్ కోసం కాబా గృహానికి ఉదయం 10గంటల ముందే చేరుకోవాలి. జమ్మా నమాజ్ అయిన తరువాత ఎవ్వరూ బయటికి రావద్దు.

## హజ్ యాత్రకు 22 మందికి అవకాశం

**రాజధాని ప్రతినిధి-రాయపూడి:** ఆంధ్రప్రదేశ్ నుండి హజ్ యాత్రకోసం ధరఖాస్తు చేసుకొని వెయిటింగ్ లిస్టులో ఉన్న 22 మందికి అవకాశం లభించింది. వెయిటింగ్ లిస్టులో 200 నుండి 222 వరకు ఉన్న దరఖాస్తు దారులు మొదటి విడత రుసుము చెల్లించిన రశీదు, పాసుపోర్ట్ కలర్ ఫోటో, మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌లను ఆగస్టు నాల్గోవ తేదీలోపు అందచేయాలని ఏపీ హజ్ కమిటీ చైర్మన్ మోమిన్ అహ్మద్ హుస్సేన్ తెలిపారు.

# డా. కలాంకు ఘన నివాళి



**రాజధాని ప్రతినిధి-రామేశ్వరం :** మాజీ రాష్ట్రపతి డా.ఏపీజే అబ్దుల్ కలాం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన సొంత పట్టణం రామేశ్వరంలో కలాం నిలువెత్తు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రజల రాష్ట్రపతిగా గుర్తింపు పొందిన కలాంకు నివాళిగా రామేశ్వరాన్ని 'అమృత' నగరాలు జాబితాలో చేర్చినట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కలాం లేని లోటు తీర్చలేనిదని ప్రధాని మోడీ నివాళులర్పించగా మాజీ రాష్ట్రపతికి నివాళిగా కొన్ని నిబంధనలు సడలించి రామేశ్వరాన్ని అమృత్ పథకంలో చేర్చామని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖమంత్రి ఎం. వెంకయ్య నాయుడు చెప్పారు. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ రక్షణమంత్రిత్వశాఖ, పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఇక్కడ జరిగిన కార్యక్రమంలో కలాంకు అనేకమంది శ్రాద్ధాంజలి ఘటించారు. కలాం విగ్రహాన్ని వెంకయ్యనాయుడు ఆవిష్కరించగా రక్షణమంత్రి మనోహర్ పారికర్, మరో మాజీ రాష్ట్రపతి డా.ఏపీజే అబ్దుల్ కలాం నుంచి దూరమై ఏడాది గడిచింది. ఆయన లేనిలోటు ఎవరూ తీర్చలేనిది. ఆ మహా మనిషికి గొప్ప నివాళి అర్పిస్తున్నాను' అని మోడీ ట్వీట్ చేశారు. కలాం మన నుంచి దూరమయ్యారంటే ఇంకా నమ్మలేకపోతున్నామని వెంకయ్యానాయుడు వ్యాఖ్యానించారు. కలాం ఎప్పటికీ మన వెంటే ఉంటాయని నివాళి అర్పించారు. రామేశ్వరాన్ని అమృత పట్టణాల్లో చేర్చడంపై స్పందిస్తూ వాస్తవంగా లక్షమందికి పైగా జనాభా ఉన్న పట్టణాలనే అమృత పథకంలో చేర్చామని, 45 వేల మంది జనాభా గల ఆ పట్టణాన్ని చేర్చడం ద్వారా డా.కలాంకు ఘన నివాళి అర్పించినట్టు ఉంటుందన్నారు.

## గజిబిజిగా మారిన

# అందరికీ ఇళ్ల పథకం

**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** ఆర్భటంగా ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అందరికీ ఇళ్ల పథకం ఎటూ తేలకుండా ఉంది. 2020 నాటికి రాష్ట్రంలో 6 లక్షల ఇళ్లను నిర్మించి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యం నీరు కారిపోయేలా ఉంది. ఈ పథకంలో రాష్ట్ర ప్రభుత్వ పథకాన్ని కూడా కలిపివేయాలని నిర్ణయించడమే ఇళ్ల నిర్మాణానికి జాప్యం కలుగుతోందని అధికార వర్గాలు తెలియచేస్తున్నాయి. ఈ పథకానికి సంబంధించిన ఫైలు ఆర్థిక, గృహనిర్మాణ తదితర శాఖల మధ్య నెలలు కాలాలుగా అటూ ఇటూ తిరుగుతోంది. ఆర్థికంగా బలహీన వర్గాల వారికోసం 5 సంవత్సరాల్లో 4 లక్షల ఇళ్లను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం మొదట ప్రణాళికను రచించింది. అయితే ఈ పథకాన్ని ప్రస్తుతం సవరించారు. నిర్ణయించానట్లుగా రాష్ట్ర గృహనిర్మాణ అదికారవర్గాలు తెలియచేశాయి. ఈ పథకాన్ని పరిశీలించిన కేంద్రం మొదటి దశగా 50 వేల గృహాల నిర్మాణానికి మంజూరు చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాగ్రెస్ ప్రభు త్వం చేపట్టిన ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం కింద లక్షన్నర ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. అయితే ఈ పథకం వివిధ దశల్లో అగిపోయింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం కింద 300 చదరపు అడుగులు, 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇళ్లను నిర్మించాలని ప్రతిపాధించారు. ఒక్కొక్క ఇంటికి రూ.2.90 లక్షలు ఖర్చు చేయాలని కూడా నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీలకు నిర్మించే ఇళ్లకు రూ.1.8 లక్షల సబ్సిడీని ప్రభుత్వం అందిస్తోంది. అలాగే ఆర్థికంగా బలహీన వర్గాలయిన వాటికి గ్రామాల్లో నిర్మించే ఇళ్లకు రూ.1.2 లక్షలు సబ్సిడ అందచేస్తారు. ఇళ్ల నిర్మాణానికి అయ్యే కర్చులో లక్షా పదివేల రూపాయలను బ్యాంకులు లబ్ధిదారులకు రు ణంగా ఇస్తాయి. పట్టణ ప్రాంతాల్లో రూ.5.5 లక్షల వ్యయంతో నిర్మించే గృహాలను పబ్సిడీగా రూ.2 లక్షలు లబ్ధిదారులకు ప్రభుత్వం అంద చేస్తుంది. ఇందిరమ్మ గృహనిర్మాణం పథకం కింద చేపట్టిన గృహ నిర్మాణంలో చోటు చేసు కున్న అవకతవతలను గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఆర్థికంగా బలహీన వర్గాలకు నిర్మించే ఇళ్ల పథకంలో తీవ్ర జాప్యం ఏర్పడింది. రాష్ట్ర ఆర్థిక శాఖ ఫైలును ఆమోదిం చేవరకు ఈ పథకం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే లాగే ఉండిపోయేలా ఉంది.

# 19 శాతం ఇళ్లలోనే పల్స్ సర్వే

- 1.48 కోట్ల ఇళ్ళకుగాను ఇప్పటికి 14.35 లక్షల ఇళ్ళలో పూర్తి
- 24 రోజులైనా వేగం పుంజుకోని ప్రజా సాధికార సర్వే
- 31వ తేదీతో ముగియనున్న తొలివిడత

**రాజధాని (గుంటూరు) :** రాష్ట్ర ప్రభుత్వం ఫైలెట్ ప్రాజుక్టుగా చేపట్టిన ప్రజా సాధికార సర్వే ఆశించిన పురోగతి సాధించకపోవడం పాలకులను ఆలోచనలో పడేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 1.48 కోట్ల ఇళ్ళలో తొలి విడత సర్వేను ఈ నెల 8వ తేదీన ప్రారంభించారు. మరో మూడు రోజుల్లో తొలివిడత పూర్తికావస్తున్నా ఇప్పటి వరకూ కేవలం 10 శాతం ఇళ్ళలో మాత్రమే సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఒక్కో ఎన్యూమరేషన్ బ్లాక్‌కు 430 నుంచి 460 ఇళ్ళ వరకూ ఉంటాయి. ప్రతి ఇంటి వద్ద యజమాని వివరాలన్నీ నమోదు చేసుకోవడంతో ఎక్కువ సమయం పడుతుందని ఎన్యూమరేటర్లు చెబుతున్నారు. ప్రతి జిల్లాలో రోజుకు 30 వేల ఇళ్ళ సమాచారం అప్‌లోడ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా సగటున 15 వేల నుంచి 17 వేలలోపే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. సర్వే ప్రారంభించి 20 రోజులు పూర్తయినా ఇప్పటి వరకూ 14.35 లక్షల ఇళ్ళలోని 40,40,580 మంది ప్రజల వివరాలు సేకరించారు. కొన్ని ఇళ్ళ యజమానులు సరైన సమాచారం ఇవ్వడం లేదని తెలుస్తుంది. వారి ధృవీకరణ పత్రాలు చూపాలని ఎన్యూమరేటర్‌లు కోరుతున్నా వారు స్పందించకెపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సర్వేలో అతి తక్కువ ఇళ్ల నమోదు చేసిన జిల్లాగా గుంటూరు చివరి స్థానంలో నిలిచింది. కొన్నిచోట్ల సర్వే బాధ్యతలు స్వీకరించేందుకు సిబ్బంది ముందుకు రావడం లేదని సమాచారం. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఇలా సర్వే బాధ్యతలు చేపట్టని 80 మందికి చార్జి మెమోలు ఇచ్చిన ఘటనలు ఉన్నాయి. సర్వర్‌తోనే సమస్యలు సర్వే ముందుకుసాగకపోవడానికి సర్వర్ సమ్యలే ప్రధాన కారణంగా చెబుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులు సర్వర్ సమస్యలను ఎరకవు పెట్టారు. దీంతో అన్ని జిల్లాలో సర్వర్ సామర్థ్యం పెంచి సర్వేను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఎన్యూమరేటర్‌లకు ఇచ్చిన ట్యాబ్‌లలో 4జీ సిమ్‌కార్డులను అమర్చడంతో ఏజన్సీ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లోను ట్యాబ్‌లు పనిచేయకపోవడం మరో సమస్యగా మారింది. ఈ ప్రాంతాల్లో ఉన్నతాధికారుల అనుమతితో ఎన్యూమరేటర్‌లు ఇంటింటికి వెళ్ళి వివరాలు సీఎం కుటుంబ వివరాలు ప్రకటించకపోతే... ప్రజా సాధికార సర్వేను ఈ నెల ఎనిమిదో తేదీన లాంఛనంగా గుంటూరు జిల్లా ఉండవల్లిలోని తన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్యూమరేటర్‌లకు వివరాలు ఇచ్చి ప్రారంభించారు. ఈ సమయంలో చంద్రబాబుతోపాటు కుమారుడు లోకేష్ వివరాలు మాత్రమే నమోదు చేయడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. కుటుంబంలోని ఇతర సభ్యుల వివరాలతోపాటు ఇతర సమాచారం అందజేయలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. కుటుంబంలోని ఇతర సభ్యుల వివరాలతోపాటు ఇతర సమాచారం అందజేయలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. స్వయంగా ముఖ్యమంత్రే సర్వేకు అన్ని



వివరాలు ఇవ్వకపోకుండా కేవలం పేర్లు నమోదు చేసుకుని ఎన్యూ మరేటర్‌లను పంపేయడంతో సామాన్య ప్రజలు ఎలా వివరాలు తెలియజేస్తారని ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తునారు. దీనికి తోడు వైసీపీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొందరు సర్వేను వ్యతిరే రేకించండి, వ్యక్తిగత వివరాలు చెప్పవద్దంటూ విజ్ఞప్తి చేస్తుండటంతో యజమానులు కొందరు జంకుతున్నారు.

## పోలీస్ స్టేషన్ పరిధిలో 10వేల మొక్కలను నాటుతాం!



ఉండి హైస్కూలు గ్రౌండ్‌లో ఎమ్మెల్యే శివతో కలిసి మొక్కలు నాటుతున్న భీమవరం సిఐ జయసూర్య

**తాళం హనుమంతరావు,ఉండి(రా.వా) :** ఉండి.సిఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్న హరితాంధ్ర ప్రదేశ్ సాధనకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 10వేల మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకుంటామని భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇనస్పెక్టరు జయ సూర్య ప్రకటించారు. ఉండిలోని పురాతన హైస్కూల్ గ్రౌండ్‌లో మొక్కలను నాటే కార్యక్రమంలో ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజుతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉండి ఎమ్మెల్యే శివ, సిఐ జయసూర్య, ఉండి ఎంపిపి దలియ లక్ష్మి, జడ్‌పిటిసి కరిమెరక సత్య వెంకట తులసి, డివైఈవో మద్దూరి సూర్యనారాయణమూర్తి, ఉండి సర్పంచ్ ముదునూరి విజయకృష్ణరాజు,హెచ్‌ఎం ముదునూరి శివ రామరాజు తదితర ప్రముఖులు మొక్కలను నాటి నీరు పోసి వాటి సంరక్షణకు ట్రీగార్డులను అమర్చారు. ఈసందర్భంగా సిఐ జయ సూర్య మాట్లాడుతూ ఉండి ఎమ్మెల్యే శివ ఏడాది క్రితమే రోడ్లు, కాలువ గట్లు, పెరట్లో, ప్రభుత్వ కార్యాలయాల వద్ద మొక్కలను నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా చేసి ఆదర్శప్రాయుడుగా నిలిచారన్నారు. ఆర్గానిక్ కూరగాయలు, ఆకు కూరలను పెరట్లో పెంచేందుకు లక్షలాది రూపాయలను వెచ్చించి విత్తనాల కిట్స్‌ను పంపిణీ చేసి మార్గదర్శిగా నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు వై దుర్గాకిశోర్, ఎంపిడివో వీరమల్లు రెడ్డియ్య, ఉండి ఎస్సై మంతెన రవి వర్మ, కాళ్ల ఎస్సై ప్రసాదరావు, ఆకివీడు ఎస్సై, పాలకోడేరు ఎస్సైలు, సిబ్బందితో బాటు ప్రజాప్రతినిధులు ఉండి ఏఎంసి చైర్మన్ కొత్తపల్లి గోపాలకృష్ణరాజు, మండల జుత్తిగ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆతిథ్యానికి మేరీ'మాత' హైస్కూల్



రాజధాని శంకుస్థాపన సందర్భంగా మేరిమాత హైస్కూల్‌లో బస చేసిన పోలీసులు (ఫైల్ ఫోటో)

**రాజధాని ప్రతినిధి-తుళ్ళూరు :** రాజధాని ప్రాంతం, మండల కేంద్రమైన తుళ్ళూరులోని మేరీమాత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆతిథ్యానికి చిరునామాగా మారింది. తుళ్ళూరును రాజధాని కేంద్రంగా ప్రకటించాక మేరిమాత స్కూల్ ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాలకు వేదికైంది.విశాలమైన ఆవరణ, తరగతి గదులతో పాటు ఇతర సౌకర్యాలు ఉండడంతో కార్యక్రమాల నిర్వహణతో ప్రభుత్వం ఆసక్తి కనబరుస్తోంది.ఆగష్టు 12 వ తేది నుంచి 23 వ తేది వరకు పుష్కరాలు జరగనున్నండంతో కృష్ణానదిలో నిర్మించిన పుష్కర ఘాట్లల్లో పవిత్ర స్నానామాచరించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చే యాత్రికులు, ఉద్యోగులకు వసతి కల్పించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా కృష్ణా, గుంటూరు జిల్లాలోని పాఠశాలలో, కళాశాలల్లో యాత్రీకులకు బస కల్పించేందుకు ప్రయత్నాలు జరుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో భాగంగా కృష్ణా నది తీరానికి సమీపంలో ఉన్న మందడం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, గోల్డెన్ రూల్ హైస్కూల్, వెంకటపాలెంలోని గ్లోబల్ హైస్కూల్‌తో పాటు తుళ్ళూరులోని మేరీమాత హైస్కూల్‌లో యాత్రికులు, ఉద్యోగులకు బస కల్పించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం 2015 జనవరి 1 వతేదిన మేరీమాత హైస్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల సమక్షంలో వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు.అదే ఏడాది మార్చిలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలతో పాటు పంచాయితీరాజ్ దినోత్సవము, జూన్ 21 న జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం జరగగా రాజధాని శంకుస్థాపనకు దేశ ప్రధానితోపాటు అతిరధ మహారధులు హాజరు కావడంతో భద్రతా చర్యల్లో భాగంగా పెద్ద ఎత్తున పోలీసులను మోహరించారు. ఈ సందర్భంలో పోలీసులకు మేరిమాత హైస్కూల్‌లో వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారికి సైతం మేరీమాత స్కూల్ ఆతిథ్యం ఇచ్చింది.ఈ నేపథ్యంలో పుష్కరాల సందర్భంగా వచ్చే యాత్రికులు, ఉద్యోగులకు మేరీ మాత హైస్కూల్ మరోమారు ఆతిథ్యం ఇవ్వనుందన్న ప్రచారం జరుగుతోంది.

## ఏఎంసీలో అట్టహాసంగా 'వనం-మనం'



ఏఎంసిలో మొక్కలను నాటుతున్న ఉండి ఎమ్మెల్యే శివ, చైర్మన్ కృష్ణరాజు

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా.):** ఉండి అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో వనం-మనం కార్యక్రమంలో భాగంగా ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజుతో కలిసి ఉండి ఏఎంసి చైర్మన్ కొత్తపల్లి గోపాల కృష్ణరాజు మొక్కలు నాటారు.

ఈసందర్భంగా విద్యార్థులు మొక్కలు పెంచ వలసిన ఆవశ్యకతను ప్రజలకు వివరించేలా మొక్కలను చేతబూని ప్రదర్శన నిర్వహించారు. చెట్లు-ప్రగతికి మెట్లు, పచ్చదనాన్ని కాపాడు కుందాం- వాతా వరణాన్ని రక్షించు కుందాం అంటూ బేనర్లను ప్రదర్శించారు. ఏఎంసి ఆవరణలో ఉండి ఎమ్మెల్యే శివ, చైర్మన్ కృష్ణరాజు, ప్రజాప్రతినిధులు మొక్కలను నాటారు. కొబ్బరి, వేప, గానుగ, నిమ్మ, నారింజ, మామిడి, జామ రకం మొక్కలను పంపిణికి సిద్ధం చేసారు. ఈకార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.10లక్షలతో పైప్‌లైన్‌కు శంకుస్థాపన



పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఉండి ఎమ్మెల్యే శివరామరాజు

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా.):** ఉండి ఒకటవ వార్డు పడవల వాని పేటలో రూ10లక్షల ఎస్‌డిపి నిధులతో నూతనంగా పైప్‌లైన్ నిర్మాణ పనులకు ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు శుక్రవారం శంకు స్థాపన చేసారు. అనంతరం ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ ఉండి ఒకటవ వార్డు ఉండి ప్రధాన కాలువ పక్కన ఉన్నందున నీరు పుష్కలంగా లభిస్తున్నందున జాప్యం జరిగిందన్నారు. పంచాయితీ ఈసమస్యను తన దృష్టికి తెచ్చిన వెంటనే నిధులను మంజూరు చేసానన్నారు. పెరుగుతున్న గ్రామ జనాభాను దృష్టిలో పెట్టుకుని నీటి కొరత ఏర్పడకుండా అవసరమైన సంపులను, ఫిల్టరు బెడ్డులను నిర్మించామన్నారు. శివారున ఉన్న ప్రాంతాలకు నీటి సమస్య ఏర్పడకుండా పైప్‌లైన్లు విస్తరించామన్నారు. అదనపు ఓహెచ్ ఎస్ఆర్‌లను నిర్వహించుకోవడానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు.. ఈకార్యక్రమంలో ఆర్‌డబ్లుఎస్ డిఈ గిరి, జేఈ తానింకి శ్రీనివాస్, సురేష్, ప్రజాప్రతినిధులు సర్పంచ్ ముదునూరి విజయకృష్ణరాజు, ఎంపిటిసిలు మోపిదేవి మంగమణిశ్రీనివాస్, కాగిత బుజ్జి, మెంబరు లంక ప్రకాష్, భూపతిరాజు హరి నాధ్‌రాజు, ఎంపిడివో రెడ్డియ్య పాల్గొన్నారు.

## పేరంటాలమ్మను దర్శించిన ఉండి ఎమ్మెల్యే శివ



వెలివర్రులో అమ్మవారికి పూజలు చేస్తున్న ఉండి ఎమ్మెల్యే శివ

**తాళం హనుమంతరావు, ఉండి( రా.వా.) :** ఉండి వెలివర్రు గ్రామ దేవత శ్రీవీర పేరంటాలమ్మ వారిని శుక్రవారం ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. తొలుత ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో ఆలయ కమిటీ చైర్మన్ కళ్ళేపల్లి సతీష్‌రాజు, దేవాదాయశాఖ ఈవో తోట శ్రీనివాసరావులు స్వాగతవ పలికారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న ఆలయ పనులను గురించి ఈవోను ఎమ్మెల్యే ఆరా తీసారు. ఆలయ ప్రాంగణంలో బేబీ చిప్స్‌తో చేసిన పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి తీసుకోవలసిన పనులను చైర్మన్, ఈవో, పాలకవర్గం సభ్యులతో కలిసి చర్చించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కలను నాటి పూజలు జరిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దుర్గారావు, ఎంపిటిసి నరిసె భారతి, దండు సుబ్బరాజు, సానబోయిన దుర్గారావు, డ్వాక్రా మండల సమాఖ్య అధ్యక్షురాలు అనంతలక్ష్మి, తెలుగు మహిళా సంఘం అధ్యక్షురాలు వత్సవాయి సుజాత సూర్యనారాయణరాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## రేషన్ డీలర్స్ కమీషన్ పెంపు



**హనుమాన్‌జంక్షన్ కె రమేష్‌బాబు రాజధానివార్తలు :** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్స్ కమీషన్ క్వింటాల్‌కు రూ 20 నుండి రూ 70 కు పెంచిన సందర్భంగా గన్నవరం శాసనసభ్యులు డా:వల్లభనేని వంశీమోహన్ కు రేషన్ డీలర్లు కృతజ్ఞతలు తెలిపి శాలువాలతో సత్కరించారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి పరిటాల సునీత,బాపులపాడు మండల యమ్.పి.పి తుమ్మల కోమలి,మండల టి.డి.పి అధక్షులు చెన్నుబోయిన శివయ్య కు బాపులపాడు రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధక్షులు ఆర్నెపల్లి శేఖర్,డీలర్స్ కృతజ్ఞతలు తెలియజేసినారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

### - ట్రస్ట్ ఛైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్



పిల్లలకు నోట్ బుక్స్ అందిస్తున్న వీరమాచనేని

**హనుమాన్‌జంక్షన్ కె రమేష్‌బాబు రాజధానివార్తలు :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్ అన్నారు. బాపులపాడు మండలములోని ఆరుగొలను గ్రామమునందు 3వ వార్డులోని యమ్.పి.పి స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్,పలకలు పెన్నులు అందజేసారు.ఈ సందర్భంగా సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చదవాలని,ప్రభుత్వం అందించే ఉచిత విద్యను ఉయోగించుకోవాలని ప్రభుత్వ పాఠశాలల బలోపేతం గురించి తెలియజేసారు.ఈ కార్యక్రమానికి బాపులపాడు యమ్.ఇ.ఓ సుభాష్ చంద్రబోస్,సర్పంచ్ ఊబ వెంకటేశ్వరరావు,బేత శ్రీనివాసరావు,హెచ్.ఎమ్ పర్వతనేని పద్మజాకుమారి,పంచకర్ల శారద తదితరులు పాల్గొన్నారు.

## బాపులపాడులో వనం-మనం



**హనుమాన్‌జంక్షన్ కె రమేష్‌బాబు రాజధానివార్తలు :** వనం మనం కార్యక్రమంలో భాగంగా బాపులపాడు గ్రామ సర్పంచ్ కాకాని అరుణ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ నగర్‌లోని మండల కార్యలయము రోడ్డు నందు మొక్కలు నాటే కార్యక్రమము జరిగింది.సర్పంచ్ మాటాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిలో మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ కాకాని బాబు,వార్డు సభ్యులు కొల్లి శ్రీనివాసరావు,షేక్ మగ్బుల్,ఈ.ఓ కలపాల లక్ష్మి,హెల్త్ సూపర్ వైజర్ రీటాకుమారి,హెల్త్ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ వేలిముద్రలు పడనివారికి ఉచిత బస్సు

**హనుమాన్‌జంక్షన్ కె రమేష్‌బాబు రాజధానివార్తలు :** ఆధార్ వేలి ముద్రలు పడని వారికి గన్నవరం శాసనసభ్యులు వంశీమోహన్ బస్సు సౌకర్యం కల్పించారు.బాపులపాడు నుండి విజయవాడకు వెళ్లేందుకు ఉచితంగా బస్సును ఏర్పాటు చేశారు. ఆగష్టు1 న ఉ.8గం లకు ఆధార్ వేలిముద్రలు పడనివారు విజయవాడకు వెళ్ళే వెసులుబాటు కల్పించారు.ఆధార్ వేలిముద్రలు నమోదు కానివారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే వంశీమోహన్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు ఆధార్ అత్యవసరం అన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన కోరారు.

## మొక్కలను సంరక్షించండి



ఇంటర్ విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని వార్తలు ప్రతినిధి, కొయ్యలగూడెం:** వనం-మనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించి పెంచటం ద్వారా రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా రూపుదిద్దడానికి కృషి చేయాలని పోలవరం ఎంఎల్ఏ మొడియం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కొయ్యలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం జరిగిన వనం - మనం ఉత్సవంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. తొలుత కళాశాల ఇంటర్ విద్యార్థులతో వనం-మనం ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ సమతుల్యాన్ని పరిరక్షించటానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూపొందించిన మిషన్ హరితాంధ్రప్రదశ్ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములై విజయవంతం చేయాలని ఆయన కోరారు. శుక్రవారం ఒక్కరోజు పోలవరం నియోజకవర్గంలో లక్షా 25 వేల మొక్కలు నాటడం జరిగిందని శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర మహిళా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్ల మేఘలాదేవి, జడ్పీ ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ, ఎఎంసి ఛైర్మన్ పారేపల్లి రామారావు, వైస్‌ఛైర్మన్ నందిన సతీష్, చెన్నారావు. ఎంపిటిసి సభ్యులు, పార్టీ నాయకులు పరిమి రాంబాబు, మట్టా లక్ష్మీపతి, బెల్లాన శ్రీనివాస్, ముప్పనాపల్లి వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విల్సన్, తహశీల్దారు సిహెచ్ మహేశ్వరి, వ్యవసాయాధికారి పార్వతి, ఎపివో అలీ తదితరులు పాల్గొన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని ఇక్కడకు వచ్చారు. తర్వాత టి.నర్సాపురం, జీలుగుమిల్లి వెళ్ళి అక్కడ వనం- మనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.

## పాఠశాల రక్షణకు మొక్కలు నాటాలి



కొయ్యలగూడెం మండలం బోడిగూడెం యుపి స్కూల్ ఆవరణలో మొక్కలు నాటుతున్న మేఘలాదేవి, సర్పంచ్ శ్రీను

**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని వార్తలు ప్రతినిధి, కొయ్యలగూడెం :** పాఠశాల, కార్యాలయాల, గృహాల ఆవరణలచుట్టూ ప్రహరీగోడకు బదులుగా మొక్కలనే కంచెలుగా నాటి పచ్చదనాన్ని రూపొందించుకోవచ్చునని ఎపి మహిళా సహకార, ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్ల మేఘలాదేవి పేర్కొన్నారు. మండలంలోని బోడిగూడెం ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో మొక్కలకు హరిత కంచె మొక్కలను స్థానిక సర్పంచ్ శుక్లబోయిన శ్రీనివాస సత్యనారాయణతో కలిసి నాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎఎన్ శేషుకుమారి, అటవీశాఖ డిఆర్‌వో టివి అప్పారావు, కొయ్యలగూడెం రోటరీ క్లబ్ మాజీ అసిస్టెంట్ గవర్నర్ దారం సత్తిరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం గవరవరంలోని మేఘలాదేవి, గవరవరం వార్డు సభ్యులునల్లూరి గోపి తదితరులు మొక్కలు నాటారు. కొయ్యలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో పెంచిన నర్సరీ నుంచి ఆరోగ్యకరమైన, వివిధ జాతుల మొక్కలను ఈ కార్యక్రమాలకు అందజేస్తున్నట్లు డిఆర్‌వో అప్పారావు తెలిపారు.

## ఇక హరిత ఉద్యమం

**కావేటి హరీష్, రాజధా ప్రతినిధి, విజయవాడ:** 2029 నాటికి 40లక్షల హెక్టార్లలో చెట్లు పెంపకం చేపట్టి రాష్ట్రాన్ని మిషన్ హరిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. మంగళవారం విజయవాడలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో కార్యదర్శులు, విభాగాధిపతులతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడతూ రాష్ట్రంలో 36,915చదరపు కిలోమీటర్ల అటవీ విస్తీర్ణం ఉందని, 2029 నాటికి పచ్చదనాన్ని 50 శాతానికి పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజలు పెద్దఎత్తున మొక్కలు నాటేలా అధికారులు ప్రోత్సహించాలని. మొక్కలు నాటే ప్రాంతాలను భూములు, పాఠశాలలు, కాళాశాలు, కాలువలు, రహదారులు, రైల్వేలైన్లకు ఇరువైపులా మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హరిత ఆంధ్రప్రదేశ్ సాధన కోసం ప్రభుత్వశాఖలు, విధ్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, డ్వాక్రా సంఘాలు కలిసి వచ్చేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. తుఫాన్లు తట్టుకునే చెట్లను పెంచేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పుట్టే ప్రతి బిడ్డతో పాటు మొక్కను పెంచేలా ప్రోత్సహించాలన్నారు. గ్రామాల్లో నాటే మొక్కలకు నీటి సమ్యతలెత్తకుండా అధికారులు చూడాలని సూచించారు. ప్రతిశాఖ ఓ హార్టికల్చర్ అధికారిని నియమించుకోవడంతో పాటు, పచ్చదనం పెంపోందించేందుకు నర్సరీని నిర్వహించాలన్నారు. నిధులు ఎంత మేర సద్వినియోగం చేసుకుంటామనేదే ముఖ్యమని సీఎం అన్నారు.

నదుల ప్రాధాన్యతను చాటిచెప్పేందుకు కృష్ణా పుష్కరాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నదుల్ని ప్రేమించడం, అరాధించడం మన ఆచారమన్నారు. చరిత్రో ఎన్నడూ లేని విధంగా నదుల అనుసంధానాన్ని ఒక ఏడాదిలో పట్టిసీమ ద్వారా చేశామన్నారు. గోదావరి, పవిత్ర సంగమంతో కృష్ణమ్మ కొత్త రంగులో కనిపిస్తోందని, రైతులకు జల కళ కనిపిస్తోందన్నారు. నాలుగో పారిశ్రామిక విప్లవంలో టెక్నాలజీ, ఐవోటీ ప్రధాన పోషిస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రులు కె.వి.కృష్ణమూర్తి. నిమ్మకాయల చినరాజప్ప, మంత్రులు, ప్రధన కార్యదర్శి టక్కర్, హెవోడీలు, అధికారులు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు చెట్లే శ్రీరామరక్ష



**రాజధాని, ప్రతినిధి-చవ్వాకుల :** మానవళి మనుగడకు చెట్లే శ్రీరామరక్ష అని, అటువంటి చెట్లను ప్రజలందరు నాటి సంరక్షించాలని నత్త రామేశ్వరం గ్రామ సర్పంచ్ చవ్వాకుల లక్ష్మీ కోరారు. తద్వారా పర్వావరణాన్ని కాపాడి కాలుష్యం నుండి సమాజాన్ని రక్షించవచ్చని ఆమె అన్నారు. నత్త రామేశ్వరం గ్రామంలో 'వనం-మనం' కార్య క్రమానికి శ్రీకారం చుట్టి మొక్కలు నాటారు. స్కూల్ విద్యార్థుల చేత జనం కోసం వనం-వనం కోసం మనం అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ద్వారంపూడి సత్య నారాయణరెడ్డి, యమ్‌టిసి గోసాల. మాణిక్యం, గ్రామ కార్యదర్శి పొడదాసి. మోహనరావు, సామాజిక కార్యకర్త చవ్వాకుల. భరత కుమార్ ఉపాధ్యాయులు, వార్డు వెంచర్లు, కూనవరపు విజయ సబ్బెళ్ళ సీత,కొడాలి. లీలా పద్మావతి, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ యూనివర్సిటీ రిజిష్ట్రార్‌గా అప్పలనాయుడు

**కావేటి హరీష్, రాజధా ప్రతినిధి :** విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ సంబంగి అప్పలనాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. మూడు నెలల కిందటే నియామకం విషయం ప్రకటించినప్పటికి. రాజధానికి ప్రభుత్వ శాఖల తరలింపు నేపథ్యంలో జీవో విడుదలకు కొంత ఆలస్యంజరిగింది. అప్పలనాయుడు ప్రస్తుతం విశాఖలోని ఆంధ్రా మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. 1998లో ఆంధ్ర మెడికల్ కళాశాలలోనే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు.

## 'వనం-మనం' విజయవంతం చేయాలి

**తాళం హనుమంతరావు,ఉండి, (రా.వా.) :** సిఎం చంద్రబాబు ప్రారంభించిన వనం- మనం కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో జయప్రదం చేయాలని జిల్లా కలెక్టరు ఆదేశాలను ఇచ్చినట్లు ఉండి ఇన్‌చార్జి ఎంపిడివో వీరమల్లు రెడ్డియ్య అన్నారు. మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపిపి దలియ లక్ష్మి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసమావేశంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణతోనే మానవ మనుగడ

### - రాష్ట్ర మంత్రి పీతల సుజాత



కొయ్యలగూడెం మండలం సీతంపేట పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంత్రి సుజాత మొక్కలు నాటుతున్న దృశ్యం

**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని వార్తలు ప్రతినిధి, కొయ్యలగూడెం :** ఖాళీ ప్రదేశాలలో విస్తారంగా మొక్కలు పెంచటం ద్వారా రాష్ట్రం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా విలసిల్లుతుందని రాష్ట్ర భూగర్భ వనరులు, మహిళా, శిశు, వృద్ధుల సంక్షేమశాఖల మంత్రి పీతల సుజాత పేర్కొన్నారు. కొయ్యలగూడెం మండలం సీతంపేట పంచాయతీ కార్యాలయం ఆవరణలో స్థానిక ఎంఎల్ఏ మొడియం శ్రీనివాసరావు కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. రాష్ట్రాన్ని హరితవనంగా రూ పొందించే కార్యక్రమంలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఎంఎల్ఏ మొడియం శ్రీనివాసరావు, జడ్‌పి ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ, ఎఎంసి అధ్యక్షులు పారేపల్లి రామారావు, స్థానిక సర్పంచ్ చవటపల్లి కుమారి, ఎంపిటిసి సభ్యురాలు యడ్లపల్లి రత్తమ్మ, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పెనుమర్తి రామ్‌కుమార్ , పిఎసిఎస్ అధ్యక్షులు అల్లం నాగ తాతారావు, కేదాసు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## డిజిపి సాంబశివరావుకు మేఘలాదేవి అభినందనలు



**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని వార్తలు ప్రతినిధి, కొయ్యలగూడెం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డిజిపి నంబూరి సాంబశివరావును ఎపి మహిళా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్ల మేఘలాదేవి విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. సాంబశివరావు రాష్ట్ర ఆర్‌టిసి ఎండిగా ఉన్న సమయంలో గత ఏడాది కొయ్యలగూడెం ఆర్‌టిసి బస్‌స్టేషన్‌ను సందర్శించారని, కొయ్యలగూడెం బస్‌స్టేషన్‌ను మోడల్ బస్‌స్టేషన్‌గా దాదాపు రూ. 48 లక్షల నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయించారని, అందుకు డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను కలిసి ధన్యవాదాలు తెలిపినట్లు మేఘలాదేవి చెప్పారు.




# కృష్ణమ్మ పుష్కరాలు

## పుష్కరాలను ఘనంగా నిర్వహించాలి

– సీఎం. చంద్రబాబు



**రాజధాని ప్రతినిధి – విజయవాడ :** ప్రపంచమంతా అమరావతి రావాలనే భావన కలిగే రీతిలో కృష్ణా పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పుష్కరాలపై బుధవారం ముఖ్యమంత్రి నివాసంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు.దీనికి ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ విజయవాడను ప్రపంచంలోనే ఒక ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కావల్సిన అన్ని అనుకూల పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. గోదావరి కృష్ణా నదులను అనుసంధానించిన పవిత్ర సంగమాన్ని ఒక ప్రముఖ ప్రాంతంగా తీర్చి దిద్దుతామన్నారు. పుష్కరాల ప్రారంభోత్సవాన్ని అత్యంత ఘనంగా ప్రపంచ వ్యాప్తంగా చర్చించుకొనే రీతిలో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పుష్కరాల ప్రారంభోత్సం నాడు ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణా నదిలో హారతి కార్యక్రమానికి పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. అంతేకాక లేజర్ షో వంటి ఘనమైన ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. ఇందుకు గాను ప్రముఖ సినీ దర్శకులు బోయపాటి శ్రీనివాస్ సూచనలు. సలహాలను సీఎం కోరారు. ఈ సమావేశంలో ఐటీ సమాచార శాఖ మంత్రి డాక్టర్ పల్లె రఘునాద రెడ్డి ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి సతీష్ చంద్ర. సినీ దర్శకులు బోయపాటి శ్రీనివాస్.దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి జేవస్వీ ప్రసాద్. పుష్కరాల ప్రత్యేక అధికారి రాజశేఖర్. దేవదాయ శాఖ కమిషనర్ వైవీ అనురాధ. సమాచార శాఖ కమీషనర్ వెంకటేశ్వర్ ఎమ్మెల్సీ పాల్గొన్నారు.

## పుష్కర నగర్‌లు ఇక్కడ..

- మొత్తం 36, విజయవాడలోనే 20 ఏర్పాటు
- యాత్రికులకు ప్రత్యేక సదుపాయాలు
- ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ

**రాజధాని ప్రతినిధి – విజయవాడ :** పుష్కర యాత్రికులను ప్రధాన అతిథులుగా భావించి వారికి సౌకర్యవంతమైన, సులభతరమైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాగం చర్యలు తీసుకుంటోంది. కలెక్టర్ బాబు,ఏ ఆధ్వర్యంలో ఇందుకు ప్రణాళిక రూపొందించారు. సేవలు సక్రమంగా అందించేలా పుష్కరనగర్‌లను తీర్చిదిద్దుతున్నారు.

బెజవాడలో పుష్కరనగర్‌లు ఇవే..

పుష్కర స్నానాలు ఆచరించేందుకు విజయవాడ నగరం, గ్రామీణ ప్రాంతాల్లోన్ని ఘాట్లకు వచ్చే యాత్రికుల సౌకర్యార్థం కృష్ణాజిల్లాలో 36 పుష్కర నగర్‌లు ఏర్పాటుచేశారు. వీటిలో 20 పుష్కర నగర్‌లు విజయవాడలోనే ఉన్నాయి. రాజీవ్ గాంధీ పార్కు, పోలీస్ కంట్రోల్ రూమ్ ఎదురుగా పాత ఆర్టీసీ బస్టాండ్ వద్ద, పున్నమిఘాట్, భవానీఘాట్, సీతమ్మవారి పాదాల సమీపంలో, భవానీపురం లారీస్టాండ్, కనకదుర్గ వారధి సమీపంలోని ఉడాపార్కు, బందరురోడ్డు దూరదర్శన్ ఏరియాలో, పటమట స్క్రూబ్రిడ్జి సమీపంలో, వైవీ రావు ఎస్టేట్ ఎదుట ప్రాంతంలో, గుణదల రైల్వేస్టేషన్, మధురానగర్ రైల్వేస్టేషన్ వద్ద, కానూరు సిద్ధార్థ ఇంజినీరింగ్ రాలేజీ వద్ద, రాయనపాడులోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడాన్ వద్ద, గొల్లపూడిలో పద్మావతి కళ్యాణ మండపం ఎదురుగా, నల్లకుంట వద్ద పుష్కరనగ్‌ల నిర్మాణం చేపడు తున్నారు. పవిత్రసంగమం ఘాట్ల సమీపంలోని వీటీపీఎస్ ఏ కాలనీ గ్రౌండ్ వద్ద, ట్రక్ టెర్మినల్ వద్ద, డాక్టర్ జాకీర్ హుస్సేన్ కాలేజీ ఆవరణలో, కొండపల్లి జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో, డాన్‌బాస్కో హైస్కూల్ ఆవరణలో పుష్కరనగర్‌లు నిర్మిస్తున్నారు. ఇవన్నీ ప్రధాన రద్దీ ప్రాంతాలుగా నిర్మిస్తున్నారు. ఇవన్నీ ప్రధాన రద్దీ ప్రాంతాలుగా గుర్తించి ఏ-ప్లస్ పుష్కరఘాట్లకు సమీపంలో నిర్మిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రధాన ఘాట్‌లైన ముక్తేశ్వరపురం, వేదాద్రిలో కూడా రెండు పుష్కరనగర్‌లు నిర్మిస్తున్నారు. అవనిగడ్డ డిగ్రీ కళాశాల ఆవరణలో, మోపిదేవి వీసీ గురుకుల పాఠశాలలో, పెదకళ్లేపల్లి ఎస్‌డీఎన్‌డీఎస్ బాల నాగేశ్వరస్వామి గుడి వద్ద, భోగిరెడ్డిపల్లి గ్రామంలోని కరకట్ట, సుందరయ్యనగర్ వద్ద ఈ పుష్కరనగర్‌లు సిద్ధం చేస్తున్నారు.

**ఐదు శాటిలైట్ రైల్వేస్టేషన్లు :** రైళ్లలో వచ్చే యాత్రికుల సౌకర్యం కోసం విజయవాడ నగర పరిసరాల్లో ఐదు శాటిలైట్ రైల్వేస్టేషన్లు ఏర్పాటుచేశారు. నగరంలో ప్రధాన రైల్వే స్టేషన్‌తో పాటు రాయనపాడు, కృష్ణా కెనాల్, గుణదల, మధురానగర్‌లో ఈ శాటిలైట్ రైల్వేస్టేషన్లు ఉంటాయి.పుష్కరాలకు రైల్వే శాఖ 700 రైళ్లను ప్రత్యేకంగా వివిధ ప్రాంతాల నుంచి విజయవాడకు నడుపుతోంది.

**12 శాటిలైట్ బస్‌స్టేషన్లు :** వివిధ ప్రాంతాల నుంచి విజయవాడకు వచ్చే పుష్కర యాత్రికుల కోసం నగర పరిసరాల్లోని 12 ప్రాంతాల్లో శాటిలైట్ బస్ స్టేషన్లు ఏర్పాటుచేశారు. టికెట్లు కొనుగోలు చేసేందుకు ప్రత్యేక కౌంటర్లను ఆర్టీసీ ఏర్పాటు చేసింది.

**పుష్కర సౌకర్యాలపై వెబ్‌సైట్ :** జిల్లావ్యాప్తంగా ఉన్న పుష్కర ఘాట్లు, వాటికి సమీపంలోని పుష్కరనగర్‌లు, రైల్వేస్టేషన్లు, పవిత్రస్నానం ఆచరించే ఘాట్ల వివరాలను వెబ్ సైట్‌లో పొందు పరిచారు. ఈ కృష్ణా పుష్కర వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలో ఆవిష్కరిస్తారు.

**యాత్రికుల కోసం : ఏ-ప్లస్ ఘాట్లకు సమీపంలోని ప్రతి పుష్కర నగర్‌లో వెయ్యి నుంచి ఐదువేల మంది యాత్రికులు బస చేయొచ్చు. విద్యుద్దీపాలు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, నీటి వసతి, తాగునీరు, ఆహార పదార్థాల సరఫరా, పిల్లలకు పాలు, బస్సు, రైళ్ల టికెట్ జారీ కేంద్రాలు, సమాచారం కేంద్రం, సామాన్లు భద్రపరుచుకునే క్లాక్‌రూమ్‌లు, పూజా ద్రవ్యాల అమ్మకం వంటి పూర్థిస్తాయి సదుపాయాలు కల్పిస్తున్నారు. పుష్కరనగర్‌లకు అన్ని ప్రధాన స్నానఘాట్లకు కలుపుతూ మినీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు. ప్రతి మూడు నిమిషాలకు ఒక బస్సు బయల్దేరుతుంది. కేంద్రీకృత సమాచార వ్యవస్థ ద్వారా ఎప్పటికప్పుడు పుష్కరఘాట్ల వద్ద ఉన్న రద్దీని గుర్తిస్తూ తక్కువ రద్దీ ఉన్న ఘాట్లకు యాత్రికులను మళ్లించేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు.**


పెదపరిమి-తుళ్ళూరు మధ్య నిర్మిస్తున్న తారు రోడ్డు



## భద్రతా చర్యలు కట్టుదిట్టం

– అర్బన్ ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

**రాజధాని ప్రతినిధి – గుంటూరు :** కృష్ణా పుష్కరాలకు అర్బన్ జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధమైందని అర్బన్ జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి చెప్పారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని అర్బన్ సమావేశ మందిరంలో పుష్కరాల నిర్వహణపై మీడియాకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి మాట్లాడుతూ అర్బన్ పరిధిలోని సీతానగం పుష్కరనగర్‌లో 11 పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామన్నారు. ఉండవల్లి సెంటర్, గుర్రాల సావిడి, మణిపాల్ ఆస్పత్రి, డోలాస్‌నగర్, ఎయిమ్స్ పుష్కరఘాట్ వద్ద ఇవి ఉంటాయన్నారు. గుంటూరు నుంచి మంగళగిరి మీదుగా వెళ్లే భక్తులు పుష్కర స్నానాలు ఆచరించిన అనంతరం తిరిగి వేరే మార్గం ద్వారా వెనక్కి వచ్చేలా చర్యలు చేపట్టామని తెలిపారు. హైవేల్లో ట్రాఫిక్ జామ్ కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు వివరించారు.

**'ఏ' కేటగిరీలో రెండు ఘాట్లు**

జిల్లాలోని కృష్ణ పరీవాహక ప్రాంతాల్లో నాలుగు ఘాట్లు ఏ కేటగిరీలో ఉండగా, వాటిలో రెండు అర్బన్ పరిధిలో ఉన్నాయని ఎస్పీ వివరించారు. దీనిలో భాగంగా 360 మీటర్లు,90 మీటర్లు, 60 మీటర్లు కలిగిన ప్రధాన ఘాట్లపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. సీతా నగరం పుష్కరఘాట్, ఎయిమ్స్ వద్ద ఇవి ఉన్నాయని వివరించారు. వీఐపీలకు సంబంధించి ఇప్పటివరకు అర్బన్ పరిధిలో ఘాట్లు లేవని, ఒకవేళ నిర్వహించాల్సి వస్తే.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మహిళల కోసం ప్రత్యేక ఘాట్ ఏర్పాటుపై యోచిస్తున్నామని తెలిపారు.

**13 చెక్ పోస్టులు**

అర్బన్ పరిధిలో 13 చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ వివరించారు. వీటిద్వారా ట్రాఫిక్ మళ్లింపు, వారు వెళ్లాల్సిన రోడ్లు తదితర వివరాలను సిబ్బంది ప్రయాణికులకు తెలియ జేస్తారని పేర్కొన్నారు. అర్బన్ పరిధిలో పుష్కరాల కోసం 3వేల మంది సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు.

**85 సీసీ కెమెరాలు.. ఎమర్జెన్సీ వన్‌వేలు..**

పుష్కరాల్లో భాగంగా 85 సీసీ కెమెరాలను వినియోగించనున్నట్లు ఎస్పీ చెప్పారు.వీటిలో భాగంగా ఏ, బీ కేటగిరీలను తీసుకోవడం జరిగిందన్నారు. ఏ కేటగిరీలో భద్రత, ఘాట్ల వద్ద పరిశీలన, ఎప్పటి కప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తామని, బీ కేటగిరీలో ట్రాఫిక్, ప్రజల అవసరాలను గుర్తిస్తామని చెప్పారు. వీటితో పాటు ఎమర్జెన్సీ వన్ వేను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అలాగే, మణిపాల్ ఆస్పత్రి రోడ్డు, ఉండవల్లి రోడ్డును ఇప్పటికే ఎమర్జెన్సీ రోడ్లుగా నిర్ణయించామన్నారు.

## డ్రోన్‌తో నిఘా..



**రాజధాని ప్రతినిధి – గుంటూరు :** కృష్ణాపుష్కరాలకు పోలీసుశాఖ సాంకేతిక సరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటోంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వందలాది నిఘా కళ్లు ఒక పక్క పరిశీస్తే... ఆకాశం నుంచి డ్రోన్ ద్వారా కూడా నిఘా ఉంచాలని నిర్ణయించారు. డ్రోన్‌లు ఎప్పటికప్పుడు పుష్కరాలు జరిగే రద్దీ ప్రాంతాల్లో విహరిస్తూ నిఘాను ఉంచుతాయి. గుంటూరు అర్బన్‌కు కొత్తగా వచ్చిన డ్రోన్‌ను ఎస్పీ త్రిపాఠి స్థానిక పోలీసు కవాతుమైదానంలో ఎగరవేసి పనితీరును ప్రయోగాత్మక పరిశీలన చేశారు. భక్తుల రద్దీ అధికంగా విహరిస్తూ పుష్కరఘాట్ల వద్ద జరుగుతున్న ప్రతి అంశాన్ని కమాండ్ కంట్రోల్ రూంకు తెలియజేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే విజయవాడ కమిషనరేట్ పరిధిలోనూ డ్రోన్ సేవలు అందుబాటులో ఉంటాయి.

### పుష్కరాల్లో సదస్సులు

కృష్ణా పుష్కరాల్లో ఒక్కోరోజు ఒక్కో అంశంపై సదస్సులు నిర్వహిస్తాం. మొదటి రోజు జలసంరక్షణ, సాగునీరు, నదుల అనుసంధానం, రెండోరోజు వ్యవసాయం, ఐదోరోజు వ్యవసాయ అనుబంధ రంగాలు, ఆరవ రోజు విద్య, విజ్ఞానం, స్కిల్ డెవలప్ మెంట్, ఏడో రోజు ఆరోగ్యం, ఫిజికల్ లిటరసీ, ఎనిమిదో రోజు పేదరికంపై గెలుపు, తొమ్మిదో రోజు స్వచ్ఛాంధ్రప్రదేశ్, రెండంకెల వృద్ధి, 11వ రోజు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అంశాలపై చర్చాగోష్టులు నిర్వహిస్తాం.


తుళ్ళూరులో సైడ్‌డ్రెయిన్‌ల నిర్మాణం పనులు

## పుష్కర రోడ్ల నిర్మాణం వేగవంతం

**రాజధాని ప్రతినిధి–తుళ్ళూరు :** కృష్ణానది పుష్కరాలకు గడువు ముంచుకొస్తుండడంతో ప్రభుత్వం ప్రధానరహదారుల నిర్మాణాలను వేగవంతం చేస్తోంది. ఇందులో భాగంగా కృష్ణానది పుష్కర ఘాట్లకు దారితీసే రోడ్లను అభివృద్ధి చేస్తోంది. రోడ్ల నిర్మాణాన్ని ఈనెలాఖరు నాటికి పూర్తిచేయాలన్న లక్ష్యంతో పనులను వేగవంతం చేస్తోంది. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తుళ్ళూరు మండలంలోని కృష్ణానది పుష్కఘాట్లకు స్నానమా చరించేందుకు యాత్రికులు పెద్ద సంఖ్యలో వస్తారని భావిస్తున్నారు. మండలంలో హరిశ్చంద్రపురంలో రెండు పుష్కర ఘాట్లు, తాళ్ళాయపాలెంలో రెండు ఘాట్లు, రాయపూడిలో రెండు ఘాట్లు, వెంకటపాలెం బోరుపాలెంలో ఒక్కొక్క పుష్కరఘాట్ల చోప్పున మొత్తం ఎనిమిది ఉన్నాయి.వీటిలో తాళ్ళాయపాలెం, హరిశ్చంద్రపురం ఘాట్లను ఎ1 ఘాట్లుగా ప్రభుత్వం పరిగణించింది.

తాళ్ళాయపాలెం పుష్కరఘాట్ల వద్దకు పుణ్య స్నాన మాచరించేందుకు రోజుకు సుమారు 50 వేల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనాలు వెస్తున్నారు. భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రధాన రహదారులను, పుష్కరఘాట్లకు దారితీసే ఇతర రోడ్లను అభివృద్ధి చేస్తోంది. విజయవాడ నుంచి అమరావతి, గుంటూరు నుంచి మండలంలోని పుష్కర ఘాట్లకు వెళ్ళే రహదారుల నిర్మాణాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా మండలంలోని పెదపరిమి – తుళ్ళూరు మధ్య ఆర్ అండ్ బీ రహదారిని నిర్మిస్తున్నారు. ఇప్పటికే తుళ్ళూరు నుంచి దొండపాడు మీదుగా అమరావతి వెళ్ళే రహదారిని అధికారులు అభివృద్ధి చేశారు. ఉద్దండ్రాయుని పాలెంలో నూతన రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా రాయపూడి-తుళ్ళూరు మధ్య నుంచి అమరావతి వెళ్ళేందుకు నిర్మించిన బైపాస్ రోడ్డును తారురోడ్డుగా మార్చేందుకు ప్రభుత్వం సంకల్పించినట్లు ప్రచారం జరుగుతోంది.

ప్రస్తుతం ఈ రోడ్డు వద్ద రెండు ప్రొక్లెయినర్‌లతో పనులు నిర్వహిస్తున్నారు. రాయపూడి నిమ్మకాయల మార్కెట్ దగ్గర నుంచి కృష్ణానది వైపుకు వెళ్ళేందుకు సిమెంట్ రోడ్డు నిర్మాణం జరుగుతోంది. రోడ్ల నిర్మాణంతో పాటు సైడ్‌డ్రెయిన్స్‌ను నిర్మిస్తున్నారు. పుష్కరాల నిర్వహణకు రెండు వారాల వ్యవధి కూడా లేకపోవడంతో రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేశారు.

## సమ్మె కాలపు వేతన జీవో విడుదల చేయకపోతే
## కృష్ణా పుష్కర విధులకు రాం..

**రాజధాని – గుంటూరు :** సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు గత ఏడాది నిర్వహించిన సమ్మె కాలపు 16 రోజులను స్పెషల్ క్యాజువల్ లీవ్‌గా పరిగణించి వేతనం ఇచ్చే జీవోను వెంటనే విడుదల చేయకపోతే కృష్ణా పుష్కర విధులను బహిష్కరించేందుకు వెనుకాడబోమని మున్సిపల్ వర్కర్స్ ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) నేతలు ప్రకటించారు. మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిపై దశలవారీ పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. జేఏసీ పిలుపుతో మంగళవారం గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట మాల్యాద్రి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం గత ఏడాది జులై 10 వతేది నుంచి 26 వతేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మె నిర్వహించిన సమయంలో ప్రభుత్వం, జేఏసీ నాయకుల మధ్య చర్చల్లో ఒప్పందం మేరకు ఆందోళన విరమించినట్లు ఆయన చెప్పారు. ఈ ఒప్పందంలో సమ్మెకాలపు 16 రోజులకు వేతనం కోసం మంత్రివర్గం ఉపసంఘం ప్రత్యేక జీవో త్వరలో ఇస్తామని హామీ ఇచ్చినా నేటికీ జారీ చేయలేదని మండిపడ్డారు. తక్షణమే జీవో జారీ చేయని పక్షంలో కృష్ణా పుష్కరాలకు బహిష్కరిస్తామని హెచ్చరించారు.

ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించి స్కిల్డ్, సెమీస్కిల్డ్ జీతాలు చెల్లించాలని, జీవో 279 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సోమిశంకరరావు మాట్లాడుతూ పుష్కరాలలోపు వేతన జీవోరాని పక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. జీవో 279 రద్దు చేయని పక్షంలో పోరాటం తప్పదని హెచ్చరించారు.

గుంటూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వరికల్లు రవికుమార్ మాట్లాడుతూ ముగ్గురు మంత్రుల కేబినేట్ సబ్‌కమిటీ రాత పూర్వకంగా ఇచ్చిన హామీకి దిక్కులేకపోవడం దారుణమన్నారు. అనంతరం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్–2, డి. శ్రీనివాసరావుకు జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు జి.సీతారామయ్య, మరియన్న, రమణ, మధు, బందెల రవి, పండారి ఏడుకొండలు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభం

**కావేటి హరీష్, రాజధా ప్రతినిధి, విజయవాడ:** ఆంధ్రప్రదేశ్‌లో వాహనాలకు ఆన్‌లైన్ విధానాన్ని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శిద్ధా రాఘవరావు ప్రారంభించారు. ఇకపై వినియోగదారులు వాహనం కొనుగోలు చేసిన వెంటనే షోరూంలోనే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించారు. విజయవాడలో వరుణ్ మారుతీ షోరూంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఈ విధానంతో అవినీతి తగ్గుతుందని, వాహనదారులకు శాశ్వత నంబర్ కేటాయింపు 75రోజుల నుంచి ఒక్కరోజుకు తగ్గుతుందన్నారు. వాహనదారులకు నాలుగు రోజుల్లో హైసెక్యూరిటీ కేటాయింపు జరుగుతుందని వెల్లడించారు. వినియోగదారుని ఇంటి వద్దనే ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు దరఖాస్తును పరిశీలించి జారీ చేసిన డాక్యుంమెంట్లను ఇంటివద్దనే డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటను కల్పించామని తెలిపారు. నూతన వాహన రిజిస్ట్రేషన్‌తో మొదలైన ఈ విధానాన్ని రవాణాశాఖలోని అన్ని సేవలకు విస్తరిస్తా మన్నారు. అవినీతిలేని పాలనను ప్రజలకు అందిస్తామన్నారు.

## స్వల్పంగా తగ్గిన పసిడి, వెండి ధరలు

**న్యూఢిల్లీ :** దేశీయ మార్కెట్‌లో బంగారం ధర రూ.30,800 చేరింది. అంతర్జాతీయం బంగారు నగల వర్తకులు, ఆభరణాల వర్తకులు, రిటైలర్ల నుండి డిమాండ్ తగ్గడంతో బంగారం ధర తగ్గిందని నిపుణులు వెల డించారు. సింగపూర్ అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర 0.23శాతం తగ్గి జౌన్స్ బంగారం 1,333.90 డాలర్లు పలికింది. వెండి జౌన్స్ 0.62 శాతం తగ్గా 19.99 డాలర్లు పలికింది. దేశ రాజధాని ఢిల్లీలో 99.9 మరియు 99.5శాతం స్వచ్ఛమైన బంగారం ధర రూ.100లు తగ్గి రూ.30.800,రూ30.650లు పలికింది. సవరు బంగారం ధర రూ. 100తగ్గి రూ.24,000గా నిర్ణయించడమైంది. వెండి ధర కూ.450లు తగ్గి కేజీ వెండి కూ.47,300కు చేరింది.



## ఇన్‌చార్జి జేసీగా మంగా బాధ్యతలు

**రాజధాని ప్రతినిధి – అమరావతి :** సీఆర్డీఏ కమిషనర్‌గా బదిలీ అయిన డాక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా జాయింట్ కలెక్టర్ బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. ఆ బాధ్యతలను జేసీ–2 మంగా వెంకటేశ్వరరావుకు అప్పగించారు. వెంటనే ఇన్‌చార్జి జేసీ మంగా పుష్కర పనులపై దృష్టి సారించారు. అమరావతి, ధరణికోట పుష్కర ఘాట్‌లను పరిశీలించారు. అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై విద్యుత్తు, టూరిజం, దేవాదాయ శాఖ, నీటిపారుదల శృఖ అధికారులతో చర్చించి, పలు ఆదేశాలు జారీ చేశారు. శైవ క్షేత్రం ఘాట్‌ను పరిశీలించి, సిబ్బందికి సూచనలు చేశారు.

వధువు కావలెను
గౌడ కులానికి చెందిన 34 ఏళ్ల
రూ.70లక్షల ఆస్తి గల
ఒక చెవి వినబడని యువకుడికి
కుల, కట్న ప్రసక్తి లేని మొదటి, లేదా రెండవ
సంబంధం వధువు కావలెను.
ఫోన్ : 9441988239,8096923501

క్లాసిఫైడ్స్
రాజధాని వార్తలు క్లాసిఫైడ్స్
గృహము * ప్లాట్లు * మిషనరీ * వివాహాలు * కొనుగోళ్ళు * అమ్మకాలు * విద్య * ఉద్యోగం * ఉపాధి
బాక్స్ క్లాసిఫైడ్స్ ప్రకటన కేవలం రూ. 500/– మాత్రమే
నూతన, పాత వాహనములు, భవనములు కొనుగోలు చేయాలన్నా, విక్రయించాలన్నా క్లాసిఫైడ్స్‌లో ప్రకటనలు ఇచ్చి ఎక్కువ ప్రయోజనాన్ని పొందండి
రాజధాని వార్తలు
6-45/1, రాయపూడి (పోస్టు), తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. - 522 237
సెల్ : 94406 62699, 96768 44442, ఇ-మెయిల్ : info@rajadhanivartalu.com
గమనిక : క్లాసిఫైడ్స్, వివాహ వేదిక, ఇతర ప్రకటనలకు స్పందించే ముందు విచారించుకోవల్సిందిగా పాఠకులకు మనవి. ప్రకటనదారు చెపుతున్న లేదా చేసుకున్న క్షేమములతో రాజధాని వార్తలు పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు.

Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622.